సాహిత్య సాహితీ (వార్త) ... ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ
fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, GUNTUR, ONGOLE, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-9-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 224, పేజీలు : 12 వెల : 6.50




సూపర్ ఫోర్‌లో పాక్‌పై భారత్ ఘనవిజయం

# చంద్రబాబు 'గృహ ఖైదు'పై తీర్పు నేడు

## ఎసిబి కోర్టు న్యాయమూర్తి వెల్లడి

## పిటిషన్‌పై పోటాపోటీగా సుదీర్ఘ వాదనలు

## చంద్రబాబు న్యాయవాదికి తీవ్రస్థాయిలో కౌంటరిచ్చిన సిఐడి

### జైలులో చంద్రబాబుకు ప్రమాదముందన్న లాయర్లు

### ఒక కేసు విచారణ జరుగుతుండగానే ఇన్ని పిటిషన్లు ఏమిటి?: న్యాయమూర్తి


ఎసిబి కోర్టు న్యాయ మూర్తి హిమబిందు

**విజయవాడ.సెప్టెంబరు11, ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన టిడిపి అధినేత చంద్రబాబు రిమాండ్ పిటిషన్ తీర్పు మంగళవారానికి వాయిదాపడింది. సుదీర్ఘవాదనల అనంతరం రిమాండ్ పిటిషన్‌పై తీర్పును రేపు వెల్లడిస్తామని న్యాయమూర్తి తెలిపారు. చంద్రబాబుకు గృహఖైదు (హౌస్‌రిమాండ్) అంశంపై విజయవాడ ఎసిబి న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. దీనిపై న్యాయ మూర్తి హిమబిందు విచారణ నిర్వహించారు. ఈ విచారణ వాడివేడిగాను, సుదీర్ఘకాలం పాటు జరిగింది. ఈ విచారణ సందర్భంలో ఒక అంశంపై విచారణ జరుగుతుంటే చంద్రబాబు న్యాయవాదులు సిఐడి చంద్రబాబుపై చూపిన నేరాభియోగాలుపై ఆధారాలు, డాక్యుమెంట్లు కావాలంటూ వరుస 207 సీఆర్పీ సెక్షన్ ఉటంకిస్తూ పిటిషన్‌లు వేసారు. దీంతో న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.
ఇదేనా మీకు తెలిసిన న్యాయపరిజ్ఞానం, ఒక పిటిషన్‌పై విచారణ జరుగుతుంటే ఇలా చేస్తారా? పిటిషన్లు 12 లోపువేయాలని, నిబంధనలు పాటించారా అంటూ వారిని ప్రశ్నించారు. దాంతో ఆమెకు చంద్రబాబు తరపున వాధిస్తున్న సుప్రీంకోర్టు న్యాయ వాది సిద్దార్థా లూథ్రా ఆమెకు నచ్చచేప్పే ప్రయత్నం చేసారు. ఇది సరికాదని న్యాయ మూర్తి ఆయనకు తీవ్రంగా బదులిచ్చారు. ఇక చంద్రబాబును హౌస్ రిమాండ్‌చేసే అంశంలె సీఐడీ తరపున అదనపు ఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. చంద్రబాబుకు ఇంట్లోకన్నా జైలులో సెక్యూరిటీ ఉంటుందని కోర్టుకు వివరించారు. ఆయన ఆరోగ్యం బాగానే ఉందని, జైలులో పూర్తి స్థాయి భద్రత కల్పించామని తెలిపారు. జైల్లోనే కాకుండా పరిసర ప్రాంతాల్లోను పోలీసు భద్రత ఉన్నట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకుని వెళ్లారు. అక్కడి జైలులో 24గంటలు ≫2


ఆదివారం రాత్రి జైల్లోకి వెళుతున్న చంద్రబాబు


సోమవారం న్యూఢిల్లీలో సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్‌తో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ప్రధాని మోడీ

# భారత్, సౌదీ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం

### ప్రధాని మోడీతో సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ భేటీ

### జి-20 సక్సెస్‌తో గొప్ప భవిష్యత్తులోకి: సల్మాన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** ప్రాంతీయంగానే కాకుండా అంతర్జాతీయ స్థిరత్వం సంక్షేమంలో భారత్ సౌదీ అరేబియాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఎంతోకీలకమని ప్రధానిమోడీ పేర్కొన్నారు. సౌదీయువరాజు ప్రధాని మహ్మద్ బిన్ సల్మాన్‌తో భేటీ సందర్భంగా మాట్లాడిన మోడీ భారత్‌కు అత్యంత వ్యూహాత్మకభాగస్వాముల్లో సౌదీఅరేబియా ఒకటని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఇరుదేశాలు కొత్త ≫2


నంద్యాలలో పోలీసు గస్తీ దృశ్యం


అమలాపురంలో నిర్మానుష్యంగా ఉన్న రోడ్డు

చెదురుమదురు ఘటనలు మినహా
# టిడిపి బంద్ ప్రశాంతం

## నేతల గృహనిర్బంధాలు, అరెస్టులు

### పలుచోట్ల మూతపడిన వ్యాపార సంస్థలు

### మధ్యాహ్నం నుంచి కొనసాగిన ఆర్టీసి బస్సులు

**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు అరెస్ట్, రిమాండ్‌కు నిరసనగా రాష్ట్రం అంతటా బంద్ జరిగింది. కీలకనగరాలో టిడిపి, జనసేన, సిపిఐ కార్యకర్తలు సంయుక్తంగా బంద్‌కు మద్దతుగా ర్యాలీలు నిర్వహించారు. అక్కడక్కడ తప్పించి పెద్దగా అవాంఛనీయ పరిస్థితులు చోటు చేసుకోలేదు, గుంటూరులోని ఆరండల్‌పేటలో మేయర్, ఎమ్మెల్యేకు జనసేన కార్యకర్తల నడుమ వాగ్వాదం చోటు చేసుకుంది. గుంటూరు మేయర్, ఎమ్మెల్యేలు నగర వీధుల్లో ర్యాలీగా రావడంతో మూసిన దుకాణాలు తెరిచారు. ఈ దశలో ≫2


విజయనగరంలో ధర్నాచేస్తున్న జనసేన, టిడిపి కార్యకర్తలు

## ఇక టిడిపిలో బాలకృష్ణ క్రియాశీలకం!



**విజయవాడ,సెప్టెంబరు11, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి రాజకీయాల్లో నందమూరి బాలకృష్ణ వ్యూహాత్మకంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. టిడిపి అధినేత చంద్రబాబు ప్రస్తుతం అవినీతి ఆరోపణలతో రాజమహేంద్రవరం జైలులో ఉన్నారు. ఆయనకు ఎసిబి కోర్టునుంచి గృహఖైదు, బెయిల్ కోసం టిడిపి న్యాయవాదులు, సుప్రీం కోర్టు న్యాయవాది థాక్రే ప్రయత్నిస్తున్నారు. మరో పక్క చంద్రబాబు కేసులపై టిడిపి న్యాయవాదులు హైకోర్టులో స్క్వాష్ పిటిషన్ వేయనున్నారు. ఈ కేసులు తమకు అనుకూల రీతిలో ఉంటాయని టిడిపి కీలక నాయకులు భావిస్తూ వచ్చారు. చంద్రబాబు మూడు నాలుగు రోజులకు మించి ≫2


సోమవారం విశాఖలో గవర్నర్ నజీర్‌ను కలుసుకుని వినతిపత్రం అందజేస్తున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, గంటా శ్రీనివాసరావు తదితరులు

అసూయ, అక్కసుతోనే
# చంద్రబాబుపై కేసులు

### గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి నేతలు

**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబు అరెస్ట్, తద్వారా అక్రమ రిమాండ్‌పై ప్రభుత్వ విధానం సరికాదంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేసారు. సోమవారం వారు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్న నాయుడు ఆధ్వర్యంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకున్నారు. ఆయనకు రాష్ట్రంలో తమ పార్టీ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని వివరించారు. తమ నాయకుడు చంద్రబాబు వస్తున్న జనాదరణను చూసి ప్రభుత్వం అక్కసుతో వ్యవహరిస్తోందన్నారు. తమ నేత కార్యక్రమాలపై దాడు చేసిందని తెలిపారు. లోకేష్ యువగళాన్ని అడ్డుకుంటున్నారన్నారు.
ఆ మేరకు ఆయనకు ఫిర్యాదు పత్రం అందించారు. అనంతరం మీడియాతో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తమ ఫిర్యాదుపై సానుకూలరీతిలో స్పందించారని తెలిపారు. చంద్రబాబు అరెస్ట్ ద్వారా జగన్ తన గోతిని తానే తవ్వుకున్నారని వ్యాఖ్యానించారు.

# చంద్రబాబు అరెస్టుకు నా వాంగ్మూలం ఆధారం కాదు



### విశ్రాంత ఐఎఎస్ అధికారి పివి రమేశ్

**హైదరాబాద్, సెప్టెంబరు11 (ప్రభాతవార్త) :** స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వ్యవహారంలో తన స్టేట్‌మెంట్ ఆధారంగా కేసులు పెట్టడం, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేసినట్లు ప్రచారం జరగడం ఆశ్చర్యకరమని విశ్రాంత ఐఎఎస్ అధికారి పివి రమేష్ అన్నారు. గతంలో ఏపీ ప్రభుత్వంలో రమేష్ ఆర్థిక శాఖా ముఖ్యకార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ కేసుపై గతంలో ఆయన సిఐడికి లిఖితపూర్వక సమాధానాలను ఇచ్చారు. ఈ కేసులో ప్రస్తుతం చంద్రబాబునాయుడును అరెస్ట్ చేసిన తరువాత తన పేరు ప్రస్తావనకు రావడంతో రమేష్ స్పంధించారు. ఈ కేసు పెట్టడానికి. అరెస్టులు జరగడానికి తాను ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో ఎటువంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. తాను ఈ వ్యవహారంలో అప్రూవర్‌గా మారినట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని ఆయన ఖండించారు. తనకు ఈ వ్యవహారంలో తెలిసినంత వరకు ఆర్థిక శాఖ ఎటువంటి తప్పు చేయలేదని ఆయన స్పష్టం చేశారు. తాను చెప్పిన అంశాలను సిఐడీ అధికారులు తమకు అనుకూలంగా మార్చుకున్నట్లు భావిస్తున్నానని, ఇందులో సిఐడి తీరుపై అనుమానం కలుగుతోందని అన్నారు. నిధులు విడుదల చేసిన వారిలో కొందరి పేర్లు కేసులో లేవని ఆయన అన్నారు. స్కిల్ డెవలప్‌మెంటు అంశంలో ఆ సంస్థ ఎండీ, కార్యదర్శి పాత్ర కీలకంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. సిఎం హోదాలోఉన్న వ్యక్తులపరిధి చాలాఎక్కువగాఉంటుందని, కొన్ని వందలఅంశాలను పర్యవేక్షి ≫2

## స్కామ్‌ల నుంచి చంద్రబాబు తప్పించుకోలేరు

### మాజీ మంత్రి పేర్నినాని



**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు ఎప్పటికప్పుడు వ్యవస్థలను మేనేజ్ చేసుకుంటూ అవినీతి, కుంభకోణాలనుంచి తప్పించుకుంటూ వచ్చారని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యాఖ్యానించారు. ఇక ఎత్తులు, జిత్తులకు కాలం చెల్లిందన్నారు. స్కిల్ స్కామ్ నుంచి తప్పించుకోలేనన్న భయంతోనే తాను రెండు రోజుల్లో అరెస్ట్ అవుతానని చెప్పుకున్నారన్నారు. ఆ విధంగా ప్రజలను రెచ్చగొట్టాలని చూసారన్నారు. పేర్నినాని మీడియాతోమాట్లాడుతూ చంద్రబాబు స్కాముల ≫2

# చంద్రబాబుది జాతీయ ఖ్యాతి

### న్యాయ పోరాటం చేస్తా.. నేను ఏ ఒక్కరినీ వదలిపెట్టను..

### నా అన్నగా భావించే పవన్ అండగా నిలబడతారు

### రాజమండ్రిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్


ఆదివారం రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతున్న లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** దేశ రాజకీయాల్లో గుర్తింపు పొందిన వ్యక్తి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. రాజమండ్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో లోకేష్ మాట్లాడారు. ప్రతీక్షణం అభివృద్ధి గురించి ఆలోచించే వ్యక్తి చంద్రబాబు అని ఆయన అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం చేపట్టిన బంద్‌ను విజయవంతం చేసిన కార్యకర్తలకు, మద్దతు తెలిపిన పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.
జగన్ కోడి కత్తి కేసులో ఎంత అబద్ధం ఉందో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో కూడా అంతే అబద్ధం ఉందన్నారు. చంద్రబాబుపై అవినీతి మరక వేసే ప్రయత్నం చేసినా అవినీతిఅనేది చంద్రబాబు రక్తం లోనేలేదన్నారు. బాబాయ్ హత్యకేసులో అవినాష రెడ్డిని అరెస్ట్ చేయడానికి సిబిఐ అధికారులు వస్తే కర్నూలులో పోలీసులకు అడ్డుపెట్టి సైకో జగన్ అడ్డుకున్నాడని విమర్శించారు. ≫2

## అయ్యప్ప దీక్ష తీసుకున్న కేరళ చర్చి ఫాదర్ 9లో

## రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మహిళలు మృతి

### తమిళనాడు నాట్రంపల్లి వద్ద దుర్ఘటన

**కుప్పంరూరల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** కుప్పంకు సుమారు నలభై కి.మీ.ల దూరంలో ఉన్న తమిళనాడురాష్ట్రం తిరుపత్తూరు జిల్లా నాట్రంపల్లి వద్ద సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈసంఘటనలో ఏడుమంది మహిళలు మృత్యువాత పడ్డారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. పుణ్యక్షేత్రానికి వెళ్లితిరిగి వస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి తమిళనాడు పోలీసుల కథనం మేరకువివరాలిలా..తమిళనాడు రాష్ట్రం పేర్నంపేట్ సమీపం ఒనగుట్టైకు చెందిన మీరా (50), దేవయాని (32), శెట్టు (55), దేవకి (50), సావిత్రి (42), కళావతి (50), గీతాంజలి తో పాటు పలువురు కర్ణాటకరాష్ట్రం ధర్మస్థల పుణ్యక్షేత్రానికి రెండు వ్యాన్లలో ఈనెల ఎనిమిదో తేది బయలుదేరి తిరిగి వస్తున్నారు. మార్గమధ్యంలో సోమవారం ఉదయం నాట్రంపల్లి సమీపంలో ఓ వాహన చక్రం రిపేరు కాగా వ్యాన్లను ఆపి మహిళలు వాహనాల పక్కనే గల రోడ్డు సమీపంలో నిలుచుకుని ఉన్నారు. ఇదే సమయంలో అటువైపుగా వేగంగా వచ్చిన లారీ మహిళలను ఢీకొందన్నారు. దీంతో ఏడుమంది మహిళలు మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ అరుణాచల (34), శివతురి (23'), రవి (48), సతీష్‌కుమార్ (42), ధంచేయన్ (57), వైష్ణవి (29), శ్యామల (50), సత్య (33)లు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న తమిళనాడు సిఎం స్టాలిన్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.



సోమవారం న్యూఢిల్లీలో సౌదీ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్‌తో రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ

# చంద్రబాబుది జాతీయ ఖ్యాతి

≫ జగన్ దృష్టిలో అధికారం అంటే కక్ష సాధింపు లేని అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రతి పక్షాలపై కేసులు పెట్టడానికే జగన్ ఎక్కువ సమయాన్ని కేటాయిస్తున్నారని దుయ్యబట్టారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో 42 సెంటర్లు ప్రారంభించి 2.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాము, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు అనుమతించింది అజయ్ కల్లాంరెడ్డి అని కానీ వారిపై కేసులు పెట్టలేదన్నారు. ప్రభుత్వం గత రెండేళ్లలో ఒక్క చార్జిషీట్ వేయలేకపోయిందని చంద్రబాబుకు డబ్బు ఎక్కడ నుంచి వచ్చిందో నిరూపించలేదని అని లోకేష్ ప్రశ్నించారు. జగన్‌కు అధికారం అంటే ఏమిటో తెలియదన్నారు. చంద్రబాబు డబ్బులు తీసుకున్నట్లు ఎక్కడా నిరూపించ లేకపోయారన్నారు. తప్పు జరగలేదు కాబట్టే నిరూపించలేకపోయారన్నారు. విపక్షాలపై జగన్ దొంగ కేసులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. జగన్‌కుభారీ మూల్యం చెల్లించుకోక తప్పదని నా పోరాటం ఆగదు.. ఎన్ని కేసులైనా పెట్టుకోండి అంటూ లోకేష్ జగన్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. నేను రాజమండ్రిలోనే ఉన్నా.. ఎక్కడికీ పారిపోలేదు.. నన్ను అరెస్టు చేయాలనుకుంటే వచ్చిచేసుకోండి.. నేను ఏ ఒక్కరిని వదిలి పెట్టను.. ప్రజల్లోకివెళ్తా నేను ఈ ప్రభుత్వాన్ని వెంటాడతానని లోకేష్ ఘాటుగా వ్యాఖ్యానించారు. పాముకు తలలోనే విషం ఉంటుంది.. జగన్‌కు ఒళ్లంతా విషమేనన్నారు. నేను అన్నగా భావించే పవన్‌కల్యాణ్ నాకు అండగా నిలబడతారని సైకో ప్రభుత్వంపై ప్రజలు మద్దతుతో పోరాటం చేస్తామన్నారు. నాకున్న కార్యకర్తలు, నాయకులు అండగా నిలబడతారని, జగన్‌పై 10 సిబిఐ, 7 ఈడీ కేసులు, 21 ఇతర కేసులు ఉన్నాయని అన్నారు. వాటిని పదేళ్లుగా ట్రయల్‌కు కూడా రాకుండా వ్యవస్థలను ఎంతగా మేనేజ్ చేస్తున్నారో అర్థం అవుతోందన్నారు. దేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అందరికి తెలిసిన వ్యక్తి చంద్రబాబు అని చంద్రబాబు అంటే ఓ బ్రాండ్ అని బిల్‌గేట్స్, క్లింటన్, ఫార్చ్యూన్ సింగపూర్ చెబుతుంటారన్నారు. అలాంటి వ్యక్తిపై దొంగకేసు పెట్టి జైలుకు పంపింది సైకో జగన్ ప్రభుత్వం పోలీసులకు చెడ్డపేరు వచ్చేలా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. శాంతియుతంగా నిరసనలు చేస్తుంటే అడ్డుకుంటారా అని ప్రశ్నించారు. పోలీసులు కూడా ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజమండ్రి శాసనసభ్యులు ఆదిరెడ్డి భవానీ వాసు, ఎమ్మెల్సీ వివి చౌదరి, ఎమ్మెల్యేలు వేగుళ్ళ జోగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, బండారు సత్యానందరావు, ఎస్వీ ఎస్ఎన్ వర్మ, ఆరుమిల్లి రాధాకృష్ణ, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# తీర్పు నేడు

≫ పోలీసులు విధుల్లోనే ఉంటున్నారన్నారు. అత్యవసరపరిస్థితులు ఎదురైతే వైద్య సదుపాయం కుడా ఏర్పాటు చేసామన్నారు. రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో 50 అడుగుల ఎత్తైన గోడలు ఉన్నాయని అదనపు ఏజీ కోర్టుకు తెలిపారు. ఆర్థిక నేరాల్లో సాక్ష్యాలను ప్రభావం చేసే అవకాశం ఉండటం వల్ల చంద్రబాబు హౌస్ రిమాండ్ తప్పని సరన్నారు. చంద్రబాబు తరుపున సుప్రీం కోర్టు న్యాయవాది సిద్దార్ లూథ్రా వాదనలు విన్పించారు. చంద్రబాబుకు జైలులో ప్రమాదం ఉందన్నారు, గతంలో చంద్రబాబు సిఎంగా ఉన్న సందర్భంలో అలిపిరి దగ్గర మావోయిస్టులు హత్యాయత్నం చేసారన్నారు. ఇప్పటికి తీవ్రవాదుల నుంచి ప్రమాదం పొంచి ఉందన్నారు. అటువంటి శత్రువులు రాజమహేంద్రవరం జైలులో ఉన్నందున పరిస్థితులు చంద్రబాబుకు ప్రతికూలంగానే ఉండవచ్చనన్నారు. ఆయుధాలు వాడిన కరుడుగట్టిన నేరస్తులు అదే జైల్లో ఉన్నారన్నారు. చంద్రబాబుకు ముప్పు ఉన్న నేపథ్యంలోనే ఎస్ఎస్జి భద్రత కల్పించారని లూథ్రా కోర్టుకు తెలిపారు. కేంద్రం కల్పించిన సెక్యూరిటీకి సంబంధించిన అంశంపై ఏపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేందుకు అవకాశం లేదని కోర్టుకు విన్నవించారు. హౌస్‌రిమాండ్‌కి సంబంధించి గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును లూథ్రా వివరించారు. ఇందుకు గౌతంనవలఖా కేసును ఉదహరించారు. వాదనలు విన్న న్యాయస్థానం తీర్పు ఇచ్చేందుకు చంద్రబాబు న్యాయవాదులు మరో పిటిషన్ ఇచ్చేందుకు ప్రయత్నించడంతో తీర్పుకు సిద్ధమవుతున్న సమయంలో ఇది సరికాదని ఆగ్రహించారు. పిటిషన్లపై ఎప్పుడు విచారించాల్లో ఉంటుందని వెల్లడిస్తామని తెల్చిచెప్పారు తీర్పు వెల్లడి కొద్ది సమయంలోనే ప్రకటిస్తామని ఆమె తెలిపారు. ఇటీవలే ఆమె నిర్ణయం ప్రకటించడంలో జాప్యం కావడంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. చంద్రబాబు రాజధాని రింగ్‌రోడ్డు వ్యవహారంలో నిందితునిగా ఉన్నందున ఆ దిశలో విచారించాలని, కస్టడీకి అనుమతించాలని సిఐడి విచారణ ఆరంభంలోనే పిటిషన్ దాఖలు చేసింది. ఈ అంశంపైన న్యాయమూర్తి ఏలా స్పందిస్తారనే అంశంపై సస్పెన్స్‌కొనసాగింది. అయితే కొంత విరామం తరువాత ఏసీబీ కోర్టు న్యాయమూర్తి తీర్పు వెల్లడించపోతుండగా చంద్ర బాబు న్యాయవాది లూథ్రా మళ్లీవాదనలు విన్పించారు. సిఐడి న్యాయవాదులు అందుకు గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. సీఆర్పీసీలో హౌజ్ అరెస్ట్ అనేదే లేదన్నారు. మరో రెండు కేసుల్లోను నిందితుడిగా ఉన్నారు. ఇక కోర్టులో చంద్రబాబు న్యాయవాదుల ప్రవర్తన వల్ల న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. ఈ క్రమంలో కోర్టు సాధారణ నిర్ణీత గడువు ముగియడంతో తీర్పు అంశాన్ని రేపటికి వాయిదా వేసినట్లు న్యాయమూర్తి ప్రకటించి, తన క్యాబిన్‌లోకి వెళ్లిపోయారు.

# క్రియాశీలకం!

≫ జైలు ఉండగానే అభిప్రాయంతో వారున్నారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాది సిద్దార్థ లూథ్రా ఈ విషయంలో అలసత్వ వైఖరికి పనిగాదని, చంద్రబాబు బెయిల్ అనుకున్నంత తేలికకాదని చెబుతున్నారు. ఈ క్రమంలో నారా లోకేష్ పాదయాత్రను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ నేతలతో యువగళం బస్సులోనే రాజకీయ భవిష్యత్తుపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన మార్గదర్శకాలు సీనియర్ నేతలు అంగీకరించలేదంటున్నారు. ఈ క్రమంలో యనమల విజ్ఞప్తి మేరకు బాలకృష్ణ సోమవారం సాయంత్రాని టిడిపి కేంద్ర కార్యాలయానికి చేరుకున్నారు. లోకేష్‌కు అండగా ఆయన కలిసి ఉండాలని నిర్ణయించుకున్నారంటున్నారు. చంద్రబాబు వ్యవహారం తేలేవరకూ రాష్ట్రంలో కీలక ప్రాంతాల్లో ఆయన పర్యటిస్తారు. అయితే పార్టీతో పాటు జనసేన నేత, క్యాడర్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తే తాను తట్టుకోలేనని ఆయన స్పష్టం చేసారంటున్నారు. ఈ విషయంలో ఆయనను నాయకులు కాంప్రమైజ్ చేసారంటున్నారు.

# భాగస్వామ్యం

≫ అంశాలతో తమ సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటున్నాయన్నారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో మోదీ, మహ్మద్ బిన్ సల్మాన్‌లు ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై విశ్లేషణ జరిపారు. ఈ సందర్భంగాప్రధానిమోదీ మాట్లాడుతూ ఇరుదేశాల సన్నిహిత భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు అనేక మార్గాలను అన్వేషించామన్నారు. ఇక సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ మాట్లాడుతూ భారత్‌లో పర్యటించడం సంతోషంగా ఉందన్నారు. జీ20 సదస్సును నిర్వహించినందుకు గాను భారత్‌ను అభినందిస్తున్నానని, ఈసదస్సు వల్ల యావత్‌ప్రపంచం ఎంతో ప్రయోజనం పొందనుందనిఆశాభావం వ్యక్తంచేసారు. ఇరుదేశాల గొప్ప భవిష్యత్తుకోసం రెండుదేశాలు కలిసి పనిచేస్తాయని అన్నారు. కాగా భారత్‌లో మహ్మద్ బిన్ పర్యటించడం ఇది రెండోసారి. భారత్‌కు వ్యూహాత్మక భాగస్వామ్యుల్లోసౌదీ అరేబియా కీలకదేశంగా ఉంది. కొన్నేళ్లుగా తీసుకుంటున్న చర్యలతో ఇరుదేశాల సంబంధాలు ఉన్నతస్థాయికి చేరుకున్నాయి. ముఖ్యంగా రక్షణ భద్రతను బలోపేతంచేసేందుకు రెండుదేశాలు కృషిచేస్తున్నాయి. ఈక్రమంలోనే భారత్ సౌదీ వ్యూహాత్మక భాగస్వామ్య మండలిని 2019లోప్రకటించారు.



## సూపర్‌ఫోర్‌లో పాక్‌పై
# భారత్ విజయభేరి
### 228 పరుగులకే కుప్పకూలిన పాకిస్థాన్

**కొలంబో:** ఆసియాకప్ 2023 సూపర్‌ఫోర్ మ్యాచ్ అద్భుతం ఆసక్తికరంగా సాగింది. భారీ తేడాతో ఈసారి పాక్‌పై భారత్‌జట్టు విజయకేతనం ఎగురవేసింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన భారత్ టీమ్ రెండు వికెట్ల నష్టానికి 356 పరుగులుచేసింది. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన పాకిస్తాన్ జట్టు పేలవంగా తేలిపోయింది. 128 పరుగులకే ఆలౌట్ అయింది. కేవలం 32.50 ఓవర్లలోనే మొత్తం జట్టుసభ్యులు పెవిలియన్‌కు చేరుకున్నారు. దీనితో 228 పరుగుల తేడాతో భారత్ గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ టీమ్‌లో విరాట్‌కోహ్లీ 122, కెఎల్‌రాహుల్ 111 పరుగులుచేసి ఇద్దరూ శతకాలు సాధించి హద్దుగా చెలరేగి పోయారు. మూడో వికెట్‌కు ఆసియాకప్‌లోనే అత్యధికంగా 233 పరుగులుజోడించారు. దీనితో తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 356 పరుగులుచేసింది. కెప్టెన్ రోహిత్‌శర్మ 56, శుభ్‌మన్‌గిల్58 పరుగులుచేసి అర్ధశతకాలుకూడాసాధించారు. పాకిస్తాన్ జట్టుపై భారత్‌కు ఇది అత్యుత్తమ భారీ స్కోర్ కావడంవిశేషం. అనంతరం బ్యాటింగ్‌చేపట్టిన పాక్‌జట్టును బౌలర్లు ఆడుకున్నారు. కుల్దీప్ యాదవ్ ఏకంగా ఐదు వికెట్లుకూల్చారు. చివరిగావచ్చిన బ్యాటర్లు నసీమ్‌షా, హారిస్ రవూఫ్‌లు గాయాలతో బ్యాటింగ్‌కు దిగలేదు. దీనితో పాక్‌ను ఆలౌట్‌గా పరిగణించడంతో భారత్ గెలుపును ప్రకటించారు. లక్ష్యఛేదనలో పాకిస్తాన్‌ను భారత బౌలర్లు వణికించారు. జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్‌లు పాకిస్తాన్ ఓపెనర్లను హడలెత్తించారు. ఏడాదిన్నర తర్వాత తొలిసారి వన్డే మ్యాచ్ బౌలింగ్‌చేసిన బుమ్రా బంతిని స్వింగ్‌చేస్తూ పాకిస్తాన్ ఓపెనర్లను ఒక ఆటఆడుకున్నాడు. పాక్‌బౌలర్లను ఉతికారేసిన పిచ్‌పై భారత్ బౌలర్లతో బాబర్‌సేన ఆడలేకపోయింది. ఇమాముల్‌హక్ తొమ్మిది, బాబర్ ఆజమ్ 10, రిజ్వాన్ రెండు, షాదాబ్‌ఖాన్ ఆరు పరుగులతో ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. ఫకర్‌జమాన్ బెస్ట్‌బ్యాటింగ్ దాదాపు. సల్మాన్ 23, ఇఫ్తికర్ అహ్మద్ 23 కాసేపు వికెట్లను అడ్డుకోగలిగారు. కుల్దీప్ యాదవ్ ఎంట్రీతో పాకిస్తాన్ పేకమేడలా కూలింది.

# తప్పించుకోలేరు

≫ స్కిల్‌లోని అధికారులు పక్కా ఆధారాలతో బయటపెడుతున్నారన్నారు. పీటి నుంచి ఆయన తప్పించుకోలేదన్నారు. ఇప్పటి వరకు చాలా కేసుల్లో స్టేలు తెచ్చుకుంటూ మేనేజ్ చేసేవాడన్నారు. పాపం, ఎల్లకాలం నిలబడదన్నారు. అన్ని రోజులు న్యాయస్థానాన్ని ఏమార్చలేరన్నారు. ఇన్నాళ్లకు న్యాయం, ధర్మం గెలిచిందని ప్రజలు అనుకుంటున్నారన్నారు. చట్ట ప్రకారమే చంద్రబాబును అరెస్ట్ చేసారు. ఆయన బాబు, వస్తే జాబు వస్తుందని యువతను నమ్మించాడన్నారు. యువతను నైపుణ్యం పేరుతో రూ.కోట్లది దోచుకున్నారన్నారు. చట్ట ప్రకారమే చంద్రబాబును అరెస్ట్ చేసారు. సీఐడీ అధికారులు చట్ట ప్రకారమే వ్యవహరించారన్నారు. దర్యాప్తు జరిగే కొద్ది అన్ని పేర్లు బయటకు వస్తాయని అన్నారు.

## వారం - వర్జ్యం

**12-9-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, వర్షఋతువు, కృష్ణ పక్షం
త్రయోదశి: రా.2.21; ఆశ్లేష రా.11.01
వర్జ్యం: ఉ.10.25-12.13
దుర్ముహూర్తం: ఉ.8.23-9.12
మరల రా.10.53-11.40
శుభ సమయం: ఉ.6.00-6.50
రాహుకాలం: మ.3.00-4.30 వరకు

# నా వాంగ్మూలం ఆధారం కాదు

≫ స్తుంటారని ఆయన వివరించారు. ఆయా శాఖలలో జరిగే వ్యవహారాలకు అధికారులే ప్రధాన బాధ్యత వహించాల్సి ఉంటుందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రతి బ్యాంకు అకౌంట్‌లో ఏం జరుగుతుందో ముఖ్యమంత్రికి తెలిసే అవకాశం ఉండదని, అధికారులపై వత్తిడి తీసుకువచ్చి నిధులు మంజూరు చేయించడం అన్నది జరగదని ఆయన అన్నారు. అప్పట్లో స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో తీసుకున్న కీలకమైన ఫైల్స్ పరిశీలిస్తే వివరాలు స్పష్టంగా తెలుస్తాయని ఆయన వివరించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పై రాసిన నోట్ ఫైల్స్ ఏమయ్యాయయని, తప్పు చేసిన అధికారులను కాకుండా మాజీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేయడం సరికాదని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కాగా రమేష్ ప్రకటనపై సిఐడి అధికారులు స్పంధిస్తూ కేవలం ఆయన ఇచ్చిన కేవలం ఒక్క స్టేట్‌మెంట్ ఆధారంగా కేసు దర్యాప్తు గాని, అరెస్ట్‌లు గాని జరగడం లేదని స్పష్టం చేశారు. దర్యాప్తు ప్రక్రియలో పీవీ రమేష్ స్టేట్‌మెంట్ ఒక భాగం మాత్రమేనని, ఈ కేసులో ఆరోపణలకు సంబంధించి అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని చెప్పారు. అధికార దుర్వినియోగం సహా నిధుల మళ్లింపునకు సంబంధించిన ఆధారాలు కూడా ఉన్నాయని చెప్పారు. కేసు కోర్టు పరిధిలో ఉండగా పీవీ రమేష్ వ్యాఖ్యలు చేయడం అయోమయానికి గురిచేసే ప్రయత్నంగా కనిపిస్తోందని, ఇది దర్యాప్తు, విచారణలపై ప్రభావం చేయడమేనని పేర్కొన్నారు. ఈ కేసులో అనేక అంశాలు దర్యాప్తు పరిధిలో పరిశీలించడం జరిగిందని, రమేష్ భావిస్తున్నట్లు కేవలం ఒక్క స్టేట్‌మెంట్‌పై ఆధారపడి పేలవంగా కేసును పెట్టలేదని వారు స్పష్టం చేశారు.

# టిడిపి బంద్ ప్రశాంతం

≫ విషయం తెలిసి ఆయనను జనసేన కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ పరిస్థితి నగరంలోని ఆరండల్‌పేటలో ఏర్పడింది. పరిస్థితి ఉద్రిక్తత చోటు చేసుకుంటున్న దశలో పోలీసులు వారిని అదుపు చేసారు. విజయవాడలో బుద్దావెంకన్నను పోలీసులు అదుపులోకి తీసుకుంటున్న సందర్భంలో కొంత ఉద్రిక్తత జరిగింది. పలు ప్రాంతాల్లో టిడిపి కార్యకర్తలకు వ్యతిరేకంగా వైఎస్సార్సీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. అయితే పోలీసులు అదుపు తప్పకుండా చర్యలు తీసుకున్నారు. ఇక బంద్ సందరభంగా రాష్ట్రమంతటా స్వచ్ఛంధంగా విద్యాసంస్థలు మూసివేసారు. వాణిజ్య, వ్యాపార సంస్దలు సాయంత్రం నాలుగుగంటల వరకు తెరవలేదు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు డిపోలకే ఆర్టీసీ బస్సులు నిలిపివేసారు. తరువాత వాహన రాకపోకలు యధావిధిగా కొనసాగాయి.

**నెల్లూరు జిల్లాలో..**
చంద్రబాబునాయుడుని ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్టు చేయడం, 14 రిమాండ్ విధిస్తూ కోర్టు తీర్పును ఇవ్వడం చూస్తూంటే జగన్ ప్రజాస్వామ్యాన్ని సైతం ఖూనీ చేస్తున్నాడని టీడీపీ నేతలు మండిపడ్డారు. టీడీపీ బంద్‌లో భాగంగా ర్యాలీలు, ధర్నాలు చేపట్టారు. నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్కు సమీపంలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్, నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర బంద్‌లో భాగంగా సోమవారం నగరంలోని ఆర్జీసీ బస్టాండు వద్ద శాంతియుతంగా నిర్వహిస్తున్న జిల్లా అధికార ప్రతినిధి సాబిర్‌ఖాన్‌ను 1వ టౌన్ పరిధిలో అరెస్టు చేసి 3వ పట్టణ పోలీసుస్టేషన్‌కి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, నెల్లూరు పార్లమెంటు కార్యదర్శి కనపర్తి గంగాధర్, గాలాజు శివాచారీలను పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేసి 5వ పట్టణ పోలీసుస్టేషన్‌కి తరలించారు. ఆర్టీసీ బస్టాండు వద్ద ధర్నా చేస్తున్న టీడీపీ నాయకుడు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, ఊరందూరు సురేంద్రబాబులను అరెస్టు చేసి 1వ పట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించారు. జిల్లావ్యాప్తంగా రోడ్డు మీదకు వచ్చిన టీడీపీ నేతలను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టుచేశారు.

**కర్నూలులో..**
చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శాంతియుత బంద్‌కు పిలుపునివ్వగా నగరంలోని కొత్తబస్టాండ్ దగ్గర టిడిపి బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు శాంతియువత నిరసన తెలియజేస్తుండగా టిడిపి నాయకులను, కార్యకర్తలను అరెస్టుచేసి నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్ తరలించారు. ఈసందర్భంగా వై నాగేశ్వర్‌యాదవ్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో టిడిపి గెలుపును అపలేవని సైకో ముఖ్యమంత్రి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, ఉపాధి అవకాశాలు కల్పించకండా శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులను అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్యలు అన్నారు.

**విజయనగరంలో..**
చంద్రబాబు నాయుడి అరెస్ట్ నేపథ్యంలో ఆ పార్టీ ఇచ్చిన బంద్‌కు విజయనగరం జిల్లాలో స్పందన కరువైంది. బంద్‌ను విజయవంతం చేయడంలో ఆ పార్టీ నేతలు పూర్తిగా విఫలమయ్యారు. సోమవారం ఉదయం తెలుగుదేశం పార్టీ నేతలు, జనసేన పార్టీ నేతలు కొద్ది సేపు స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వారిని పోలీసులు వేర్వేరు పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఆ తర్వాత కొద్ది సేపటికే ఆర్టీసీ బస్సులు రోడ్డెక్కాయి. ఉదయం 9 గంటల తర్వాత వ్యాపార, వాణిజ్య సంస్థలు కూడా యధావిధిగా ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రంలో బంద్ ప్రభావం ఎక్కడా కనిపించలేదు. బొబ్బిలిలో టిడిపి నాయకుడు బేబీ నాయన, చీపురుపల్లిలో ఆ పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఆధ్వర్యంలో చేసిన ఆందోళన, నిరసన వలన బంద్ ప్రభావం కొంత మేరకు కనిపించింది.

## వార్తాఫలం

**మేషం:** బ్యాంక్ లావాదేవీల పైన ప్రత్యేక దృష్టి సారిస్తారు. దూర ప్రాంత విషయాలు సానుకూల దిశలో ఉంటాయి.

**వృషభం:** నిందారోపణలకు గురి అవుతారు. సంస్థా పరంగా విస్తరించడానికి నిర్ణయాలు తీసుకుంటారు.

**మిథునం:** వ్యాపారస్తులకు అనుకూలం. ఉద్యోగులు నిపుణతను నిరూపించుకుంటారు.

**కర్కాటకం:** ఆత్మస్థైర్యం కొండంత అండగా నిలుస్తుంది. ఆర్థిక పరమైన లావాదేవీలను పూర్తి స్థాయిలో అందుకుంటారు.

**సింహం:** స్వయంకృతాపరాధాలు చోటు చేసుకుంటాయి. చెల్లించాల్సిన ఇన్‌స్టాల్‌మెంట్లను వాయిదా వేస్తారు.

**కన్య:** మిత్రుల సలహా మేరకు వైద్యుణ్ణి మార్పు చేయాలన్న ప్రయత్నాలు చేస్తారు. కుటుంబ వాతావరణం అనుకూలం.

**తుల:** మీరంటే గిట్టనివారు మిమ్మల్ని ఇరుకున పెడతారు. అయితే ఆ ప్రయత్నాలేవీ ఫలించవు.

**వృశ్చికం:** విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. అన్య భాషలు నేర్చుకోవడానికి ఉత్సాహం చూపిస్తారు.

**ధనుస్సు:** మహోన్నత వ్యక్తులుగా భావించినవారి అసలు స్వరూపం తెలుస్తుంది. కాలయాపన చేయకండి.

**మకరం:** పెట్టుబడులు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి. రహస్య ప్రయాణాలు, చర్చలు సాగిస్తారు.

**కుంభం:** కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు. అప్పుల నుండి ఆనంద కరమైన సమాచారం తెలుసుకుంటారు.

**మీనం:** కష్టం మీద పనులు సానుకూల పడతాయి. అసమర్థవంతమైన సన్నిహిత వర్గం వల్ల చికాకులు ఎదురవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:11/09/23

DAY - SINGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 984570
2nd Prize Rs.7000/- 68531
3rd Prize Rs.3500/-
04601 07084 12924 26754 39890
51484 59332 78365 82033 91514
4th Prize Rs.200/-
0293 1403 2328 4434 4846 5997 8712
8924 9345 9588
5th Prize Rs.100/-
0960 1886 3177 3380 4332 4672 6898
7899 7992 9125
6th Prize Rs.50/-
0464 1841 3311 5168 6874 7839 9284
0582 2000 3328 5206 6900 7853 9297
0629 2035 3349 5301 6943 7965 9353
0643 2096 3416 5332 6967 7968 9509
0775 2161 3457 5385 7008 8002 9550
0788 2171 3566 5538 7072 8126 9596
0948 2181 3595 6176 7262 8130 9826
1005 2389 3607 6201 7264 8198 9931
1067 2435 3776 6304 7291 8245 9933
1107 2574 3811 6354 7295 8273 9955
1189 2612 3907 6412 7327 8332
1369 2833 4189 6417 7381 8532
1584 3055 4525 6608 7386 8757
1648 3206 5018 6663 7475 9012
1753 3228 5023 6793 7722 9188

DAY - KUIL SERIES Dr No:204
1st Prize Rs.100000/- 766400
2nd Prize Rs.7000/- 80079
3rd Prize Rs.3500/-
37244 42649 48445 49498 52212
52896 60433 61165 61383 79919
4th Prize Rs.200/-
2405 4860 5151 5155 5880 6420 6917
7738 8459 8681
5th Prize Rs.100/-
1469 2080 2344 2562 3995 4827 7856
8529 8820 9000
6th Prize Rs.50/-
0065 1751 3093 4621 6427 7323 8849
0096 1794 3109 4652 6461 7335 8924
0174 1805 3294 4895 6667 7418 9012
0175 1980 3378 4982 6682 7444 9181
0300 2032 3411 5137 6772 7680 9299
0934 2105 3420 5296 6814 7868 9567
0973 2262 3486 5467 7063 7897 9609
1060 2329 3694 5613 7084 7913 9624
1075 2449 3800 5667 7098 7962 9653
1375 2453 3841 5706 7136 7965 9771
1464 2561 3869 5828 7209 7972
1472 2769 3905 6007 7232 8190
1535 2846 4087 6190 7266 8301
1540 2891 4318 6358 7284 8398
1571 2930 4450 6423 7293 8795

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:11/09/23

DAY - ROSA SERIES Dr No:204
1st Prize Rs.100000/- 417251
2nd Prize Rs.7000/- 43457
3rd Prize Rs.3500/-
01331 06967 14869 33477 41032
53136 63949 73904 86002 87077
4th Prize Rs.200/-
0065 1910 2438 2649 3510 5401 7289
7969 9231 9669
5th Prize Rs.100/-
0572 0633 1970 2710 4711 5605 5995
6226 8293 8783
6th Prize Rs.50/-
0336 2291 3406 4291 5599 7874 9111
0466 2316 3409 4326 5858 7881 9157
0580 2372 3511 4346 5882 7955 9247
0675 2394 3655 4512 6309 8021 9290
0893 2430 3664 4560 6497 8171 9375
0938 2490 3667 4569 6509 8182 9385
1102 2522 3709 4581 6712 8223 9487
1132 2596 3766 4600 7003 8311 9511
1346 2756 3793 4987 7092 8559 9583
1760 2879 4024 5130 7210 8645 9850
1865 2901 4025 5179 7508 8656
2054 3008 4101 5182 7618 8774
2107 3090 4162 5192 7715 8785
2132 3171 4204 5453 7761 8955
2256 3235 4258 5506 7765 9089

DAY - DEAR SERIES Dr No:204
1st Prize Rs.100000/- 158714
2nd Prize Rs.7000/- 70888
3rd Prize Rs.3500/-
08446 11813 20970 21043 33131
42543 78361 83966 84401 90968
4th Prize Rs.200/-
1078 2073 2494 2805 3051 5716 6003
8276 9867 9924
5th Prize Rs.100/-
0271 0814 1170 2743 4998 7469 8088
8435 8566 9623
6th Prize Rs.50/-
0027 1310 3074 4452 6536 7812 9010
0068 1512 3118 4606 6697 7945 9116
0074 1612 3129 4637 6781 8046 9322
0116 1637 3163 4661 6901 8056 9503
0191 1999 3235 4865 6915 8105 9522
0400 2051 3279 4895 6963 8163 9582
0439 2241 3316 4935 6991 8249 9676
0457 2459 3530 5054 7412 8441 9777
0527 2489 3590 5101 7444 8486 9918
0773 2516 3669 5115 7588 8505 9994
0805 2523 3673 5155 7654 8648
0891 2531 3794 5433 7697 8777
0894 2707 3824 5614 7731 8861
0974 2878 4079 5685 7742 8939
1155 2997 4260 6185 7765 8964

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:11/09/23

DAY - THANGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 665300
2nd Prize Rs.7000/- 42508
3rd Prize Rs.3500/-
10524 15223 46782 51569 61876
69168 70612 73683 81332 92437
4th Prize Rs.200/-
1243 1630 4730 5171 6344 7079 8093
8853 8894 9946
5th Prize Rs.100/-
1279 1813 2765 4806 5646 7126 9182
9442 9556 9722
6th Prize Rs.50/-
0004 1638 2873 4352 5821 7521 8885
0054 1672 2901 4451 5965 7620 8942
0093 1843 3125 4465 5989 7871 8989
0177 1927 3161 4474 6074 7886 9176
0383 1945 3206 4562 6173 7907 9532
0479 1993 3650 4638 6225 8032 9582
0680 2192 3830 4677 6387 8204 9618
0719 2200 3966 4861 6623 8264 9674
0815 2204 4067 5017 6625 8305 9723
0887 2374 4158 5098 6861 8400 9961
0896 2426 4290 5287 6903 8486
0920 2517 4295 5348 7004 8570
0927 2523 4303 5357 7021 8681
0979 2677 4308 5369 7179 8700
1400 2786 4326 5667 7310 8761

DAY - VAIRAM SERIES Dr No:63
1st Prize Rs.50000/- 532399
2nd Prize Rs.7000/- 31953
3rd Prize Rs.3500/-
01550 02327 19842 21750 28143
52312 54652 57598 68287 97182
4th Prize Rs.200/-
0523 0847 2031 2033 2540 2855 6145
6167 7064 8588
5th Prize Rs.100/-
0071 0115 0410 1512 4401 4583 6257
7206 8701 9863
6th Prize Rs.50/-
0094 1702 3476 5091 6314 7469 9352
0133 1730 3480 5181 6332 7506 9462
0185 1914 3582 5207 6362 7623 9512
0195 1951 3835 5277 6401 7802 9538
0593 2107 3858 5295 6567 7837 9643
0664 2181 3874 5318 6580 7853 9690
0750 2293 3889 5343 6726 8029 9740
1039 2301 4236 5370 6751 8151 9786
1050 2471 4262 5440 6843 8247 9881
1229 2619 4264 5882 6928 8318 9909
1297 2739 4335 6010 7069 8443
1342 3267 4627 6018 7116 8628
1462 3281 4739 6058 7277 8657
1497 3349 4868 6060 7396 8813
1603 3375 4911 6125 7455 9159

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:11/09/23

DAY - NALLANERAM SERIES Dr No:204
1st Prize Rs.50000/- 157333
2nd Prize Rs.7000/- 47548
3rd Prize Rs.3500/-
12605 16288 18427 30679 44635
44828 56324 75768 92980 98426
4th Prize Rs.200/-
0474 0565 0896 1177 1477 3718 4392
6347 7502 9376
5th Prize Rs.100/-
0188 1116 3314 3622 4395 5179 6815
7977 8979 9154
6th Prize Rs.50/-
0008 1642 2899 4999 6670 7793 9204
0047 1683 2934 5048 6688 7804 9234
0076 1741 2963 5106 6785 7989 9322
0143 1837 3100 5201 6983 8171 9427
0390 1928 3293 5484 6999 8243 9598
0472 1959 3384 5638 7050 8250 9636
0510 2064 3606 5725 7379 8414 9888
0606 2067 3867 5974 7391 8707 9893
0900 2073 4132 6197 7400 8736 9908
0940 2075 4350 6202 7543 8749 9952
1274 2200 4438 6205 7615 8858
1426 2225 4469 6307 7679 8912
1493 2309 4601 6404 7681 9006
1623 2402 4892 6424 7684 9060
1625 2818 4930 6526 7764 9147

DAY - MANI SERIES Dr No:63
1st Prize Rs.50000/- 657763
2nd Prize Rs.7000/- 70241
3rd Prize Rs.3500/-
00805 21812 66925 67740 75908
83128 84518 86879 90867 99130
4th Prize Rs.200/-
0081 0242 0506 0799 1362 2898 4254
7907 8605 9888
5th Prize Rs.100/-
0207 3366 6515 7107 7442 7790 7840
7948 8327 9219
6th Prize Rs.50/-
0005 1740 2625 3850 6076 7825 8946
0155 1755 2629 3866 6118 7836 9391
0329 1947 2654 3881 6160 7857 9473
0467 1961 2730 4097 6257 8070 9561
0824 2036 2734 4149 6497 8177 9636
0859 2088 2742 4386 6568 8195 9707
1157 2115 2758 4554 6887 8200 9778
1296 2204 2992 4729 6893 8253 9872
1388 2213 3105 5160 7186 8347 9889
1485 2246 3115 5419 7190 8491 9899
1556 2311 3438 5452 7387 8516
1569 2425 3530 5556 7471 8606
1582 2435 3549 5691 7761 8609
1639 2609 3652 5808 7767 8858
1723 2620 3783 5964 7791 8879

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:11/09/23

DAY - KUMARAN SERIES Dr No:204
1st Prize Rs.50000/- 329138
2nd Prize Rs.7000/- 25964
3rd Prize Rs.3500/-
00397 12359 23068 51364 52579
63072 64752 76754 86572 94072
4th Prize Rs.200/-
3846 5241 8610 8663 8747 9055 9106
9477 9502 9702
5th Prize Rs.100/-
0970 1603 2254 3835 6453 7707 7740
8398 8916 9132
6th Prize Rs.50/-
0008 1061 2789 4933 6236 7802 8961
0095 1234 3055 4987 6282 7888 9031
0154 1487 3099 5060 6351 7907 9167
0168 1548 3200 5106 6405 7935 9565
0224 1724 3333 5174 6497 7982 9602
0312 1894 3399 5222 6656 8025 9657
0319 2106 3444 5424 6701 8088 9773
0349 2141 3544 5625 6745 8515 9811
0373 2214 3633 5712 6779 8538 9966
0384 2250 3909 5733 6951 8553 9997
0416 2258 4062 5799 7207 8613
0490 2342 4189 5802 7480 8641
0555 2408 4335 5910 7695 8756
0630 2612 4478 5965 7701 8797
0745 2691 4600 5974 7702 8947

DAY - VISHNU SERIES Dr No:204
1st Prize Rs.50000/- 167602
2nd Prize Rs.7000/- 54142
3rd Prize Rs.3500/-
10397 19849 20613 21794 22998
30253 44356 58458 71013 80569
4th Prize Rs.200/-
0867 3923 4986 6249 6271 6520 7723
7993 9318 9348
5th Prize Rs.100/-
1575 1622 1715 2362 3129 4266 5576
7798 8543 8975
6th Prize Rs.50/-
0005 1196 2948 4151 5897 7151 8404
0118 1252 3096 4334 6181 7254 8718
0129 1395 3157 4438 6313 7257 8876
0211 1668 3289 4648 6393 7302 9063
0236 1713 3290 4669 6407 7408 9440
0491 2065 3369 4915 6468 7608 9524
0530 2306 3484 4929 6555 7609 9684
0761 2320 3503 5032 6640 7635 9759
0821 2380 3505 5182 6697 7680 9764
0863 2393 3519 5294 6742 7701 9874
0892 2519 3566 5367 6744 7955
1019 2697 3788 5481 6845 7998
1037 2780 3837 5692 6863 8072
1043 2786 3954 5710 6964 8344
1115 2891 4117 5888 7063 8399

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:11/09/23

DAY - SWARNALAXMI SERIES Dr No:204
1st Prize Rs.50000/- 468181
2nd Prize Rs.7000/- 35713
3rd Prize Rs.3500/-
13133 24201 35449 46740 57316
68611 79531 81419 81804 92912
4th Prize Rs.200/-
0246 0471 1363 1931 3339 3371 5878
6606 9357 9761
5th Prize Rs.100/-
1620 2096 4025 4128 4193 4432 5056
7119 7786 8069
6th Prize Rs.50/-
0020 1162 2990 4980 6941 8070 9319
0207 1246 3037 5480 6979 8205 9392
0216 1264 3205 5494 7004 8243 9432
0295 1391 3284 5571 7045 8257 9459
0319 1586 3305 5617 7294 8299 9574
0503 1587 3500 5813 7337 8325 9631
0550 1664 3549 5855 7362 8573 9675
0569 1671 3833 5864 7427 8639 9729
0603 1898 3928 5987 7469 8742 9919
0633 1989 3952 6046 7597 8765 9988
0843 2032 4171 6466 7712 8979
0881 2076 4468 6475 7757 9239
0893 2498 4637 6589 7857 9283
1118 2598 4677 6595 7870 9290
1122 2670 4913 6731 8000 9309

DAY - LION SERIES Dr No:63
1st Prize Rs.50000/- 745725
2nd Prize Rs.7000/- 56301
3rd Prize Rs.3500/-
12237 12898 23625 34829 45384
56867 67714 78416 89711 91375
4th Prize Rs.200/-
1340 4255 4702 5250 6213 6246 6382
6428 8347 9498
5th Prize Rs.100/-
0735 1614 2013 3702 4433 6782 7244
7864 9137 9649
6th Prize Rs.50/-
0422 2311 3755 4997 5895 7970 8882
0442 2386 3761 5084 5925 8023 9134
0630 2506 3882 5167 6167 8041 9302
0721 2516 3961 5200 6539 8092 9433
0771 2662 4261 5206 6571 8235 9475
1014 2702 4263 5213 6737 8248 9536
1238 2772 4307 5218 6780 8359 9666
1415 2856 4314 5307 6794 8398 9903
1458 2899 4539 5376 6988 8434 9978
1789 3005 4577 5428 7622 8559 9988
1975 3083 4597 5551 7658 8560
2033 3092 4674 5616 7659 8629
2188 3099 4769 5730 7728 8656
2260 3123 4777 5766 7766 8689
2283 3402 4859 5872 7870 8702

# చంద్రబాబు సొంత జిల్లాలో ఉద్రిక్తంగా మారిన బంద్



## రోడ్డుపైకి రానీయకుండా నేతల గృహనిర్బంధం

## ఆందోళన చేసిన కేడర్ బలవంతపు అరెస్టులు

**తిరుపతి, సెప్టెంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సిఎం, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్ర బాబు నాయుడును ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సిఐడి అరెస్టు చేసి, రాజమండ్రి కేంద్ర కారాగారానికి తరలించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి చేపట్టిన బంద్ సోమవారం ఉమ్మడి చిత్తూరుజిల్లాలో ఉద్రిక్తంగా మారింది. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ పిలుపునిచ్చిన బంద్‌లో టిడిపి, జనసేన పార్టీలు నేతలు కూడా ఐక్యంగా పాల్గొన్నారు. చంద్రబాబు సొంతజిల్లాలోని తిరుపతి,కుప్పం నియోజకవర్గాలు ప్రాధాన్యత ఉండటంతో ఇక్కడ పోలీసు అధికారులు మరింత గట్టి భద్రతాచర్యలు తీసుకున్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో 144సెక్షన్ అమలు చేయడంతో ఉదయం 5గంటలకు తిరుపతితోబాటు చంద్రగిరి, చిత్తూరు, పలమనేరు, కుప్పం, శ్రీకాళహస్తి, నగరి,పుత్తూరు నియోజకవర్గాల్లో ముఖ్యనేతలను గృహనిర్బంధం చేశారు. పార్టీశ్రేణులు కొందరు ముందుగానే రోడ్లపైకి చేరుకుని అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ శాంతియుత నిరసనలకు దిగారు. తిరుపతిలో ఓ దశలో ఆర్టీసి బస్టాండుకు సమీపం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద తిరుపతికి చెందిన టిడిపి నాయకులు పుష్పావతియాదవ్, కుమారమ్మ, ఆర్‌సి మునికృష్ణ, వట్టికుంట చిన్నబాబు, బుల్లెట్‌రమణ పలువురు మహిళా నేతలు తది తరులు శాంతియుతంగా చేతుల్లో పార్టీ జెండాలు పట్టుకుని నిరసన తెలిపారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే జనసేన పార్టీ నాయకులు రాజారెడ్డి తదిత రులు కూడా నిరసనలో పాల్గొనడంతో సమాచారం అందుకున్న తిరుపతి పోలీసులు భారీగా చేరుకుని ఆందోళనకారులను అరెస్టుచేశారు. తిరుపతి ఈస్టుపోలీసుస్టేషన్‌కు తరలించారు. దాదాపు ఉమ్మడి చిత్తూరుజిల్లా వ్యాప్తంగా టిడిపి నేతలను గృహనిర్బందంలో ఉంచారు. దీంతో బంద్ నామమాత్రంగా జరిగింది.

ఉదయం నుండి పోలీసులు గట్టి బందోబస్తు చేప ట్టడంతో యధావిధిగా ఆర్టీసి బస్సులు, వాహనాలు నడిచాయి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు పనిచేశాయి.

పలమనేరు జాతీయ రహదారిపై ఆందోళనకారులు బైఠాయించారు. కుప్పం నియోజకవర్గంలో ఆర్టీసి బస్సు అద్దాలు ఆందోళనకారులు పగలగొట్టారు. చిన్నచిన్న సంఘటనలు మినహా బంద్‌ను పోలీసులు నిర్వీర్యం చేశారు. తిరుపతిలో ఇన్‌ఛార్జి సుగుణమ్మ, నరసింహయాదవ్, సూరాసుధాకర్ రెడ్డి, ఎన్‌బి సుధాకర్‌రెడ్డి, మబ్బుదేవనారాయణరెడ్డి తదితర నేతలను గృహనిర్బందంలో ఉంచారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మొత్తంమీద టిడిపి బంద్ 144 సెక్షన్‌తో నిర్వీర్యమైంది.



## చంద్రబాబు అరెస్టుపై తెలుగు తమ్ముళ్ల ఆగ్రహం

### అమలాపురం రూరల్ మండలంలో వ్యాపార సంస్థలు, పాఠశాలలు బంద్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అమలాపురం రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుపై తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు అమలాపురం రూరల్ మండలంలో టిడిపి శ్రేణులు అడుగడుగునా ఆందోళనలు చేపట్టారు. వ్యాపార సంస్థలు, పాఠశాలలను మూయించి వేశారు. అన్యాయంగా అరెస్టు చేసిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏపిఎస్ ఆర్టీసీ అమలాపురం డిపో ఎదుట ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా చేశారు. డిపో నుండి ఆర్టీసీ బస్సులు బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఆందోళన చేస్తున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, రాష్ట్ర ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, రూరల్ అధ్యక్షులు మల్లుల పోలయ్య, అధికారి బాబ్జితో పాటు పలువురిని అరెస్టులు చేశారు. వీరందరినీ ఉప్పలగుప్తం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అదేవిధంగా మాజీ జట్పిటిసి చింతా శంకరమూర్తి ఆధ్వర్యంలో బండారు లంకలో టిడిపి శ్రేణులు ధర్నా చేశారు. బట్టల షాపులు, బ్యాంక్స్, స్కూల్స్‌ను బంద్ చేయించారు. వైఎస్సార్సీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ శంకరమూర్తి ఇంటిపై భారీ నల్లజెండాను ఎగుర వేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి రాజులపూడి భీముడు ఆధ్వర్యంలో కామనగరువులో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళనలు చేశారు. ఆ ప్రాంతంలోని అన్ని షాపులను బంద్ చేశారు. అంతేకాకుండా ఆయా పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడి స్కూల్స్‌ను కూడా క్లోజ్ చేయించారు. అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు. సైకో జగన్ పోవాలి.. చంద్రబాబు అధికారంలోకి రావాలంటూ గర్జించారు. అదేవిధంగా పేరూరు, వన్నె చింతలపూడి, సమనస, రోళ్లపాలెం తదితర గ్రామాల్లో తెలుగు తమ్ముళ్లు రోడ్లపైకొచ్చి షాపులు పాఠశాలలు మూయించి నిరసన తెలిపారు.

## నంద్యాలలో బంద్ పాక్షికం

**నంద్యాల, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నంద్యాలలో టిడిపి పార్టీ తలపెట్టిన బంద్ ప్రశాంతంగా జరిగింది. బంద్‌లో టిడిపి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, ఎన్ఎండి ఫిరోజ్, మంచాల విజయభాస్కర్‌రెడ్డి, మాబు వలి, బిసి గోవిందనాయుడు, ఎన్ఎండి ఫరూక్, ఎవి సుబ్బారెడ్డిల అధ్వర్యంలో పట్టణంలో బంద్ నిర్వహించారు. ఉదయం 6 గంటలకు ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణం వెళ్లి బస్సులను అపివేశారు. పట్టణంలోని పలు దుకాణాలను కొంతమంది స్వచ్ఛందంగా షాపులను మూసివేయించారు. మండల కేంద్రంలోను టిడిపి నాయకులు బంద్ నిర్వహించారు. బంద్ నిర్వహిస్తున్న టిడిపి నాయ కులకు పోలీసులు వారిని స్టేషన్లకు తరలించారు. మాజీ ముఖ్యమంత్రిని అక్రమంగా అరెస్టు చేయించి రిమాండ్‌కు పంపడంపై టిడిపి కార్యకర్తలు రెచ్చిపోయారు. రోడ్లపై టైర్లను కాల్చి రాకపోకలను నిలిపివేశారు. బంద్ సంపూర్ణంగా మధ్యాహ్నం వరకు జరిగింది. అనంతరం పోలీసుల జోక్యంతో దుకాణాలు తెరిచారు. ఆర్టీసి బస్సులు తిరిగాయి.

## అవినాష్‌రెడ్డిని అరెస్టు చేయటంలో జగన్ చొరవ చూపరేం?



### హైదరాబాద్‌లో లోటస్‌పాండ్, బెంగుళూరులో 29 ఎకరాల్లో ప్యాలెస్ ఎక్కడివి? అవినీతి సొమ్ముకాదా?

### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**అమరావతి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** 16నెలలు చెంచల్‌గూడ జైల్లో ఉన్న జగన్ 16 రోజులైనా బాబును జైల్లో ఉంచాలని జగన్ ఆకాంక్ష అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. ఆయన ఆకాంక్షకు అనుగుణంగానే చంద్రబాబును జైలుకుపంపి చూపారని అన్నారు. సోమవారం ఆయన ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాలకులు అవినీతి పరులైతే నీతిమంతులు జైల్లో ఉంటారని ఫిడెల్ క్యాస్ట్రో చెప్పిన మాటలు నేడు అక్షర సత్యాలయ్యాయని అన్నారు. జగన్ మన రాష్ట్ర పాలకుడు (సిఎం) అవినీతి పరుడిగా ముద్రపడిన వ్యక్తి అన్నారు. అవినీతిపరుడు అధికారంలో ఉన్నాడు కాబట్టి నీతిమంతులు జైలు కెళ్లాలని, అందులో భాగంగానే చంద్రబాబు జైలుకు వెళ్లటం జరిగిందన్నారు.. జగన్ కబంధ హస్తాల నుంచి చంద్రబాబును కాపాడాలని చంద్రబాబు సతీమణి భువనేశ్వరి కనకదుర్గమ్మను వేడుకుంటే..ఓ మహిళా మంత్రి వ్యంగ్యంగా మాట్లాడటం సిగ్గుపడాలనటం సిగ్గే సిగ్గుపడేలా ఉన్నాయన్నారు.రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం చంద్రబాబు ఆహోరాత్రులు కృషిచేశారన్నారు..సిఐడి చీఫ్ సంజయ్ తన తాహతును దిగజార్చుకుని సమాజంలో అభాసుపాలయ్యారని అన్నారు. జగన్ ఆడిన ఈ చదరంగంలో అనేకమంది పావులుగా మారారని అన్నారు. చంద్రబాబును అరెస్టు చేయటంలో చూపిన చొరవ అవినాష్‌రెడ్డిని అరెస్టు చేయటంలో జగన్ ఎందుకు చూపలేదన్నారు.

**వైఎస్సార్సీ నాయకులు, మంత్రులకు ప్రజలే త్వరలో సమాధానం చెబుతారు:** చంద్రబాబు అరెస్టుతో సంబరాలు చేసుకుంటున్న వైఎస్సార్సీ నాయకులు, మంత్రులకు ప్రజలే త్వరలో సమాధానం చెబుతారని అన్నారు ఏం తప్పు చేశా రని చంద్రబాబును రాజమండ్రి సెంట్రల్ జైలులో పెట్టారు? అని ప్రశ్నించారు. కోర్టులను కూడ తప్పుదారి పట్టించారని, తప్పుడు సాక్ష్యాలు సృష్టించి కోర్టుకు సమర్పించారని అన్నారు.. జగన్‌ను అరెస్టు చేయటంలో పకడ్బందీగా వ్యవహరించారని, అధికారం ఉంది కదా అని చంద్రబాబును అంత ఇబ్బందులు పాలుచేస్తారా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఎంతో మంది యువతను అమెరికా పంపి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.. ఇదే స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా వేలాది మంది బిడ్డల జీవితాలను సెటిల్ చేశారన్నారు.

## చంద్రబాబు చట్టాన్ని తప్పించుకోలేరు



### ఎంపి విజయసాయిరెడ్డి

**విజయవాడ,సెప్టెంబరు11, ప్రభాతవార్త ప్రతినిధి:** చట్టాన్ని తప్పించుకుని చంద్రబాబు బయటపడ లేరని వైకాంగ్రెస్‌పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయ కుడు విజయసాయిరెడ్డి స్పష్టం చేసారు. ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్‌లోను,మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో విజయసాయి రెడ్డి చంద్రబాబును కేంద్రీకరించి తీవ్ర ఆరోపణలు చేసారు. చంద్ర బాబుకు రాజకీయం 2023నే చివరిదని వ్యాఖ్యా నించారు, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయిన చంద్రబాబు చేసిన పాపాలకు తగినట్లు గాను, ఆయన రాజకీయ జీవితాన్ని సూచించి నట్లుగా ఖైదీ నెంబరు కేటాయించారన్నారు. చంద్రబాబుకు 7691ను కేటాయించారన్నారు. న్యూమరికలగ్ ఈ నెంబరు గురించి విజయసాయి రెడ్డి వివరిస్తూ చంద్రబాబుపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.చంద్రబాబుకు ఇచ్చిన ఖైదీ నెంబరు కూడితే 23 వస్తుందన్నారు.అంటే బాబుకు 2023 చివరి ఏడాదన్న మాటంటూ వివరించారు.2024 నుంచి రాజకీయంలో ఆయన కనిపించరని అన్నారు. దివంగత ఎన్టీఆర్ ఎంతో మనోవేదన చెందారో ఇప్పుడు మీకు అర్థం అయి ఉంటుంద న్నారు. ఏ కుట్ర చేసినా వ్యవస్థలను మేనేజ్ చేసి తప్పించుకోవచ్చనే భావనలో చంద్రబాబు ఉన్నాడని చట్టాని, ఎవ్వరు అతీతులు కారన్న విషయం ఎసిబి కోర్టు ఆదేశాలతో అర్థమై ఉంటుందన్నారు. చట్టానికి అందరు లోబడి పని చేయవలసి ఉంటుందన్నారు. చంద్రబాబు మీద ఒక్క కేసు కాదు ఇంకా ఏడు కేసులు ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు ఎలాగోలా వ్యవస్థలను మేనేజ్ చేసాడు,ఇక ఇప్పుడు కుదరదని ఈకేసులో చంద్రబాబుకు తప్పకుండా పది సంవ త్సరాలు జైలు శిక్షపడుతుందన్నారు. ఆయనకు అనుకూలరీతిలో వ్యవహరించే మాధ్యమాల నిర్వ హకులకు జైలుశిక్ష తప్పదన్నారు.తమకు చంద్ర బాబుపై ఎటువంటి రాజకీయ కక్ష లేదని అవినీతి చేసాడుకాబట్టే కోర్టు రిమాండ్‌విధించిందని ధర్మాన్ని కాపాడే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకొందన్నారు.

## మంత్రి రోజా సంబరాలు సిగ్గుచేటు

### టిడిపి నేత బొజ్జల సుధీర్‌రెడ్డి

**అమరావతి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** నిజాయితీకి నిలువెత్తు రూపం అయిన చంద్ర బాబును జైలు పాలుచేసిన ఘనత దొంగ జగన్ రెడ్డికే దక్కిందని తెదేపా నేత బొజ్జల సుధీర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు..చంద్రబాబు జైలుకెళ్లారని మంత్రి రోజా సంబరాలు చేసుకోవటం సిగ్గుచేటన్నారు.. రోజా వ్యవహరిస్తున్న తీరు అసహ్యకరంగా ఉంద న్నారు. స్కిల్ అంటే ఏంటో తెలియని మంత్రి రోజా నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు. లక్ష కోట్ల అవినీతి చేసి16 నెలలు జైలులో ఉన్న జగన్‌రెడ్డి రోజాకు నీతిమంతుడిగా కన్పిస్తున్నారా? అని అన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ద్వారా చంద్రబాబు 72 వేల ఉద్యోగాలు ఇస్తే జగన్ రెడ్డి రాజకీయ కక్ష ఆయన్ని ఇరికించారన్నారు. రాజా రెడ్డి, వైఎస్, జగన్‌రెడ్డి అందిరిదీ ఫ్యాక్షన్ చరిత్రే అన్నారు.. సిమెన్స్ కంపెనీ పనిచేసిన 8 రాష్ట్రా ల్లోనూ ఇలాగే అరెస్టు చేశారా? అన్నారు. ప్రపం చంలో పేరొందిన కంపెనీలుతెచ్చి యువతకు ఉద్యో గాలు ఇవ్వటమేనా చంద్రబాబు చేసిన తప్పు అని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపిదే గెలుపు అని అన్నారు.

## ఫలించిన టిడిపి, జెఎస్పీల ఉమ్మడి కార్యాచరణ



ఆమరణ దీక్ష చేపట్టిన సుబ్బారావుకు సంఘీబావం తెలుపుతున్న జనసైనికులు

### సహకరించిన ప్రజలు,వ్యాపార,వాణిజ్య సంస్థలు

### పి.గన్నవరం నియోజకవర్గంలో సంపూర్ణ బంద్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,అంబాజీపేట,సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ టిడిపి రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు పి.గన్నవరం నియోజకవర్గంలో సోమవారం చేపట్టిన బంద్ సంపూర్ణంగా జరిగింది.టీడీపీ చేపట్టిన బంద్‌కు జనసేనపార్టీ మద్దతు ప్రకటించడంతో ఇరు పక్షాలు ప్రణాళికా బద్దంగా వ్యవహ రించి బంద్‌ను విజయవంతం చేసారు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం నాలుగు మండలాలలోని పలు గ్రామాల్లో సోమవారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కరిసినా లెక్క చేయకుండా టిడిపి శ్రేణులు,జనసైనికులు చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. వ్యాపార, వాణిజ్య సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాధమిక,ఉన్నత పాఠశాలలు, కళాశాలు, బ్యాంక్‌లు, తపాలా కార్యాలయాలు, హోటల్లు మూసి వేసారు. టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆయా వ్యాపార, వాణిజ్య సంస్థల వద్దకు వెళ్లి బంద్‌కు సహకరించాలని కోరడంతో మూసివేసారు. నియోజకవర్గంలో అంబాజీపేట, పి.గన్నవరం, అయినవిల్లి, మామిడికుదురు మండలాల టిడిపి, జనసేన పార్టీల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఆయా పార్టీల నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఆర్టీసీ బస్‌లు,లారీలు,ఆటోలు యధావిధిగా తిరిగాయి.నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆయా మండలాల పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అంబాజీ పేట మండలంలో టిడిపి, జనసేనపార్టీల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన బంద్‌కు సంపూర్ణ మద్దతు లబించింది. ఇరు పార్టీల అధిష్టానాల ఆదేశాల మేరకు చేపట్టిన ఉమ్మడి కార్యాచరణ ఫలించిందని హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి,సేఎస్పీ మండలశాఖల అధ్యక్షలు దంతులూరి శ్రీనురాజు, దొమ్మేటి సాయికృష్ణ, ఉమ్మడి తూర్పుజిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు,నాయకులు దాసరి వీర వెంకట సత్యనారాయణ,గణపతి వీరరాఘవులు,బొంతు గంగాధరరావు,జల్లి బాలరాజు,చిన్నం బాల విజయా రావు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, మైపాల తాతాజీ, అరిగెల సూరిబాబు, పితాని రామకృష్ణ, కత్తుల బాబులు, చకినాల కొండలరావు,కొప్పినీడి ఈశ్వరరావు,మంద రాజేష్,దొమ్మేటి శ్యామ్,యర్రంశెట్టి వీరభద్రరావు,కమిడి అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

**రెండవ రోజుకు చేరిన సుబ్బారావు ఆమరణ దీక్ష :** మామిడికుదురు మండలం నగరం టిడిపి గ్రామశాఖ అధ్యక్షుడు జాలెం సుబ్బారావు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రెండవ రోజుకు చేరుకుంది. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష చంద్ర బాబుకు బెయిల్ వచ్చే వరకు కొనసాగుతుందని సుబ్బారావు తెలిపారు.ఒక ప్రక్క భారీ వర్షంపడుతూ తోమతో ఉన్న వాతావరణం వలన చలి వనికిస్తున్నప్పటికీ దీక్షను కొనసాగించడం విశేషం.మారుతున్న వాతావరణ పరిస్తితుల దృష్యా దీక్షను విరమించాలని స్థానిక పోలీసులు చూసించినప్పటికీ సుబ్బారావు అంగీకరించలేదని తెలిపారు.మామిడికుదురు మండల టిడిపి నాయకులతోపాటు జనసైనికులు సుబ్బారావుకు మద్దతుగా నిలిచారు.

## వైఎస్సార్సీ తనగొయ్యి తానే తవ్వుకున్నట్టయ్యింది



### టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

**అమరావతి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త ప్రతి నిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో జగన్‌రెడ్డి, వైఎస్సార్సీ తనగొయ్యి తానేతవ్వుకున్నట్టు అయ్యిం దని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. సోమవారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు..151 సీట్లున్న అధికార పార్టీ అహంకారంతో 151 అడుగుల గొయ్యిలో పడనుందని అన్నారు. చరిత్ర ముగిసిందని తెలి సినా వైఎస్సార్సీ నేతలు, మంత్రులు ఇంకా ప్రగల్బాలు పలుకుతున్నారని అన్నారు.. బహిరంగ చర్చకు రమ్మంటే రాని వైఎస్సార్సీ నేతలు, మంత్రులు సోషల్‌మీడియా ఉందని నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు.. ఆంధ్రరాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబుకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ప్రస్తుత కాలాన్ని చీకటి రోజులుగా పరిగణిస్తున్నారని అన్నారు.. వైఎస్సార్సీ నేతలు. మంత్రులు చంద్రబాబును ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు.. పోలవరంకు ఎన్ని గేట్లు ఉంటాయో తెలియని అంబటి, ప్రాజెక్టును 72శాతం పూర్తిచేయించిన చంద్రబాబుని అనటం సిగ్గుచేటని అన్నారు.చేతకాని దద్దమ్మ అంబటి రాంబాబు నోరు అదుపులోపెట్టుకోవాలన్నారు. అమరావతిలో ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరగలేదని హైకోర్టు చెప్పినా అంబటి న్యాయవ్యవస్థను అగౌరవపర్చేలా మాట్లాడుతున్నారని అన్నారు. కోర్టుల్లో విచారణకు హాజరుకాకుండా తప్పించుకోవ టానికి ఇప్పటి వరకు జగన్‌రెడ్డి వేసిన పిటిషన్లు 320 ఉంటే, స్టే పిటిషన్లు18 వరకుఉంటే11 ఏళ్ల నుంచి దర్జాగా బయట ఎలా తిరుగుతున్నారో ప్రజ లకు తెలుసని అన్నారు. తనపై 38 కేసులుంటే చంద్రబాబుపై ఒక్కటి కూడ పెట్టకపోతే ఎలాగనే జగన్‌రెడ్డి దుస్సాహసానికి ఒడిగట్టారన్నారు. చంద్రన్న కడిగిన ముత్యంలా బయటకు రావటం, మళ్లీ సిఎం కావటం ఖాయం అని అన్నారు.

## మాజీ మంత్రి కాలవకు అస్వస్థత

### పరామర్శించిన సిపిఐ రామకృష్ణ



**అనంతపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో :** టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు సోమవారం అస్వస్థతకు గురయ్యారు. ఉదయం ఛాతీలో నొప్పిరావడంతో వ్యక్తిగత సిబ్బంది విజయవాడ రమేష్ ఆసుపత్రిలో చేర్చారు. ప్రాథమిక పరీక్షలఅనంతరం యాంజియో సిటీ నిర్వహించారు. ప్రమాదమేమిలేదని మందులు వాడుతూ, కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని కాలువకు చికిత్స అందిస్తున్న డాక్టర్ రమేష్ బృందం సూచించింది. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సోమవారం సాయంత్రం ఆసుపత్రిలో కాలవను పరామర్శిం చారు. ఆయన ఆరోగ్యంపై రామకృష్ణ డాక్టర్లతో మాట్లాడారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పలువురు తెలుగు దేశం నాయకులు కాలవ శ్రీనివా సులును ఫోన్‌లో పరామర్శించారు. గత మూడు రోజులుగా నిద్రాహా రాలు సరిగా లేకపోవడంతో పటు పార్టీ అధినేత చంద్రబాబు వెంటనే ఉండడం వల్ల తీవ్ర ఒత్తిడికి గురై ఉంటారని, అందువల్లే ఛాతిలో చిన్నపాటి సమస్య వచ్చి ఉంటుందని వైద్యులు అభిప్రాయ పడ్డారు.

# చంద్రబాబు విడుదలయ్యే వరకు ఉద్యమాలు ఆపే ప్రసక్తే లేదు




నిరసన తెలియజేస్తున్న టిడిపి సీనియర్ నేత పిజెఆర్, టిడిపి నేతలు

### అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు..

### టిడిపి సీనియర్ నేత పిజెఆర్

**అనంతపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై పసుపుదళం చేస్తున్న ఉద్యమాలను అక్రమ అరెస్టులతో ఆపలేరని గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం పట్టణంలోని జీవానందరెడ్డి స్వగృహం వద్ద మూడవ టౌన్ పోలీస్ అధికారులు పెరుమాళ్ల జీవానందరెడ్డిని సోమవారం అరెస్టు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్టేషన్లలోనే నిర్బంధించిన పోలీసులు, జీవానందరెడ్డి మాట్లాడుతూ.. అరెస్టులతో మా ఉద్యమాన్ని ఆపలేరని కడిగిన ఆణిముత్యం నారా చంద్రబాబునాయుడు అని త్వరలోనే సైకో సీఎం జగన్‌కి బుద్ధి చెప్తామ న్నారు. మా అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు రిమాండ్‌పై తెలుగు తమ్ముళ్లు రాజ్యాంగం హక్కుప్రకారం నిరసనలు చేస్తుంటే, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా ప్రజా ప్రతినిధుల మాటలు విని పోలీసు వారు అక్రమ అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించడం ఏంటన్నారు. పసుపు సైన్యం కదిలితే స్టేషన్లు కూడా పట్టవన్నారు. మా అధినేత బాబుని విడుదల చేసే వరకు ఉద్యమాలు ఆపే ప్రసక్తే లేదన్నారు. నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి వైపు అడుగులు వేశారన్నారు.

రాష్ట్ర అభివృద్ధిని మరిచిన జగన్ మాత్రం తెదేపా నాయకులపై అక్రమ అరెస్టులు చేసే పనిలోనే ఉన్నారన్నారు. పగతో చేసిన జగన్‌రెడ్డికి పతనం ఎప్పుడో మొదలైంది అన్నారు. పోలీస్‌స్టేషన్‌లో సిపిఐ, సిపిఎం, జనసేన పార్టీ నాయకులు సంఘీభావం తెలపడానికి వస్తే వారిని కూడా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లోనే నిర్బంధించారన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఎం నాయకులు, సిపిఐ నాయకులు జగదీష్, ఆయన బృందం జనసేన పార్టీ నాయకులు పిజెఆర్ సైన్యం పాల్గొన్నారు.

## న్యాయస్థానం నిర్ధారించిన తరువాతకూడా చంద్రబాబు సచ్ఛీలుడా?

### చంద్రబాబు ఆర్థిక నేరాల్లో పవన్‌కు వాటా ఉందేమో: మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి

**విజయవాడ,సెప్టెంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయస్దానం చంద్రబాబును ప్రాథమికంగా దోషిగా నిర్ధారించామని నిర్ధారించిందని వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేసారు. న్యాయస్దానం ఆయన నేరస్తుడని నమ్మినా కుడా టిడిపి నేతలు సచ్ఛీలుడంటారా? అని ప్రశ్నించారు. సోమవారం చంద్రబాబు అరెస్ట్‌పై కాకాని మీడియాతో మాట్లాడుతూ తీవ్రస్థాయిలో ఆరోప ణలు చేసారు.14 ఏళ్లు ముఖ్యమంత్రి పని చేసిన వ్యక్తిని స్కిల్ డెవలప్మెంట్ కేసులో నిందితుడిగా న్యాయస్థానం నిర్ధారించిందన్నారు.ఆయన అరెస్ట్‌కు నిరసనగా బంద్‌కు పిలుపు ఇస్తే ఏదీ ప్రజా స్పందన అన్నారు.చంద్రబాబును అవినీతిపరుడుగా ప్రజలు నమ్ముతున్నారన్నారు. అందుకే ఎవ్వరు బయటకు రాలేదన్నారు.

లోకేష్ తన ఎర్ర పుస్తకంలో ప్రధానంగా చంద్ర బాబు పేరు రాసుకోవాలన్నారు.కేసులో అవినీతికి పాల్పడలేదని విచారణ సందర్భంగా చెప్పలేద న్నారు. తాను తప్పు చేయలేదని చంద్రబాబు చెప్పలేదని మంత్రి వెల్లడించారు.కేబినెట్ నిర్ణయ మని, తనకు సంబంధం లేదని తప్పించుకునేం దుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అప్పట్లో జగన్‌కు సంబంధం లేకపోయినా కేసుల్లో ఇరికించారన్నారు. అప్పుడు కుడా కేబినేట్ నిర్ణయాలే కదా, అప్పుడు జగన్ ఏ హోదాలోను లేరని స్పష్టం చేసారు.

గతంలో కమ్యూనిస్టులు చంద్రబాబును అవినీతి పరుడన్నారు.ఇప్పుడు అరెస్ట్ చేస్తే అక్రమం అంటున్నారన్నారు. అన్ని పథకాల్లో చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారు. పిల్లలకు ఇచ్చే శిక్షణలో రూ.370 కోట్ల మేర నిధులు మింగేశారన్నారు. 10గంటలు వాదనలు విని న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. పవన్ కల్యాణ్ వచ్చి రోడ్డు మీద పడుకు న్నారు. ఇద్దరు ప్యాకేజీలు పంచుకున్నారు.స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో పవన్‌కు కుడా వాటాలు వచ్చాయి. ప్యాకేజీ గిట్టినందు వల్లనే రోడ్డుపై పవన్ పడుకున్నాడన్నారు.రాజధాని పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించారు. ఓటుకు నోటు కేసులో కుడా చంద్రబాబు ముద్దాయి.పేదలకు చెందిన భూములను కొట్టేసిన చరిత్ర చంద్రబాబుదన్నారు. నేరపూరిత ఆలోచన విధానాలతో వ్యవహరించే చంద్రబాబుకు ప్రజలకు గట్టిగానే బుద్ది చెబుతా రన్నారు.


వార్త

స్వర్గాన్ని నరకంగా, నరకాన్ని స్వర్గంగా మార్చగలది మనసు ఒక్కటే.

-జాన్ మిల్టన్

# కష్టాల కారడవుల్లో గిరిపుత్రులు

గిరిజన సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని ఒకపక్క నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరొకపక్క కనీస వైద్యసదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న లక్షలాది మంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వైద్యసదుపాయాల మాట అటుంచి కడుపునిండా తిండిలేక, పౌష్టికాహారం లోపించి వేలాది మంది గిరిపుత్రులు రకరకాల వ్యాధుల బారినపడుతున్నారు. అన్నింటికంటే మించి భావిభారత పౌరులుగా ఎదగాల్సిన వేలాదిమంది ఆదివాసి బాలలు రేచీకటి, గ్లోకోమా, కాటరాక్ట్, విటమిన్ ఎ లోపంతో క్రమేణా అంధులుగా మారుతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయి క్రమేణా అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు ఆ కుటుంబం పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా నేటికీ వారికి కనీస వైద్య సదుపాయాలు లేవనే చెప్పాలి. వీటన్నింటి కంటే మించి రోడ్డు సౌకర్యం లేకపోవడం వారిపాలిట శాపంగా పరిణమిస్తున్నది. ఇప్పటికూడా అత్యవసర పరిస్థితుల్లో డోలి కట్టి మనుషులు రోగులను మోసుకురావాల్సిన దుస్థితి నుంచి ఇంకా బయటపడలేదు. గతవారంలో నిండుగర్భిణీ అయిన ఒక స్త్రీ ప్రసవసమయం ముందుగా రావడంతో మరోదారిలేక వైద్యసదుపాయం అందే అవకాశంలేక డోలి కట్టి వాగులు, వంకలు దాటుకుంటూ అడవి మార్గంలో తీసుకురావాల్సిన పరిస్థితి. ప్రాణాలకు తెగించి యువకులు ఆ మహిళను మోసుకుంటూవచ్చి సకాలంలో ఆస్పత్రికి చేర్చడంతో వైద్యసదుపాయం అంది గండంనుంచిబయటపడింది. వైద్యసదుపాయం అందక ప్రాణాలు కోల్పోయిన వారెందరో ఉన్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడ చూసినా ఆదివాసుల జీవన విధానంలో సారూప్యత కన్పిస్తుంది భూమి, వనరులపైనే వారి జీవనం ఆధారపడి ఉంటుంది. సంప్రదాయ, సంస్కృతి తమ చుట్టూ ఉన్న అడవి, వనరులతోనే వారి జీవనం పెనవేసుకుపోయి ఉంటుంది. 2001 జనాభా లెక్కలప్రకారం మన దేశంలో దాదాపు ఎనిమిదిన్నరశాతంపైగా ఆదివాసి జనాభా ఉంది. మొత్తం ఆ జనాభాలో నలభైఆరు రకాల ఆదివాసి తెగలుండగా ఇందులో 92శాతంపైగా అటవీ ప్రాంతాల్లోనే వ్యవసాయం, అటవీ ఉత్పత్తులపైనే జీవిస్తున్నారు. మిగతా దేశాలతో పోలిస్తే ప్రపంచంలోని ఆదివాసుల జనాభా మనదేశంలోనే ఎక్కువగాఉంది. రాజ్యాంగం పదవ భాగంలోని ఐదు, ఆరు షెడ్యూల్లో ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాల సంరక్షణకోసం నిర్దేశించబడ్డాయి. ఐదో షెడ్యూల్డ్‌లో తెలుగు రాష్ట్రాలతోపాటు బీహార్, హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్‌లోనే గిరిజనులు అధికంగా నివసించే ప్రాంతాలు ఉన్నాయి. మేఘాలయ, మిజోరం, త్రిపుర, నాగాలాండ్ ఈశాన్య రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాలు ఆరో షెడ్యూల్డ్‌లో ఉన్నాయి. గిరిజనులకు పూర్వంనుంచి ఉన్న సంప్రదాయ హక్కులను భవిష్యత్‌లో స్వేచ్ఛగా అనుభవించేలా చూడటానికి షెడ్యూల్డ్ తెగలునివసించే ప్రాంతాలను అభివృద్ధిచేసి గిరిజనుల ఆర్థిక, విద్య, సామాజికప్రగతిపై ప్రత్యేక శ్రద్ధచూపడానికి ఈ ప్రాంతాలను షెడ్యూల్డ్ ప్రాంతాలుగా ప్రకటించారు. ప్రత్యేక పాలన వ్యవస్థతో పటిష్టమైన చట్టాలతో ఆదివాసులను దోపిడీనుంచి కాపాడేందుకు ఈ షెడ్యూల్డ్ ఉపయోగ పడతాయని రాజ్యాంగ నిర్మాతలు ఆశించారు. వాటి ఆధారంగానే దేశంలో ఆదివాసుల సామాజిక అభివృద్ధికిప్రత్యేక చట్టాలను ప్రవేశపెట్టారు. కానీ అవి త్రికరణశుద్ధిగా ఆచరణకు నోచుకోకుండా పోయాయి. ఇతర విషయాలు ఎలావున్నా గిరిజనుల విషయంలో వైద్యసేవలను నిర్లక్ష్యంచేయడం మాత్రం క్షమార్హంకాదు. వైద్య, విద్యవిషయాల్లో చివరకు వారికి కేటాయించిన నిధులు అందేలా చూడడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి గిరిజనులకు కేటాయించిన నిధులు అక్రమార్గం పట్టకుండా ఉండేందుకు 1970లో సాంఘిక సంక్షేమశాఖ నుంచి విడదీసి ప్రత్యేకంగా గిరిజన సంక్షేమశాఖను ఏర్పాటుచేశారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నంభీమ్‌రావును గిరిజనశాఖామంత్రిగా నియమించారు. ఆయన మంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టగానే ఎంతోకాలంగా మూలన పడిఉన్న హేమండర్ఫ్ నివేదికలోని సిఫార్సులను అమలు చేసేందుకు నడుం బిగించారు. అప్పుడే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏలను ఏర్పాటుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది ఐటి డిఏలద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించడం ఆరంభించారు. భవనాలను నిర్మించారు. ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. డాక్టర్లను, కిందిస్థాయి ఉద్యోగులను నియమి స్తున్నారు. కానీ వారిని అక్కడికి పంపడంలో నేటికీ శ్రద్ధ చూపడం లేదనేచెప్పొచ్చు. ఆదివాసులకు అందుబాటులో ఉంచలేకపోతున్నారు. దీనికి తోడు సరఫరా అవుతున్న మందులుకూడా నాణ్యతలేనివి కావడంతో రోగాలు తగ్గక, నమ్మకం సన్నగిల్లి గిరిపుత్రులు నాటువైద్యంవైపు మొగ్గు చూపుతున్నారు. పసర్లతో, వేర్లతో వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటున్నారు. ఇప్పటికీ వారికి కేటాయిస్తున్న నిధులు, వివిధ గ్రాంట్లద్వారా వస్తున్న పథ కాలు అంతగా అమలుకు నోచుకోవడం లేదు. పాలకులు వెచ్చిస్తున్న వేలాదికోట్ల రూపాయల్లో నాలుగోవంతువారికి చేరినా ఈపరిస్థితి దాపురించే అవకాశాలు లేవు. రాజకీ యాలకు అతీతంగా వారి అభ్యున్నతికి పాటుపడాలి. ముఖ్యంగా విద్య, వైద్యం వంటి కనీస సదుపాయాలు అం దించాల్సిన బాధ్యత నేతలపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.



వస్త్రధారణ మనసును తెలిపేదిగా ఉండాలి. అంటే వస్త్రాలను బట్టి మనసు శుభ్రతను అర్థం చేసుకోగలగాలి.

మహాత్మాగాంధీ



బహిరంగంగా కనిపించే మురికి గుంటలకన్నా, మనసులో మాలిన్యంగల వ్యక్తుల వల్లే జాతికి ప్రమాదం.

డా॥ రాధాకృష్ణన్

# ప్రజావాక్కు



## విస్తరిస్తున్న డెంగ్యూ

హైదరాబాద్ నగరంలో దాదాపు ఒక కోటినలభై లక్షల జనాభా ఉంది. ఇందులో చాలాచోట్ల మూసినదితీరంలో ఎక్కువ మురికివాడల్లో అతి నిరుపేదలు జీవిస్తున్నారు. ఈ మధ్య అకాల వర్షాల కారణంగా పరిసర ప్రాంతాల్లో వరద నీరు చేరడం, డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ప్రజలు డెంగ్యూవ్యాధి బారినపడుతున్నారు. ఎయిర్‌కూలర్స్, వాష్‌బేసిన్, సింకులు అపరిశుభ్రంగా ఉండటంవలన డెంగ్యూ దోమలకు నిలయమవుతున్నాయి. ప్రతిరోజు ఆస్పత్రుల్లో డెంగ్యూ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతోంది. సహజంగా పగటిపూట కుట్టే దోమలతో డెంగ్యూ వ్యాధివస్తుంది. డెంగ్యూవలన విపరీత జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, రక్తంలో ప్లేట్‌లెట్స్ తగ్గడం జరుగుతుంది. ఒక్కొక్కసారిబిపితగ్గి రక్తస్రావం జరిగేప్రమాదముంది. కావున డెంగ్యూ లక్షణాలుఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. డెంగ్యూ నివారణకు ఇంట్లో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి. చికిత్సకన్నా నివారణమేలు అనే సూత్రాన్ని పాటిస్తూ దోమలు ఇంట్లోకి రాకుండా చూడాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

## మట్టి విగ్రహాలను పూజిద్దాం

వినాయక చవితి పండుగకు ఊరూవాడ సిద్ధమవుతోంది. పండుగ సందర్భంగా మట్టిగణపతి విగ్రహాలనే వాడాలని హైకోర్టు వ్యాఖ్యానించినా, పలు స్వచ్ఛంద సంస్థలు ఎంతగా ప్రచారం చేస్తున్నా ఉత్సవ కమిటీ సభ్యులు ఆ దిశగా ఆలోచించడం లేదు. పర్యావరణంతోపాటు నీటి వనరులను కలుషితం చేసే ప్లాస్టర్ ఆఫ్‌పారిస్‌తో తయారీ చేయబడి రసాయన రంగులతో అందంగా కనిపించే గణేష్ విగ్రహాల ఏర్పాటువైపే మొగ్గు చూపుతున్నారు. ఈరకమైన విగ్రహాలను నీటివనరుల్లో నిమజ్జనం చేస్తే జలం కలుషితంకావడం, జలచరాలు మృత్యువాతపడటమే కాక వాటిపై ఆధారపడిన ప్రజలకు రోగాలు వస్తున్నాయి. మట్టిగణపతి విగ్రహాల వాడకం అవశ్యకతపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ప్రచారం చేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## పర్యాటక కేంద్రంగా మార్చాలి

ప్రకాశం జిల్లాలో ఉన్న కంభం చెరువును మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. చెరువులో నీళ్లున్న సమయంలో బోటింగ్ సౌకర్యాన్ని కల్పించాలి. చెరువు ప్రాంతంలో చిన్నపిల్లలు ఆడుకునే వస్తువులను సమకూర్చాలి. మానవ నిర్మిత చెరువు అవశ్యకతను ప్రభుత్వం గుర్తించి ఈ చెరువు మరింత అభివృద్ధి చెందడానికి నిధులు విడుదల చేయాలి.

- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## డిఎస్సి పోస్టులు పెంచాలి

ఇటీవల తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సి 2023 ప్రకటన నిరుద్యోగులకు తీవ్ర నిరాశను కలిగించింది. ఎంతోకాలం నుండి వేచి చూస్తున్న శిక్షణ పొందిన అభ్యర్థులు ఎన్నోడబ్బులు వెచ్చించి కోచింగ్‌సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారు. తమకు ఉద్యోగం రాదనే సంఘర్షణలో ఉన్నారు. ఇంతకు ముందు ప్రభుత్వం 13వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తాననిచెప్పింది. ప్రస్తుతం నోటిఫికేషన్లో మాత్రం కేవలం ఆరువేల పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటన ఇచ్చింది. ఇది ముమ్మాటికీ నిరుద్యోగులకు అన్యాయమే. నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మొత్తం ఖాళీలతో డిఎస్సి నిర్వహించాలి. అంతేకాకుండా డిఎస్సి పరీక్ష రాబోయే అభ్యర్థులకు ఒక్కొక్కపోస్టుకు రుసుము వెయ్యిరూపాయలుగా నిర్ణయించడం మరీ దారుణం. విద్యాశాఖ వెంటనే స్పందించి రుసుమను తగ్గించాలి. నిరుద్యోగులపట్ల సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలి.

-వై.చంద్రకాంత్‌గౌడ్, సిద్దిపేట

## 'కారు' వెలుగులు మరోసారి విరజిమ్మేనా?

ఒకప్పుడు అర్థాకలితో పేదరికంతో అలమటించిన తెలంగాణ నేడు ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో రాష్ట్రంలో సంక్షేమ వెలుగులు విరజిమ్ముతున్నాయి. భారత రాజ్యాంగం ప్రకారం రాజ్యం అనగా ప్రభుత్వ శ్రేయోరాజ్య భావనను కలిగి ఉండాలి. ఆ మేరకు పేర్కొన్న సూత్రాలను అక్షరాల అమలు చేస్తోన్న ప్రభుత్వంగా గులాబీ సర్కారు ఉంటోంది. చరిత్రను మలుపు తిప్పడంతోపాటు చరిత్రలో తనకుంటూ కొన్ని పేజీలు లిఖించుకున్న నిండైన మనసు, గుండె ధైర్యం ఉన్న నాయకుడిగా సిఎం కెసిఆర్ ఉంటారు. విద్య, వైద్య, సాగు, తాగు నీటి రంగంలోనే కాదు ప్రతి రంగంలోనూ దాదాపుగా ప్రగతి సాధించారు. ఈ క్రమంలోనే సిఎం కెసిఆర్ రాజకీయంగా సంచలనాలు సృష్టించడంలోనూ ముందుంటారు.

-కె.బాపురావు, హైదరాబాద్

## చట్టం దృష్టిలో అందరూ సమానమే

స్కిల్ కుంభకోణం కేసులో ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు అరెస్టు కావడం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనానికి దారితీసింది. 40ఏళ్ల ఆంధ్రప్రదేశ్ రాజకీయాలనుశాసించిన ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు రూ. 371కోట్ల ప్రజాధనాన్ని నిబంధనలకు విరుద్ధంగా షెల్ కంపెనీలకు తరలించారని కమిషన్లు పోను తిరిగి 241 కోట్లు ఆయనకే చేరాయని, అందుకు స్పష్టమైన ఆధారాలు దొరికినందునే ఆయనను అరెస్టు చేశామని సిబిఐ వారు తేల్చి చెప్పారు.

-బి.మధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇండియా- భారత్ పేర్లు ఒక దేశానివే!

*రాజ్యాంగం ప్రకారం ఇంగ్లీషులో 'ఇండియా' హిందీలో 'భారత్' వాడుకలో ఉందన్న సంగతి గుర్తించాలి. ఈ వాడుక ఇంటర్నల్, ఇంటర్ నేషనల్ డాక్యుమెంట్ల విషయంలో జరుగుతున్నదనేది వాస్తవం. ఇంగ్లీషులో ప్రచురించే గెజిట్‌ను(గెజిట్ ఆఫ్ ఇండియా -హిందీలో 'భారత్ కా రాజ్‌పత్ర' అని అంటారు. ఇంగ్లీషులో 'ఇండియా' హిందీలో 'భారత్' అనే సంప్రదాయాన్ని దేశం ఎందుకు కాదనాలి? ఇది రాజ్యాంగపరంగా తెలివైన నిర్ణయంగా గుర్తించాలి. ఇప్పుడు మార్పుకోరుకోవాల్సిన అవసరం ఉందా అన్నది విజ్ఞులు ఆలోచించాలి. ప్రధానమంత్రి మోడీ సావధానంగా ఆలోచించి నిర్ణయంతీసుకొనే విషయం సార్వత్రిక ఎన్నికల తర్వాత వచ్చేప్రభుత్వానికి వదిలేయడం సముచితం! మళ్లీ ప్రధానమంత్రిగా మోడీయే రావచ్చు. ఎన్డీయే ఆ విశ్వాసాన్ని ఉంచుకోవాలి.*



రావులపాటి సీతారాంరావు

ఎన్నికలు దగ్గరపడితే రాజకీయ నాయకులకు సమస్యలు ఎక్కడి నుంచో పుట్టుకొస్తాయి. బలాబలాలు తేల్చుకొనే సందర్భం దొరుకుతుంది. ఓటర్లకు చేరువకావడానికి అవకాశాలు ఆ విధంగా లభిస్తాయి అని అనుకుంటారు. హఠాత్తుగా పుట్టిన సమస్య. అందుకే ఎన్నికల తర్వాత చడీ చప్పుడు లేకుండా కనుమరుగవుతుంది. ఇండియా పేరు ఉండాలా, భారత్ అని పిలవాలా అన్నది అలాంటి సమస్యగా భావించాల్సిన అవసరం లేదేమో! ఎన్నికల నేపథ్యంలో విశ్లేషకులు ఆ విధంగా వార్తలను పత్రికల ద్వారా, సోషల్ మీడియా ద్వారా వ్యాపింపచేస్తున్నారనే అభాండం ఎప్పటి మాదిరి వారిమీద వేసే అవకాశం లేదు. భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం అధికారికంగా ఇండియాను భారత్ అని ప్రభుత్వపరంగా విడుదల చేసే ఆహ్వానాలలో, ప్రకటనలలో, డాక్యుమెంట్లలో వాడాలని నిర్ణయించటంతో ఈ సమస్య కాని సమస్య వెలుగు చూసింది. ఇండియా అన్న పేరుతో విపక్షపార్టీలు తమ కూటమిని పిలవాలని నిర్ణయించిన తర్వాత 'ఇండియా వద్దు భారత్ ముద్దు' అనే విధానంలో త్వరితగతిన అధికారిక కమ్యూనికేషన్లు విడుదల కావడంతో రాజకీయ వేడి ఈ పేర్ల మీద తారాస్థాయికి చేరుకుంది. మా కూటమికి ఆ పేరు పెట్టడంతో ఇండియా పేరును భారత్‌గా జనంలోకి ఎన్నికల వేళ తీసుకొని వెళ్లి, పైచేయి సాధించి మా కూటమి పేరును సోదిలో లేకుండా చేయాలని అధికార పక్షం భావిస్తున్నదని విపక్ష నాయకుల వాదన! అదేంలేదు. భారత దేశాన్ని 'భారత్‌గా పిలవటంతో తప్పేమిటి? ఇండియా దటీజ్ భారత్' అని రాజ్యాంగం మొదట్లోనే ఉందిగా! ఇండియా ఇంగ్లీషు పేరును ధ్వనింప చేస్తున్నది. 'భారత్' స్వచ్ఛమైన హిందూ దేశాన్ని తలపించే విధంగా ఉందని ప్రజల నమ్మకం అని బిజెపి అధికార పక్షంగా భావిస్తున్నది. నిజానికి భారత్ అనే పేరుదేశంలో మారుమూల్లాల్లోనే కాదు దేదీప్యమానంగా, ఉజ్వలంగా భారతీయుల గుండెల్లో కూడా ఎప్పటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. ఆ సందేహం ఎవరూ పడనవసరం లేదు. రాజ్యాంగం 'ఇండియా దటీజ్ భారత్' అన్న పేరునే నమోదు చేసి సందర్భాన్ని బట్టి ఏది అవసరమనుకుంటే ఆ పేరుతో పిలవడటానికి దేశ ప్రజలు అలవాటు పడ్డారు. ఇండియా-భారత్ రెండూ ఒకే వరలో ఇమడలేవు అన్న తీరును భారతీయ జనతాపార్టీ ఎందుకు భావిస్తున్నదో చాలా మందికి మింగుడు పడటం లేదు. ఇండియా అన్న పేరును విదేశీయులు మన దేశం మీద రుద్దారు కాబట్టి అది భారతీయ సంస్కృతికీ, గౌరవానికీ భంగం కలిగిస్తున్నది. అందువల్ల మన దేశానికి ఆ పేరు సరిపోదు. అదే 'భారత్' అన్న పేరుతో పిలవటం అలవర్చుకుంటే మన ప్రాచీన, సనాతన సంస్కృతికి ముడిపడిన తీరును ఆ పేరు ప్రతిబింబించడంతోపాటు ఆధునిక, భౌగోళిక, ఆధ్యాత్మిక పరిస్థితులకు అడ్డంపడ్డుంది అనే వాదనను కొత్తగా తెరమీదకు తెస్తున్నారు. నిజానికి భారత్ అన్నా, ఇండియా అన్నా నిర్మాణం, ఆధునిక ప్రయాణం చేస్తున్న దేశాన్ని గుర్తు తెచ్చేవే! అలాంటి పరిస్థితుల్లో ఇండియాను విడదీసి 'భారత్'ను చూపించడం వల్ల భిన్నత్వంలో ఏకత్వం ప్రతిబింబించే మన ప్రజల భవితవ్యానికి అనవసరపు అడ్డంకులు సృష్టించడం అవుతుందా అన్నది కూడా ప్రభుత్వంతోపాటు విపక్షాలు ఆలోచించాల్సిన సందర్భంగా గమనించకతప్పదు. పేరులో పెన్నిధి ఎప్పుడు ఉంటుందంటే దేశం భోగభాగ్యాలతో తులతూగుతూ, పేదరికం రూపుమాపి ప్రతి




వ్యక్తి జీవితం గౌరవప్రద జీవితంతో విరాజిల్లేట్లు చేసినప్పుడే! రాజకీయ పార్టీలు ఆ పనిలో నిమగ్నమవుతే బాగుంటుందేమో! ఇండియా పేరు గౌరవాన్ని తుడిచిపెట్టదు. భారత్ పేరు కొత్తగా కిరీటంతో శోభాయమానంగా వికసింపచేయదు. ఇండియా పేరుకు కిరీటం తీసేసినా భారత్ పేరుకు కొత్తగా కిరీటం పెట్టినా, సామాన్యుని స్థితిగతులు, జీవన సరళిలో మార్పు లేకుండా ఈ పేరు ఉంటే గౌరవ భంగం ఆపేరు వుంటే గౌరవప్రదం అని ఒకరినొకరు కలహాల కాపురం చేస్తే ఏ పేరుకైనా ఏమున్నది గర్వకారణం? చాలా సంవత్సరాల నుంచి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 'భారత్' అన్న పేరుతో దేశాన్ని పిలవాలని కోరుతూనే ఉంది. దాన్ని విపక్షాలు ఇండియా పేరు కూటమికి పెట్టి విబేధించడమే పనిగా పెట్టుకోవడంతో బిజెపి భారత్ పేరు విషయంలో తొందరపడుతుందా అన్న భావన కూడా చాలా మంది విజ్ఞులకు కలుగుతున్నది. ప్రభుత్వం పేరు విషయం కాకుండా దేశ ప్రగతి సాధించిన ఆధునిక విజ్ఞానం, పారిశ్రామికంగా ముందు వరుస దేశాల్లో ఉన్నతీరు, చంద్రయాన్- త్రీ లాంటి విషయాల్లో ప్రదర్శించిన సాంకేతికతను ప్రభుత్వపరంగా ముందుకు తెచ్చి విపక్షాల బలహీనతను ప్రజల ముందుకు తీసుకొని వస్తే ప్రభుత్వం హుందాతనం గొప్పగా ఉండేది. ఇండియా పేరు విపక్షాల కూటమి పెట్టుకున్నంత మాత్రాన వారు రాజ్యంలోకి వస్తారనుకోవడం ఊహాజనితమే! ప్రజలు బిజెపి ప్రభుత్వం మీద విముఖత ప్రదర్శిస్తేనే అలాంటి ఊహలకు రెక్కలువచ్చేవి. కేవలం కర్ణాటకలో గెల్చినంత మాత్రాన కాంగ్రెస్ అన్నివిపక్షాలను కూడగట్టి రాజ్యాధికారం దిశగా వెళ్లే స్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు నమ్మటం లేదు. ఒకవేళ సమన్వయం చేసుకొని, విపక్షాలను ఇండియా పేరుతో ఏర్పడిన కూటమికి నాయకత్వం వహించి విజయాన్ని సాధించడానికి అవకాశాలు ఉన్నవనుకోటంలో తప్పులేదు. కాని పూర్తిగా(ఎన్డీయే) బిజెపిని ఓడించే స్థితికి చేరిందని ఎవరూ ప్రస్తుతం విశ్వసించడం లేదు. బిజెపి అందుకే ఈ సమస్యను ముందుకు తీసుకొని వచ్చి బలహీనతను ప్రదర్శించుకోవాల్సిన అవసరం లేనేలేదని దృఢంగా ఉంది. ఈ వ్యవహారం ఇంతవరకుదేశ శ్రేయస్సు దృష్ట్యా బిజెపి పార్టీగా తీసుకొని రాకుండా ఉంటే బాగుండేది. ఒకవేళ పేరును 'భారత్'గా స్థిరపర్చదల్చుకున్నట్లయితే దేశ ప్రజలను మానసికంగా సిద్ధపరిచి ఆ పేరువల్ల రాబోయే ప్రయోజనాలను బలంగా చెప్పిన తర్వాతనే ప్రభుత్వం అలాంటి నిర్ణయానికి ప్రజామోదం పొందినట్లయితే ప్రజాస్వామ్య విలువలకు పేరుమార్పు సమకూర్చే ప్రయోజనానికి హుందాతనం అబ్బేది. భారతదేశం అవతల కూడా భారతీయులు చాలా దేశాల్లో ఉన్నారు. వారు కూడా దేశప్రగతిని మనసా వాచా కోరుతున్నారు. 'ఇండియా దటీజ్ భారత్' అనిరాజ్యాంగం స్పష్టంగా నిర్వచించిన తర్వాత రాబోయే ఎలక్షన్లలో కాకపోయినా తర్వాత వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పేర్లమార్పిడే సమస్యగా మారుతుందేమోనని అనవసర సందేహాలు ఏర్పడుతున్నాయి. అవకాశం రాజకీయులు మనసారా కల్పిస్తే ఇండియా-భారత్ రెండు పేర్లు భారతీయులు ఉంచుకోవడం సమంజసం అని చాలామంది భావిస్తున్నారు. రాజ్యాంగం 58వ సవరణ ప్రకారం హిందీ వెర్షన్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఈ సవరణ 1987లో ప్రవేశపెట్టారు. రాజ్యాంగం ఆర్టికల్ 1 (1) 'ఇండియా దటీజ్ భారత్ షల్ బి ఏ యూనియన్ ఆఫ్ స్టేట్స్' అని చెప్పింది. ఇంగ్లీషు భాషతోపాటు 'భారత్ కా సంవిధాన్' అని హిందీ వెర్షన్ కూడా పొందుపర్చటం జరిగింది. 'భారత్ అర్థాత్ ఇండియా రాజ్యోంకా సంఘ్' అర్థాత్ అంటే ఇంగ్లీషులో 'ద టీజ్'. హిందీ వర్షన్‌లో 'భారత్'కు ప్రాధాన్యత ఇచ్చారు. దీనివల్ల రాజ్యాంగం ప్రకారం ఇంగ్లీషులో 'ఇండియా' హిందీలో 'భారత్' వాడుకలో ఉందన్న సంగతి గుర్తించాలి. ఈ వాడుక ఇంటర్నల్, ఇంటర్ నేషనల్ డాక్యుమెంట్ల విషయంలో జరుగుతున్నదనేది వాస్తవం. ఇంగ్లీషులో ప్రచురించే గెజిట్‌ను(గెజిట్ ఆఫ్ ఇండియా -హిందీలో 'భారత్ కా రాజ్‌పత్ర' అని అంటారు. ఇంగ్లీషులో 'ఇండియా' హిందీలో 'భారత్' అనే సంప్రదాయాన్ని దేశం ఎందుకు కాదనాలి? ఇది రాజ్యాంగపరంగా తెలివైన నిర్ణయంగా గుర్తించాలి. ఇప్పుడు మార్పుకోరుకోవాల్సిన అవసరం ఉందా అన్నది విజ్ఞులు ఆలోచించాలి. ప్రధానమంత్రి మోడీ సావధానంగా ఆలోచించి నిర్ణయంతీసుకొనే విషయం సార్వత్రిక ఎన్నికల తర్వాత వచ్చేప్రభుత్వానికి వదిలేయడం సముచితం! మళ్లీ ప్రధానమంత్రిగా మోడీయే రావచ్చు. ఎన్డీయే ఆ విశ్వాసాన్ని ఉంచుకోవాలి. ●

# సేంద్రియ వ్యవసాయమే సేద్యానికి రక్ష!


గడీల సుధాకర్‌రెడ్డి

పంతొమ్మిదివందల తొంభైకిముందు అధికశాతం వ్యవసాయం దాదాపు నూటికి నూరుశాతం సేంద్రీయ వ్యవసాయమే. అప్పుడు సేద్యకుల ఆత్మహత్యలు అరుదు. దాదాపు లేనేలేవు. గ్రామగ్రామాన ప్రతిరైతు పెరటి తోటలు పెంచడం ఆనవాయితీగా ఉండేది. పెరటి తోటలో ప్రధాన పంట అల్లం, పసుపుతోపాటు అన్నిరకాల తీగజాతి కూరగాయలు ఇతర కూరగాయలు ఆకు కూరలు మొదలగునవి కాకుండా దుంపజాతి కూరగాయలు విరివిగా సేంద్రియ పద్ధతి ప్రకారం పండించే వాళ్లు. అంటే రసాయన ఎరువులు, పురుగుమందులు, కలుపు మందులు లేకుండా నాటు విత్తనాలతో పంటలు పండించే వాళ్లు. సేంద్రియ సేద్యం ద్వారా పండించిన పంటలతో కమ్మని వంటకాల ద్వారా రైతులు, ఇతరులు ఆరోగ్యంగా బతికేవాళ్లు. రైతు కుటుంబాలతోపాటు ఇతర వృత్తి కుటుంబాలలోనూ ఇంటిల్లిపాది ఏదో ఒక శ్రమ చేసేవారు. రోగరహితంగా ఆరోగ్యకర జీవన విధానం వాళ్లది. ఇప్పుడు రసాయన పూరిత వరి పంట, రసాయన పూరిత వాణిజ్యపంట అయిన పత్తి పంట కొండచిలువలుగా మారి అన్ని పంటలను అమాంతం మింగేస్తున్నవి. అప్పుడు మోట బావుల ద్వారా, చెరువుల్లో, కుంటల్లో నీటిని గూడేయడం, ఏతాం ద్వారా పెరటి పంటలకు నీళ్లు అందించే వాళ్లు. ప్రధాన పంట అయిన మొక్కజొన్నలో అంతర్పంటలుగా తెల్లజొన్నలు, పచ్చజొన్నలు, రాగులు సజ్జలు కొర్రలు నువ్వులు లాంటి తృణధాన్యాలు, చిరుధాన్యాలు పండించి నేలసారాన్ని కాపాడుకోవడంతోపాటు ఆయా పంటలను ఆహారంగా తీసుకునే వారు. ఆరోగ్యంగా బలిష్టంగా ఉండేవాళ్లు. ఎలాంటి రోగాలు నొప్పులు ఉండేవి కాదు. శనగలు, అనుములు, పెసర్లు, వేరుశెనగలు అధికశాతం రైతులు పండించేవాళ్లు. తీరొక్కధాన్యం, కూరగాయలూ, ఆకుకూరలు ప్రతిచిన్నసన్నకారురైతుల ద్వారా సమాజానికి చేర్చడం వల్ల సమాజం ఆరోగ్యంగా రోగరహితంగా ఉండేది. తమ పంటబావుల చుట్టూ మొరం గడ్డలు ఉండేవి. మొరం గడ్డల చుట్టూ ఇతర ప్రాంతాల్లో అనేకరకాల పండ్ల చెట్లు ప్రతిరైతు వ్యవసాయ క్షేత్రంలో ఉండేవి. అప్పుడు వ్యవసాయం వ్యాపారీకరణ రియల్ ఎస్టేట్ కోరలకు బలికాలేదు కావున ప్రజలందరికీ మంచి బలవర్ధకమైన ఆహారం లభించేది. కొనుక్కోవడం అరుదు. పండించుకోవడమే జరిగేది. జీవన శైలిలో శ్రమ తత్వం అందుకే ఎలాంటి రోగాలులేకుండా అధికశాతం మంది 80 సంవత్సరాలు దాటినా ఒక్కసారి కూడా ఆస్పత్రి పాలైన దాఖలాలు లేవు. బావుల్లో, చెరువుల్లో, కుంటల్లో అనేక రకాల చేపలు పెరిగేవి. వీటికితోడు కల్తీలేని ఈతకల్లు, తాటి కల్లు ఎంత మధురమో. అలాంటి జీవన శైలి మూడు దశాబ్దాల్లోనే మరుగవ్వడం ఈ శతాబ్ది విషాదంగా పేర్కొనవచ్చు. ఇంటింటికి పశువులు ఉండేవి. వాటిని మేపడానికి బంజరు భూములు ఉండేవి. కంచెలు ఉండేవి. అప్పుడు నీటి కాలుష్యం లేకపోవడం వల్ల బావుల నీరే తాగేనీరు. ప్రాసెస్ట్ నీళ్లు అంటే తెలియని కాలం. పొలాల్లో పశువుల, కోళ్ల ఎరువుతోపాటు వివిధ రకాల ఆకులలమలు భూమిలో కుళ్లింప చేసి భూమిని సారవంతం చేసేవారు. చెరువు కుంటల్లోని మట్టిని వేసవికాలంలో ఎడ్లబండ్ల ద్వారా తమ మెట్టభూములకు చేర్చేవారు. అప్పుడంతా సేంద్రీయమే. రైతులంతా సహకారభావంతో ఒకరికి ఒకరు వ్యవసాయ పనుల్లో తోడు ఉండేవారు. చక్కటి మానవ సంబంధాలు ఉండేవి. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ ఆర్థిక సరళీకరణ విధానాలు మానవజాతిని అంతా స్వార్థపూరితం గావించడం వలన మానవ సంబంధాలు శకలాలై అంతా వ్యాపార సంబంధాలే. వ్యవసాయాన్ని మెల్లమెల్లగా రసాయనాల అసేంద్రియ వ్యవసాయ పంటలద్వారా మానవజాతిని రోగగ్రస్తులుగా మారుస్తుంది. అప్పుడులేనటువంటి ఆస్పత్రులు, మందుల షాపులు మనిషి శరీర అవయవాలు ఎన్ని ఉన్నవో అందరు స్పెషలిస్టు డాక్టర్లు, ఫార్మా కంపెనీలు ఇప్పుడు చెలరేగిపోతున్నవి. ఏదో ఒక రోగం లేని మనిషినేడు అరుదు. గుండెపోట్లు, రక్తపోటులు సర్వసాధారణమైపోతున్నవి. కేన్సర్, కిడ్నీ, ఫెయిల్యూర్ లాంటి ప్రాణాంతక వ్యాధులుమనిషి మనిషిపై దాడి చేసే గడ్డురోజులు ఇవి. అప్పుడు టాబ్లెట్స్, ఇంజెక్షన్లు తీసుకున్నవారు అరుదు. అప్పుడు అందరు శ్రమించేవారు. వ్యవసాయ క్షేత్రాల్లో పనిచేయడం నామూషి అనే భావన కలిగిన కుహనా యువత తెలంగాణ గ్రామాల్లో ఉండడంవలన బీహార్ రాష్ట్రానికి చెందినపురుషులు గుంపులుగా ఏర్పడి తెలంగాణ రైతుల వరి పొలాల్లో నాట్లు వేస్తూ లేబర్ షార్టేజిని లేకుండా చేస్తున్నారు. బూకటపు ఫర్టిలైజర్స్ విత్తనాలు, పురుగుమందులపై అధిక పెట్టుబడి పెడుతూ రసాయన వ్యవసాయానికి అలవాటుపడ్డ రైతాంగంఅప్పుల బాధలతో ఆత్మహత్యలకు గురికావడమే కాకుండా జనానికి రోగాలను పంచుతున్నారు. పర్యావరణాన్ని విషపూరితంచేస్తున్నారు. నేలను నిస్సారంగా మారుస్తున్నారు. ఇన్ని అవలక్షణాలు ఉన్న వ్యవసాయానికిస్వస్తిచెప్పి మళ్లీ మన పూర్వీకులలాంటి సేంద్రియ సేద్యానికి నాంది పలికితేనే తక్కువ పెట్టుబడితో నాణ్యమైన పంటల ద్వారా మళ్లీ మానవజాతికి మేలు చేసిన వారవుతారు. ●

# ఉక్రెయిన్, రష్యా దేశాల్లో క్షీణిస్తున్న ఆర్థిక వృద్ధి!

బి.లలితానందప్రసాద్

దాదాపు ఒకటిన్నర సంవత్సరాలపైగా జరుగుతున్నఉక్రెయిన్, రష్యా దాడి ముగియలేదు. పశ్చిమ దేశాల మీడియా ఆశించినట్లు ఏమీ జరగడం లేదు. వసంతంలో ఉక్రెయిన్ కోల్పోయిన భూభాగాన్ని తిరిగి పొందగలదని ఆశించారు. కానీ పరిస్థితులలో ఆశించిన మార్పులు ఏవి లేవు. ఉక్రెయిన్ తన పోరాటంలో తిరిగి పొందిన ప్రాంతాలు అంత క్రియాశీలకమైనవి కావు. అక్టోబరులో వర్షాలు ముమ్మరం అయ్యేలోపు ఏమైనా జరగాలి. యుద్ధానికి కారణాలు ఏమైనా, ఎన్నైనా, ఎవరైనా అవస్థలు మాత్రం ఇరుదేశాల పౌరులతోపాటు ప్రపంచమంతా ఏదో రూపంలో అనుభవిస్తున్నారు అనేది కఠిన వాస్తవం. దీనికి ఎంత త్వరగా ముగింపు జరిగితే అంత మంచిది. రష్యా సేనలు ఉక్రెయిన్ దళాలని నిలువరించగలిగాయి. ఉక్రెయిన్, రష్యా మోహరించిన శక్తిమంత యుద్ధ దళాలను తొలగించి చొచ్చుకుపోలేకొన్నది. రష్యాతో పోలిస్తే ఉక్రెయిన్ సైన్యం పరిమితం. వారిని కోల్పోతే పరిస్థితి మరింత అధ్వానం అవుతుంది. అందువలన ఆచితూచి వ్యవహరిస్తోంది. లేకుంటే అధిక ప్రాణహాని ఉంటుంది. ఇంతలా పరిస్థితి ఉన్నప్పటికీ పశ్చిమ దేశాల రిపోర్టులు మాత్రం ఆశావహంతో రష్యాన్ని హెచ్చరిస్తూనే ఉన్నాయి. ఈపాక్షిక వ్యవహారశైలి ఒక యుద్ధానికే పరిమితం కాదు. ఇదే రీతిలో రష్యా ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోతుందని అక్కడ మేధావులు అంచనాలు వేశారు. ఉక్రెయిన్‌పై దాడి అనంతరం రష్యాపై పశ్చిమ దేశాలు ఆర్థిక ఆంక్షలు విధించాయి. ఈ ఆంక్షల కారణంగా రష్యా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుంది. ఖజానా ఖాళీఅవుతుంది. పుతిన్ ఎందుకు దాడి చేశానా అని పశ్చాత్తాప పడతాడని భావించారు. అక్కడ వారి నిపుణుల అంచనాల్లో రష్యా జిడిపి 2022లో 15 శాతం పడిపోతుంది అన్నారు. అలాగే ఈ తరుగుదల 11 శాతం అని ప్రపంచ బ్యాంకు 8.5 శాతం అని అంతర్జాతీయ ద్రవ్య సంస్థ వెల్లడించాయనీ పశ్చిమ దేశాల మీడియా ప్రకటించింది. కానీ వాస్తవానికి జరిగింది అందుకు పూర్తిగా భిన్నం. రష్యా జిడిపి తగ్గింది. 2022లో 2.2శాతం మాత్రమే. అనంతరం 2023 తొలి త్రైమాసికంలో 1.9 శాతం. నిజానికి రెండో త్రైమాసికంలో 4.9 శాతం పెరిగింది. కఠిన ఆంక్షల నేపథ్య కారణంగా రష్యా విదేశీమారక నిల్వలు స్తంభించిపోయాయి. స్విఫ్ట్ నుండి ఎలాంటి నగదు బదలీ చేయకుండా వారి ఆంక్షలతో బహిష్కరించారు. పశ్చిమ దేశాల పెట్టుబడులు అక్కడ నిలిచిపోయాయి. దాదాపు



3,600పైగా రష్యాసంస్థలు అమెరికా ఆంక్షలు ఎదుర్కొంటున్నాయి. అలాగే 1800పైగా సంస్థలు యూరోపియన్ ఆంక్షలు ఎదుర్కొంటున్నాయి. అయినా రష్యా స్థిరంగా ఉండగలిగింది. అమెరికా, ఆస్ట్రేలియాలు రష్యా ఇంధన దిగుమతులు నిషేధించాయి. యూరోపియన్ యూనియన్ దేశాలు అధికంగా రష్యా చమురు గ్యాస్లపై దీర్ఘకాలంగా ఆధారపడి ఉన్నాయి. అవి కొనుగోళ్లు సాగించక తప్పని పరిస్థితులు అక్కడ నెలకొన్నాయి. ఇండియా ఇతర తృతీయశ్రేణి దేశాలకు పెరిగిన పెట్రోల్ ధరలు శరాఘాతమయ్యాయి. అయితే వారికి రష్యా చౌక ఇంధనం అంది వచ్చిన అవకాశంగా తక్కువ ధరలతో లభ్యమవుతుంది. అదే రీతిలో చైనాకు, ఇతరులకు, రష్యా విదేశీ వాణిజ్యం మిగులుతో సాగుతుంది. ఆర్థిక ఆంక్షలతో తొలినాళ్లలో పతనమైన రూబుల్ క్రమేపీ యథాస్థితికి వచ్చింది. ఇంత జరుగుతున్నా పశ్చిమ మీడియా రష్యా ఆర్థిక కష్టాల గురించి వార్తలు వంటివార్చి వడ్డిస్తూనే ఉంది. ఈసంవత్సరం తొలినాళ్ల నుండి యూరోపియన్ యూనియన్‌రష్యా నుండి పైప్లైన్ల ద్వారా వచ్చే గ్యాస్‌ను ఆపేసింది. కానీ వారికి ఇది ఏమంత సమస్య కాలేదు. కారణం ఏమంటే రికార్డుస్థాయిలో రష్యా లిక్విడ్ ఫైడ్ నాచురల్ గ్యాస్‌ను రికార్డుస్థాయిలో దిగుమతి చేసుకుంటున్నాయి. కాకుంటే పైప్‌లైన్ల బదులు కంటైనర్ నౌకల ద్వారా కానీ పశ్చిమ మీడియాలో చెప్పేది రష్యన్ల డేటాను, సామర్థ్యాలను ఎక్కువచేసి అతిశయంగా చెప్తుంటారు అని. బ్యాంక్ ఆఫ్ రష్యా ప్రకారం 2023లో జిడిపి పతనం అంచనా 1.1 శాతం ప్రపంచ బ్యాంకు మోర్గాన్ స్టాన్లీలు అత్యంత సాధారణ తగ్గుదలను సూచించాయి. నిజానికి అంతర్జాతీయ ద్రవ్య సంస్థ రష్యా సానుకూల వృద్ధిరేటు 0.7 శాతంగా రివైజ్డ్ అంచనా వేసింది. అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థ 2023లో రష్యావృద్ధిరేటు యూరోపియన్ యూనియన్ అగ్రదేశాల కన్నా మించి ఉంటుందని అంచనా వేస్తుంది. దాని అంచనా ప్రకారం ఇదే సంవత్సరంలో జర్మన్ జిడిపి 0.1 శాతం, బ్రిటన్ జిడిపిలో 0.3శాతం తగ్గుతుంది. అదే సమయంలో రష్యావృద్ధి 0.8శాతం తక్కువ బేస్ ఉన్నప్పటికీ ఇక్కడ వైరుధ్యం ఎన్నెన్నో అమెరికా, ఐరోపా ఆంక్షల శిక్షల నడుమ కూడా రష్యా ఈవిధంగా అనేక ఆర్థికసమస్యలను ఎదుర్కొనివృద్ధి సాధించడం, ఇతర ఐరోపాదేశాల అధ్వానస్థితి కన్నా మిన్నగా ఉండటం గమనార్హం. రాబోవు సంవత్సరంలో కూడా గోల్డ్‌మెన్‌సాసెచ్, జెపి మోర్గాన్ అంచనాలప్రకారం రష్యా జిడిపి 1.8 శాతం పెరుగుతుంది. నిజానికి ఇది రష్యా అంచనా 1.5 శాతం కన్నా కూడా ఎక్కువ. అయినా పశ్చిమ దేశాల్లోని మీడియా కథనాలు అల్లుతూనే ఉంది. వారి ఆర్థిక అవస్థలను ఏకరువు పెడుతూనే ఉంది. ఈ యుద్ధం కారణంగా అక్కడ విషమ సమస్యలు లేకపోలేదు. వాటి ప్రభావం వృద్ధిపై ఏదోరూపంలో పడకుండాపోవడం లేదు. అయినా అక్కడ ప్రజలత్యాగాలు, పోరాట పటిమతో వీటిని అధిగమించగలరని నిరూపిస్తూనే ఉన్నారు. ●

## చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి: మాజీ ఎమ్మెల్యే తంగిరాల

నందిగామ, సెప్టెంబరు 11, ప్రభాతవార్త : నేరస్తులు పాలకులైతే నీతిమంతులు జైలుకెళ్తారని వైసిపి నాయకులు నిరూపించారని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆరోపించారు. రాష్ట్ర పార్టీ



ఆదేశానుసారం చంద్రబాబు నాయుడిని రిమాండ్ అరెస్టను ఖండిస్తూ నందిగామలో సోమవారం బంద్‌కు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మిత్రపక్షాలైన సిపిఐ సిపిఎం జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## 'స్పందన'కు 4 అర్జీలు



నందిగామ, సెప్టెంబరు 11, ప్రభాతవార్త : సోమవారం తన కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో నాలుగు అర్జీలు దాఖలైనట్లు నందిగామ ఆర్డీవో ఎ.రవీంద్రబాబు మీడియా తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కి-1, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌కి-1, సర్వే డిపార్ట్‌మెంట్‌కి-1 చొప్పున మొత్తం 4 అర్జీలు దాఖలు చేసినట్లు ఆర్డీవో వివరించారు.

## డ్వాక్రా మహిళలకు త్వరితగతిన రుణాల మంజూరు

వీరులపాడు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త : డ్వాక్రా మహిళలకు త్వరితగతిన రుణాలు అందించడంలో కృష్ణాజిల్లా కేంద్ర సహకార సంస్థ ముందుంటుందని సంస్థ చైర్మన్ తాతినేని పద్మావతి అన్నారు. జుజ్జూరు సహకార సంఘం ద్వారా అర్హులైన వివిధ డ్వాక్రా సంఘాలకు 85లక్షల రూపాయల



రుణాలను ఆమె స్థానిక సహకార సంఘ చైర్మన్ పూల రాంబాబుత కలిసి ఆయా సంఘాలకు చెక్కులను అందచేశారు. ఆ క్రమంలో ఆమె మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలను ఉపయోగించుకొని ఆర్థికంగా బలపడాలని, వ్యాపారాలు చేసుకోవడం లేదా చిన్న చిన్న ఉత్పాదక యూనిట్ల ద్వారా ఉపాధి కల్పించుకునేందుకు ఈ ఋణాలను ఉపయోగించుకొని పదిమందికి ఆదర్శంగా ఉండాలని ఆమె సూచించారు.

## కార్డ్‌లెస్ ఈజీ ఈఎమ్ఐ

విజయవాడ, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :ప్రముఖ ప్రయివేట్ రంగ బ్యాంక్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఎండ్-టు-ఎండ్ డిజిటల్ కన్స్యూమర్ లోన్‌లు కార్డ్‌లెస్ ఈజీ ఈఎమ్ఐ'లను అందుబాటులోకి తీసుకొచ్చామని ప్రకటించింది. రుణాన్ని అందించేందుకు 100శాతం డిజిటల్ ఫస్ట్ పే లెటర్ ప్లాట్‌ఫారమ్ షాప్‌స్‌తో బ్యాంక్ భాగస్వామ్య కుదుర్చుకుంది. ముంబాయిలో జరిగిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2023లో ప్రారంభించిన ఈ వినూత్న ఆఫర్ పూర్తిగా డిజిటల్ వేగవంతమైన రుణాల అనుభవం వైపు గణనీయమైన పురోగతిని సూచిస్తోంది.

## టిడిపి బంద్ ప్రశాంతం

ఎ కొండూరు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సిఎం చంద్రబాబు అక్రమ అరెస్ట్, రిమాండ్‌కు నిరసనగా సోమవారం బంద్‌లో భాగంగా ఎ కొండూరు మండలం చీమలపాడుగ్రామంలో పార్టీ అధ్యక్షుడు బెజవాడ శంకర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో



బంద్‌లో పాల్గొని ప్రభుత్వ పాఠశాలలు, బ్యాంకులు, ఎరువుల షాపులు, హోటళ్లు, వ్యాపార, వాణిజ్య సంస్థలను మూయించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మెయిన్ సెంటర్‌లో పెద్ద ఎత్తున నిరసన నిర్వహించారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని, సిఎం జగన్‌కు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పిన్నమనేని శ్రీనివాసరావు (అబ్బు) మోర్ల తిరుపతిరావు, సూరిశెట్టి సుబ్బారావు, బెజవాడ సాంబయ్య, షేక్ కరీముల్లా, బాజి సుభాని, యాసీన్, మోర్ల నరేంద్ర, మరీదు నాగ, జంగా కిషోర్, స్టాలిన్, పి.గిరిబాబు తదితరులు పాల్గొని బంద్‌ను ప్రశాంతంగా విజయవంతం చేశారు.

## కిడ్నీ రోగుల మృత్యు ఘంటికలు

ఎ కొండూరు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వంలో చలనం లేదని సిపిఎం పార్టీ నాయకులు జెట్టి వెంకటేశ్వరరావు, పానెం ఆనందరావు, ఆళ్ల అమ్మిరెడ్డి సోమవారం మీడియా సమావేశంలో విమర్శించారు. మండలంలోని చీమలపాడు హరిజనవాడకు చెందిన కిడ్నీ డయాలసిస్ రోగి బొబ్బలపాటి పెదకోటయ్య-47 గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో చికిత్స పొందుతూ ఆదివారం అర్ధరాత్రి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందగా మృతదేహాన్ని సోమవారం సిపిఎం పార్టీ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఈ మండలంలో ఈ ఏడాది సుమారు 25మంది వరకు మృత్యువాతపడ్డారని ఈ వ్యాధి సుమారు గత 10ఏళ్లు పైగా సోకడంతో అనేకమంది ముఖ్యంగా గిరిజనులు లంబాడాలు దళితులు బిసి ముస్లీం మైనార్టీ వర్గాల ప్రజలు వందల సంఖ్యలో మరణమదంగం మోగుతున్నా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చేయడం లేదని వీరు ఆరోపించారు. ఈ మండలంలో కిడ్నీమహమ్మారితో మృత్యు ఘంటికలు మోగించిన బాధిత కుటుంబాలకు 1 ఎకరం ప్రభుత్వ భూమి, రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని, అలాగే తక్షణ సాయంగా పెదకోటయ్య కుటుంబానికి మట్టి ఖర్చుల కింద రూ.10వేలు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని వెంకటేశ్వరావు, ఆనందరావు, అమ్మిరెడ్డి ఈ సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



మృతిచెందిన పెదకోటయ్య

## ఏపికి నూతన నాయకత్వం అవసరం

### --బిఆర్ఎస్ ఏపి చీఫ్ డాక్టర్ తోట



గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : టిడిపి,వైసీపీ లతో విసిగి వేసారిన ఆంధ్రప్రజానీకానికి బిఆర్ఎస్ పార్టీ ప్రత్యామ్నాయంగా మారిందని ఆ పార్టీ ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తోట చంద్రశేఖర్ పేర్కొన్నారు.అవినీతిలో ఈరెండు పార్టీలు పోటీపడీ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోనికి నెటే ్టశాయని ఆరోపించారు.వనరులు సమృద్ధిగా ఉన ్న రాష్ట్రంలో ఉపాది లేక చదువుకున్న యువత ఇతర రాష్ట్రాలకు వలస వెళ్ళి పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.తాత్కాలిక రాజధాని పేరుతో టిడిపి,రాజధాని ఏదో చెప ్పలేని రాష్ట్రంగా వైసీపీ రాష్ట్ర ప్రజల్ని మోసగించాయని ఎద్దేవ చేశారు.ప్రభుత్వ ఉద్యోగులకు నెలవారీ జీతాలు ఇవ్వలేనిదుస్థితిలో ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ఉందని ఆరోపించారు.రాజ్యాంగ వ్యవస్థల్ని అడ్డుపెట్టుకొని ప్రతిపక్షాలపై వేధింపులకు గురిచేయడం బిజేపి,వైసీపీ లకే చెల్లిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# విజయవాడ వార్త



వర్సిటీ వ్యవస్థాపక వేడుక సభలో ప్రసంగిస్తున్న ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

# పండుగలా వ్యవస్థాపక దినోత్సవ సంబరం

### - 22మంది విశిష్ట వ్యక్తులను సన్మానించిన సజ్జల రామకృష్ణారెడ్డి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు11, ప్రభాతవార్త: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 46, 47వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు సోమవారం ఇక్కడి డైక్మన్ ఆడిటోరియంలో పండుగలా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యవహారాల సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. వీసి ఆచార్య పి.రాజశేఖర్‌తో కలిసి ఆయన 22మంది




విశిష్ట వ్యక్తులకు సన్మానం చేసి ప్రతిభాపురస్కారాలతో పాటుగా రూ.25 వేల బహుమతిని అందజేశారు. అనంతనం సజ్జల మాట్లాడుతూ 40ఏళ్ళ క్రితంతో పోల్చుకుంటే విద్యా రంగంలో సమూల మార్పులు వచ్చాయన్నారు. సాంకేతికత అభివృద్ధితో ఏరంగంలోనైనా నాలెడ్జ్‌ని పెంచుకునే వీలుందన్నారు. విద్యార్థులు నైపుణ్యాలను అందిపుచ్చుకుంటే గ్లోబల్ లీడర్లుగా రాణిస్తారన్నారు. గడిచిన 4ఏళ్ళగా రాష్ట్రంలో విదా ్యరంగం బలోపేతం అయ్యిందని వివరించారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి నూతన ప్రణాళికలతో విద్యను ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఎల్‌కెజి నుండి పీజి వరకు గతంతో పోల్చుకుంటే అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ప్రపంచంలో ఉన్న ఉత్తమ యూనివర్సిటీలలో చదువుకునే రాష్ట్ర విద్యార్థుల కోసం రూ.కోటి వరకు ఖర్చు చేస్తున్నారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విద్యను అనుసందానం చేసి అందరికి అందుబాటులోకి తెచ్చారన్నారు. ఎన్ఇపి అమలుచేసి 3వ తరగతికే సబ్జెక్ట్‌ను బోదించే టీచర్లను నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్నో కొత్త ఆలోచనలతో, రీసోర్సెస్‌తో అభివృద్ధికి బాటలు వేస్తుందని దానిని విద్యార్థులు, యూనివర్సిటీలు సమాజంలోకి తీసుకెళ్లాన్నారు. ఇక్కడి విద్యార్థులు సమాజాన్ని, భవిష్యత్ ఆర్థికశక్తి పెంపొందేలా కృషిచేయాలన్నారు. డిజిటల్ యుగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మనలోనూ మార్పులు రావాలని అవి సమాజాన్ని మేల్కొలిపేలా ఉండాలన్నారు. అందుకు ప్రతీ ఒక్కరు నైపుణ్యాలు పెంచుకోవాలని సజ్జల సూచించారు. సమాజంలో గొప్పవారికి ఎంపికచేయబడిన వారిని ఆహ్వానించి సత్కరించుకోవడం మంచి సాంప్రదాయమన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇటువంటి కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపును పొందిందన్నారు. క్రమశిక్షణగల వర్సిటీగా నిలుస్తుందని వీసి ఆచార్య రాజశేఖర్, ఇతర పాలనాధికారులను అభినందించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వీసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ అభివృద్ధిలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేగంగా ముందుకుసాగతుందన్నారు. ఒకే కళాశాల నుంచి నేడు 6కళాశాలలుగా మారి గ్రామీణస్థాయిని మించి గ్లోబల్ స్థాయికి ఎదుగుతుందన్నారు. 47ఏళ్ళలో బోదన, పరిశోధనా, సమాజ సేవ రంగాలలో విద్యార్థులు ఉన్నతులుగా ఎదుగుతున్నారన్నారు. ఈ ఏడాది ద వీక్ అనే పత్రిక అందించిన ర్యాంకుల్లో ఇండియాలోనే 15వ స్థానంలో నిలిచిందన్నారు. వర్సిటీ అందిస్తున్న గుణాత్మక విద్య ద్వారా మానవీయ శాస్త్రాలు, ఫార్మశీ, ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాలలో నిష్ణాతులను తయారుచేస్తుందన్నారు. పరిశోధనల్లో పేటెంట్ హక్కులు పొందిన వర్సిటీగా నిలిచిందన్నారు. ఇక్కడి ఇంకుబేసిన్ సెంటర్‌లలో విద్యార్థులు, డ్రోన్‌టెక్నాలజీ సెంటర్‌లో రైతులను శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇన్నోవేషన్ ఆఫ్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీరైట్స్ కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటుచేసి ఆధునిక సమాజహిత పరిశోధనలు చేసే అధ్యాపకులకు ఒక్కొక్కరికి రూ.2లక్షలు చొప్పున సీడ్‌మనీ కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇలా ప్రతీ అంశంలో 47ఏళ్ళుగా ఏఎన్‌యు దినదినాభావృద్ధి చెందుతుందన్నారు. ఈక్రమంలో పలు రంగాల్లో నిష్ణాతులైన వారిని గుర్తించి వారి ప్రతిభకు పురస్కారం అందిస్తున్నామన్నారు. పురస్కార గ్రహీతలు వర్సిటీకి, సమాజానికి సాంస్కృతిక వారధులుగా నిలవాలని ఆకాంక్షించారు. మాజీ వీసి ఆచార్య వి.బాలమోహన్ దాస్ మాట్లాడుతూ తాను 13వ వీసిగా ఉన్నప్పుడు ప్రతిభాపురస్కారాలు అందించే స ంప్రదాయం ప్రారంభించామని, దీనిని కొనసాగించడం సంతోషంగా ఉందన్నారు. పురస్కార గ్రహీతలు వర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్‌లుగా నిలవాలని సూచించారు. ఈ ఈ వేడకల్లో వర్సిటీ నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు చేసిన అధ్యాపకులకు బహుమతులు అందించారు. రెక్టార్ ఆచార్య



పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, సిడిఇ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, ఓఎస్‌డి ఆచార్య కె.సునీత, కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాల్స్, అధా ్యపకులు పాల్గొన్నారు.



సోమవారం సాయంత్రం తెదేపా జాతీయ కార్యాలయంలో పార్టీముఖ్యనేతలతో భేటీ అయిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ (అమరావతి-ప్రభాతవార్త ప్రతినిధి)

## చంద్రబాబు రిమాండ్ కుట్రపూరిత చర్య: వంగా సాంబిరెడ్డి

కొల్లిపర,సెప్టెంబరు 11 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై ఎటువంటి ఆధారాలు చూపకుండా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపటం కుట్రపూరిత చర్య అని రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అన్నారు.చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు చేయటం..రిమాండ్ విధించటంతో మండల కేంద్రం కొల్లిపరలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు





నిరసన వ్యక్తం చేసి బంద్ నిర్వహించారు.మండల టీడీపీ అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,టీడీపీ శ్రేణులు గుదిబండి గోవర్ధనరెడ్డి,భీమవరపు లంక కోటిరెడ్డి ఆద్వర్యంలో నాయకులు,కార్యకర్తలు అందరూ కలసి ప్రభుత్వ కార్యాలయాలను.. పాఠశాలలను. బ్యాంకులను,దుకాణాలను మూసివేయించారు.విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకుని వారందరిని అడ్డుకుని పోలీస్‌స్టేషనుకు తరలించారు.వీరితో పాటు తెనాలిలో బంద్ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులను అరెస్టు చేసి వారిని కొల్లిపర పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ మచ్చలేని నాయకుడు చంద్రబాబునాయుడు అని అలాంటి నాయకుడిని ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుత్వం అరెస్టు చేసిందన్నారు.ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో చంద్రబాబునాయుడు నిర్ధోషిగా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు.కార్యక్రమంలో కొల్లి కోటిరెడ్డి,షేక్ రఫీ,టీడీపీ వెంకటరెడ్డి,షేక్ ఇర్ఫాన్,ఆరే శేఖర్,కంచర్ల శ్రీకాంత్,కొల్లి శివరామిరెడ్డి,నక్కా సంసోను,కొల్లిపరు శ్రీను,గోళ్ళ ప్రసాద్,చింతల రాజశేఖర్,కనపాల రవి,యలమాటి కిషోర్,మున్నంగి జ్ఞానయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'పాడిపరిశ్రమను లాభసాటిగా మార్చుకోవాలి'



కొల్లిపర,సెప్టెంబరు 11 ప్రభాతవార్త: రైతులు పాడిపరిశ్రమను లాభసాటిగా మార్చుకోవాలని సంగండైరీ డెయిరీ సూపర్‌వైజర్ వెంకట్రావు అన్నారు.సోమవారం మండల పరిధిలోని హనుమాన్‌పాలెం పాలకేంద్రంలో బోనస్ పంపిణీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.అధ్యక్షుడు పాలడుగు శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెంకట్రావు మాట్లాడుతూ పశువులకు సబ్సిడీపై దాణా ఇస్తున్నట్లు చెప్పారు.అనంతరం రైతులకు 5 లక్షల 24 వేల 963 రూపాయ లను బోనస్‌గా పంపిణీ చేసారు.కార్యక్రమంలో సూర్‌వైజర్ సంధీప్‌కృష్ణ,జాన్‌బాబు,చంద్రారెడ్డి,యేమినేని సాంబయ్య, యేమినేని వెంకయ్య,కృష్ణవేణి ,నాగ ‍మల్లీశ్వరి,కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక స్థిరత్వ రాబడి మూలధన భద్రత

విజయవాడ, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :ఐసిఐసిఐ ప్రూడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ 2020 ఆర్థిక సంవత్సరం నుండి 2023 ఆర్థిక సంవత్సరం వరకు హామి ఇవ్వబడిన పొదుపు ఉత్పత్తుల (గ్యారెం టీడ్ సేవింగ్స్ ప్రోడక్ట్స్) విభ్భాగంలో 158 శాతం వృద్ధిని నమోదు చేసింది. స్టాక్ మార్కెట్‌లో పెరి గిన అస్థిరత కారణంగా గ్యారెండీ ప్రయోజనాలు అందించే ఉత్పత్తుల వైపు కష్టమర్ ప్రాధాన్యతతో గ్యారెంటీడ్ బెనిఫిట్ ప్రోడక్ట్స్ మూలధన భద్రత, స్థిరమైన రాబడిలో భాగంగా ద్వితీయ ఆదాయ మూలాన్ని నిర్మిచడానికి సాధ్యమయ్యే మార్గాన్ని అంది స్తుందని వైస్‌ప్రెసిడెంట్ వినోద్ హెచ్ పేర్కొన్నారు.

## కెడిసిసి నిధులతో నూతన సహకార సంఘ భవనం

వీరులపాడు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :రైతుల సంక్షేమం, ఆడపడచుల ఆర్థిక ఎదుగుదలే ప్రధాన ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తోందని కృష్ణాజిల్లా కేంద్ర సహకార సంఘ చైర్మన్ తాతినేని పద్మావతి అన్నారు. మండలంలోని జుజ్జూరు గ్రామంలో 40లక్షల రూపాయల కెడిసిసి నిధులతో నిర్మించిన నూతన సహకార సంఘ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావుతో కలిసి సోమవారం ఆమె ప్రారంబించారు. ఆ క్రమంలో స్థానిక సొసైటీ అధ్యక్షులు



పూలా రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కార్పోరేట్ బ్యాంకులకు ధీటుగా రైతులకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ప్రతిరైతుకు, డ్వాక్రా సంఘాలకు సహకార సంఘాల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు అందించడం జరుగుతోందన్నారు. ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు మాట్లాడుతూ రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన వైసిపి ప్రభుత్వం దీనిలో భాగంగానే నూతనభవనాలను నిర్మించడం జరిగిందని అదే క్రమంలో జుజ్జూరు గ్రామం మండల కేంద్రంగా రూపాంతరం చెందింన సందర్భంగా మండల కేంద్రీయ సహకార బ్యాంకును జుజ్జూరులో ఏర్పాటు చేయవలసినదిగా కెడిసిసి చైర్మన్ పద్మావతికి సభాముఖంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జుజ్జూరు సొసైటీ మాజీ అధ్యక్షులు బొమ్మిశెట్టి భాస్కరరావు, ఎంపిపి కోటేరు శ్రీలక్ష్మి , గ్రామ సర్పంచ్ రమావత్ కోటి, మండల వైసిపి కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, మాజీ జడ్పీటిసి కోటేరు ముత్తారెడ్డి, షేక్ షహనాజ్ బేగం, పూలా పుల్లారావు వివిధ గ్రామాల రైతులు రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా బంద్ విజయవంతం

ఎ కొండూరు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ప్రభుత్వ అక్రమంగా అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకి తరలించడాన్ని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు రాష్ట్రబంద్ పిలుపు మేరకు సోమవారం ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో టిడిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు బంద్‌లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రామచంద్రాపురంలో మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి పోలిశెట్టిపాడులో ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపి వాసం మునియ్య, కుమ్మరికుంట్ల గ్రామంలో తిరువూరు మాజీ ఎఎంసి చైర్మన్ అలవాల రమేష్‌రెడ్డిలను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ శ్రేణులను అరెస్ట్ చేయడం పట్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున స్టేషన్ వద్దకు చేరుకొని వెంటనే చంద్రబాబును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి, రమేష్‌రెడ్డి, మునియ్య పాల్గొని మాట్లాడుతూ 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన మచ్చలేని చంద్రబాబును అరెస్ట్ చేసి పార్టీ శ్రేణులపై దమన కాండ సిఎం జగన్ కక్షపూరిత రాజకీయాలను వీరు తీవ్రంగా ఖండించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఎ కొండూరు కంభంపాడు చీమలపాడు, కృష్ణారావుపాలెం రామచంద్రాపురం పోలిశెట్టిపాడు రేపూడి కోడూరు తదితర గ్రామాల్లో షాపులను బ్యాంకులను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను వర్తక, వ్యాపార వాణిజ్య సంస్థలను హోటళ్లను మూయించారు. బంద్ ప్రశాంతంగా విజయవంతంగా జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు, సర్పంచ్‌లు పి.చిట్టిబాబు, దాడి రామారావు, మండల బిసి సెల్ అధ్యక్షుడు ఎం.హరిబాబు, ఎన్‌టిఆర్ జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షుడు వేములకొండ సాంబశివరావు, మాజీ ఎంపిటిసి మెంబర్ ఆర్ గోపరాజు, జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు నాగముదిరాజ్, ఎం.ఏలియా బాబు, అజ్మీరా ప్రసాద్ నాయక్, చంద్రునాయక్, సాదంనరసింహారావు, ఒంటేరు రామారావు, రజాక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తిరువూరు వెళ్లి పార్టీ ఇన్‌చార్జ దేవదత్ నిరాహారదీక్ష శిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. పోలీసులు దీక్షా శిబిరాన్ని భగ్నం చేసి దేవదత్‌ను ఆసుపత్రికి తరలించారు.

## ప్రభుత్వ నియంతృత్వం ఎల్లకాలం ఉండబోదు : డాక్టర్ అరవింద్‌బాబు



నరసరావుపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : ప్రభుత్వ నియంతృత్వం ఎల్లకాలం ఉండబోదని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. రాష్ట్ర వ్యాప్త బంద్‌లో భాగంగా నరసరావుపేటలో తన నాయకత్వంలో బంద్ సంపూర్ణంగాను, ప్రశాంతంగా జరిగిందన్నారు. పోలీసులు ఎక్కడికక్కడ తమను అరెస్ట్ చేసి లోపల పెట్టినా పార్టీ శ్రేణులు బంద్‌ను కొనసాగించారన్నారు. 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో మచ్చలేనటువంటి నాయకుడిపై తప్పుడు కేసులు పెట్టి, అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపారన్నారు. రాష్ట్ర ప్రజలలో ఆవేదన, ఆందోళన, ప్రభుత్వంపై ఆగ్రహం నలుమూలల వ్యక్తమవుతుందన్నారు. అన్ని జిల్లాల్లో ఆగ్రహ జ్వాలలు భగ్గుమంటున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో అధికార వైఎస్సార్‌సీపీకి డిపాజిట్లు కూడా రావన్నారు. ప్రజలు తగిన సమయం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లి బ్రహ్మయ్య, పులిమి రామిరెడ్డి తదితరులు నాయకత్వం వహించారు. ఆర్టీసీ బస్టాండ్, పల్నాడు రోడ్డు, కేసానుపల్లి, రావిపాడు తదితర ప్రాంతాలలో నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధంగా సిపిఐ నాయకులు కాసా రాంబాబు, ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, సైదా తదితరులు తెలుగుదేశంపార్టీ ఆందోళనకు తమవంతుగా సంఘీభావాన్ని ప్రకటించారు.

## ప్రజల స్వేచ్ఛను హరిస్తున్న పోలీసులు : టిడిపి లీగల్ సెల్



సత్తెనపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : ప్రజల స్వేచ్ఛను పోలీసులు హరిస్తున్నారని టిడిపి లీగల్ సెల్ నాయకులు అన్నారు. సోమవారం స్థానిక తాలూకా న్యాయస్థానం గేటు వద్ద రాష్ట్ర బంద్‌కు మద్దతు తెలుపుతూ నాయకులు ఎం.చలపతిరావు, దస్తగిరిరావు, బోడపాటి లక్ష్మిచెన్నయ్య, ఆదినారాయ, దివ్వెల శ్రీనివాసరావు, జానీ ఖాజావలి, సంగీతరావు, శ్రీనివాసరావు, పూజల వెంకటకోటయ్య, నాగుల, సిపిఐ నాయకులు నరిశేటి వేణుగోపాల్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నవారిని గృహ నిర్బంధం చేస్తున్నారన్నారు. శాంతియుతంగా ధర్నాలు, ర్యాలీలు చేసుకునే హక్కు అందరికీ ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## రూ.25 వేల విలువ గల స్టిములేటర్, ఫ్యాన్స్ హాస్పటల్‌కి బహూకరణ



సత్తెనపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : ప్రభుత్వ హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం హాస్పటల్‌కు అవసరమైన మజిల్స్ స్టిములేటర్, సీలింగ్ ఫ్యాన్స్‌ను స్టార్ ల్యాబ్ బాషా సహకారంతో హాస్పటల్‌కు బహూకరించారు. హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఫిజియోథెరపీ విభాగం ఇప్పుడు ఎంతో మందికి సేవలు అందిస్తుందని దానికి తోడు ఈ మజిల్స్ స్లిములేటర్ ద్వారా ఎంతో మందికి సేవ చేసే అవకాశం వస్తుందన్నారు. ఇలాంటి డొనేషన్స్ ఇప్పించడం వల్ల పేద ప్రజలకి పరోక్షంగా సహాయం చేసినట్లే అవుతుందని కొనియాడారు. ఫిజియోథెరపిస్ట్ కరుణాకర్ మాట్లాడుతూ పజియోథెరపీ విభాగంలో 50-100 మందికి సేవలందిస్తున్నామన్నారు. ఈ స్టిములేటర్‌తో మరికొంత మంది పెరాల్సిస్ పేషెంట్లకి వైద్యం అందించడానికి బాగా ఉపయోగపడుతుందని, అదే విధంగా మాకు ఏ అవసరమైనా వెంటనే స్పందించి డొనేషన్ రూపంలో మాకు అందిస్తున్న కొత్త రామకృష్ణకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ మేము అడగ్గానే స్పందించి డొనేషన్ అందించిన స్టార్ ల్యాబ్ యాజమాన్యానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ, ఫిజియోథెరపిస్ట్ కరుణాకర్, స్టార్ ల్యాబ్ షేక్.మొహుద్దీన్, మెడికల్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మద్దతు



సత్తెనపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ ఇచ్చిన పిలుపు మేరకు బంద్ కార్యక్రమానికి సిపిఐ తన సంపూర్ణ మద్దతును తెలియజేసింది. అదే విధంగా జై భీమ్ భారత్‌పార్టీ సైతం బంద్‌లో పాల్గొన్నారు. ఆ పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయ్‌కుమార్, సిపిఐ నాయకులు నిరిశేటి వేణుగోపాల్, రాఘవరావు, జానకి రామారావు, షేక్.బాబు, షరీఫ్, నన్నేసా, సుభాని, మారెళ్ళ స్వామి, నందం కబ్బయ్య, ఎన్.కిరణ్, వేంపాటి వేదాద్రి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్ని బ్యాంక్‌లను, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలను వారు సందర్శించి బంద్‌కు సహకరించాలని కోరారు. ఆందోళన కార్యక్రమానికి సహకరించిన వారికి ఈ సందర్భంగా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

### టిడిపి ఆధ్వర్యంలో నిరసన

సత్తెనపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : టిడిపి ఆధ్వర్యంలో సోమవారం బంద్ కార్యక్రమం జరిగింది. ఎన్టీఆర్ భవన్‌లో ఉన్న నాయకులు, కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేశారు. కార్యాలయంలోకి పోలీసులు దూసుకెళ్ళి వారిని బలవంతంగా స్టేషన్‌కు తరలించారు. పోలీసుల తీరుపై టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు ప్రభుత్వ అరాచకానికి వత్తాసుపలుకుతున్నారని విమర్శించారు. పోలీసులు వైకాపాకు ఊడిగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇదే విధంగా కొనసాగితే కొందరు పోలీసులు కోట్లు మెట్లు ఎకా ౽ల్సి వస్తుందని హెచ్చరించారు.

## 'నేతలను అరెస్ట్ చేయడం బాధాకరం'



పెదకూరపాడు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని సిపిఐ కార్యదర్శి మునగోడు శ్రీనివాసరావు అన్నారు. మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు మద్దతుగా వెళ్ళిన పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ నాయకులను, కార్యకర్తలను, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులను పోలీసులు గృహ నిర్బంధం, అరెస్ట్‌లు చేయడం బాధాకరమని సిపిఐ కార్యదర్శి మునగోడు శ్రీనివాసరావు అన్నారు. అక్రమ అరెస్ట్‌లతో ఉద్యమాలను ఆపలేరని ఆయన అన్నారు.

## బంద్ ప్రశాంతం



పెదకూరపాడు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : మాజీ సిఎం చంద్రబాబునాయుడు రిమాండ్ తరలింపు పై రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చయ్యనాయుడు పిలుపు మేరకు మండలంలో టిడిపి, వామపక్షాలు బంద్ చేపట్టారు. ప్రజలు ఎక్కడికక్కడ స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు. నేతలు లేకుండానే టిడిపి కార్యకర్తలు రోడ్డుపైకి వచ్చి బంద్‌కు సహకరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండలంలో ప్రశాంతంగా బంద్ నిర్వహించారని హౌస్ అరెస్ట్‌లో ఉన్న మండల అధ్యక్షులు రమేష్ తెలిపారు.

## గుంటూరు రోడ్డులో నిలిచిపోయిన వాహనాలు

పెదకూరపాడు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : స్థానిక గుంటూరు రోడ్డులో వాడు నుంచి నీటి ప్రవాహం అధికంగా రావడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వివిధ



కార్యాలయాలకు విధి నిర్వహణకు వచ్చే అధికారులు, ప్రజలు వాగు ఉద్ధృతికి నిలిచిపోయారు. స్థానిక ముస్లిం యువత ట్రాక్టర్ల సహాయంతో అటు ఇటు వెళ్ళే ప్రజలను చేరవేస్తున్నారు. మరికొంత మంది యువత వాగు ప్రవాహానికి అడ్డుగా ఉన్న చెత్తాచెదారాన్ని తొలగింపు చర్యలు చేపట్టారు.

# పల్నాడు జిల్లా వార్త



## నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి : ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో మాట్లాడారు. తన జన్మదినం సందర్భంగా ఇప్పటికే శుభాకాంక్షలు తెలిపేందుకు వివిధ ఏర్పాట్లు చేసిన అభిమానులకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై అభిమానంతో ఈ జన్మదిన వేడుకలకు వివిధ కార్యక్రమాలు చేపట్టినవారికి ఆయన పలు సూచనలు చేశారు. ప్రధానంగా సేవా కార్య క్రమాలకు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. పేదలకు నూతన వస్త్రాల పంపిణీ, అన్నదానాలు, అనాథ శరణాలయంలో సేవా కార్యక్రమాలు వంటివి నిర్వహించాలని తెలియజేశారు. అదే విధంగా తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వారు బొకేలు, పూలదండలు వంటి వాటిని దయచేసి తీసుకురావద్దన్నారు. దానికి బదులుగా విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, ఆట వస్తువులు అందజేస్తే వాటిని ప్రభుత్వ పాఠశాలల్లో అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా తనపై అభిమానం తెలిపేందుకు వచ్చేవారు విద్యార్థులకు ఉపయోగపడే బోధన ఉపకరణాలు అందించాలని, వారి ఎదుగుదలకు సహకరించాలన్నారు. దీంతో పాటు పూలు, పండ్ల మొక్కలు వంటివి అందిస్తే వాటిని పట్టణంలోనూ, పబ్లిక్ ప్రాంతాలలో నాటడం జరుగుతుందన్నారు. వెలకట్టలేని ఆక్సిజన్ అందించి కాలుష్య నివారణకు మొక్కలు తోడ్పడతాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## జనసేన ఆధ్వర్యంలో ఆందోళన



నరసరావుపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ నాయకత్వంలో సోమవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర బంద్‌లో భాగంగా ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన ప్రదర్శన చేశారు. కార్యక్రమానికి సయ్యద్ జిలానీ, జి.వి.ఎస్.ప్రసాద్, షేక్.అద్రూఫ్, అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, ఆర్కే యాదవ్, సాంబ, ఈశ్వర్, కొండలు, మిరియాల సుబ్బమ్మ, దాసరి శివలీల తదితరులు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ ఇచ్చిన రాష్ట్ర బంద్‌కు సంఘీభావంగా ఆందోళన కార్యక్రమం జరిగినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. చట్ట ప్రకారం జరగాల్సిన అరెస్ట్‌ను బలవంతంగా నిబంధనలకు పూర్తి విరుద్ధమైన పద్ధతులలో మాజీ సిఎం చంద్రబాబునాయుడును చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా తమ ఆందోళన చేపట్టామని తెలియజేశారు.

## జి-20 సదస్సుపై అవగాహన ర్యాలీ



నరసరావుపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : ఎస్ఎస్ఎన్ కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ మేజర్ బిఎస్ఆర్‌కె రాజు ఆధ్వర్యంలో సోమవారం జి-20 సదస్సుపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎస్.మల్లయ్య, వైస్ ప్రిన్సిపాల్ సురేష్‌లతో పాటు అనీల్ తదితరులు పాల్గొని మాట్లాడారు. జి-20 శిఖరాగ్ర సమావేశాలు భారతదేశంలో నిర్వహించడం దేశానికి గర్వకారణం అన్నారు. ప్రపంచ దేశాలన్నీ ఒకే దేశం, ఒకే కుటుంబం అనే నినాదంతో ఈ సదస్సు జరుగుతుందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన ఈ సదస్సు జరుగుతుందన్నారు. వ్యాపారంలోనూ, ఇతర రంగాలలోనూ అన్ని దేశాలు ముందుకు వెళ్ళేందుకు ప్రపంచ శాంతికి ఈ సదస్సు దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా అందరికీ ఆహారం, మంచినీరు, కరెంట్ తదితర మౌలిక వసతుల కోసం సదస్సు తీర్మానం చేయడం జరిగిందని మేజర్ బిఎస్ఆర్‌కె రాజు తెలియజేశారు.

### జాతీయ సైన్స్ సెమినార్

నరసరావుపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : చిరుధాన్యాలు, మంచి పౌష్టికాహారం అనే అంశానికి సంబంధించి జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ ఈ నెల 20న బుధవారం మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్ సోమవారం తెలియజేశారు. 8,9,10 తరగతులు చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ సెమినార్‌లో పాల్గొనవచ్చన్నారు. మొత్తం వంద మార్కులకు పోటీ జరుగుతుందని, ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. శాస్త్రీయ ఆలోచనలు, సృజనాత్మకత, జాతీయ భావం విద్యార్థుల్లో పెంపొందించేందుకు సెమినార్‌లు నిర్వహిస్తున్నామని జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఏఏ మధుకుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## డాక్టర్ కడియాల నాయకత్వంలో ప్రైవేట్ హాస్పటల్స్ బంద్



నరసరావుపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు నాయకత్వంలో రాష్ట్ర బంద్‌కు సంఘీభావం తెలియజేస్తూ సోమవారం పట్టణంలోని ప్రైవేట్ హాస్పటల్స్ బంద్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర పిలుపులో భాగంగా ఆందోళన జరుగుతుందన్నారు. మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలన్నారు. అదే విధంగా అక్రమ అరెస్ట్ దారుణమన్నారు. మదర్‌థెరిస్సా, డాక్టర్ కడియాల హాస్పటల్స్, పువ్వాడ హాస్పటల్, గద్దం హరిబాబు, చేకూరి, వరబాబు, సిమ్స్, మ్యాక్సికేర్, డాక్టర్ కంకణంపాటి హాస్పటల్స్, డాక్టర్ బొల్లు సాయిరాం, డాక్టర్ బండ్ల రామ్‌చంద్, అమూల్య నర్సింగ్ హోమ్, వివేకానంద తదితర హాస్పటల్స్‌లో ఓపిలను పూర్తిగా నిలిపివేయడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడును విడుదల చేసే వరకు, ఆయనపై కేసులు ఎత్తి వేసే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు.

## ఓటమి భయంతోనే అరెస్ట్ : తెదేపా నేత వట్టికుంట



అమరావతి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అరెస్టు అప్రజాస్వామికమని, పరిపాలించడం చేతకాని జగన్ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతోనే దుశ్చర్యకు పాల్పడిందని తెదేపా నేత వట్టికుంట చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు వట్టికుంట శేషగిరిరావు ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో ఒక్క రూపాయి అయినా దుర్వినియోగమైందని సిమెన్ సంస్థ చెప్పిందా అని ప్రశ్నించారు. పార్టీ పిలుపు మేరకు గత మూడు రోజులుగా శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే పోలీస్‌శాఖ తమ అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ అడుగడుగునా ఆటంకాలు సృష్టించడం దుర్మార్గమైన చర్య అన్నారు. సోమవారం బంద్ పాటిస్తున్న తెదేపా నేతలను అక్రమంగా నిర్బంధించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

## వేమూరులో బంద్ ప్రశాంతం



వేమూరు, సెప్టెంబర్ 11, ప్రభాత వార్త : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరశిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు వేమూరు మండల గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నేతలు బందు పాటించారు. మెయిన్‌రోడ్డులో వ్యాపార సంస్థలను, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలను మూయించి వేశారు. తెలుగుదేశం పార్టీ జెండాలు పట్టుకుని ప్రదర్శనగా షాపులను మూయించారు. చంపాడు, బూతుమల్లి, గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు బూతుమల్లి కాల్వ వద్ద కొద్దిసేపు రోడ్డుపై బైఠాయించి వాహనాలు నిలిపివేశారు. కుచ్చెళ్ళపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు, ప్రభుత్వ కార్యాలయాలను పాఠశాలలను మూయించారు. జంపని గ్రామంలో బందు సందర్భంగా బ్యాంకును మూయించే సందర్భంలో కొద్దిసేపు పోలీసులకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో తెలుగుదేశం పార్టీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ పార్టీ నాయకులతో కలసి బందులో పాల్గొని టిడిపికి మద్దతు ప్రకటించారు. పోలీసుల ముందస్తు చర్యలో భాగంగా జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఉస రాజేష్, మరి కొందరు తెలుగుదేశం పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచారు. ఎటువంటి హడావుడి లేకుండా బంధు ప్రశాంతంగా ముగిసింది. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, మన్నే పసి, కోగంటి రాజేష్, బండారు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైకాపా నియంత పాలన

### పోలీసుల వైఖరిపై తెదేపా నేతల ఆగ్రహం

వినుకొండ,సెప్టెంబర్11,ప్రభాతవార్త: తెదేపా అధినేత, మాజీ సీఎం చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా ఆ పార్టీ నాయకత్వం ఇచ్చిన రాష్ట్ర బంద్ కార్యక్రమం విజయవంతం చేసేందుకు వినుకొండలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అప్రజాస్వామిక వైకాపా



పాలనను ప్రజలందరూ ఖండించాలని పిలుపునిచ్చారు. విద్యా, వైద్య, వ్యాపార వర్గాలు స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించి మద్దతు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. తెదేపాతోపాటు జనసేన నాయకులు బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో వైకాపా నియంత పాలన చేస్తుందని పలువురు నేతలు ధ్వజమెత్తారు. శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు తెలియజేయడానికి కూడా వీల్లేకుండా పోలీసులు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలన్నారు. ఈ క్రమంలో ఆర్టిసి బస్టాండ్, స్థూపం సెంటర్, మార్కాపురం రోడ్డు తదితర ప్రాంతాల్లో ఆందోళన కారులకు పోలీసులకు మధ్య వాదోపవాదాలు, ఘర్షణ వాతావరణం నెలకొంది. పలువురు నేతలను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసుల ఏకపక్ష వైఖరిపై నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సైకో పాలనకు ప్రజలు సమాధి కట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి: జీ.వీ

### తెదేపా అభిమానుల మృతి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే

వినుకొండ,సెప్టెంబర్11,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజలకోసం ధర్మ పోరాటం చేస్తున్న తెదేపా అధినేత, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ జీర్ణించుకోలేక ఆవేదన చెంది మృతి చెందిన తెదేపా అబిమానుల మరణాలు ముమ్మాటికీ వైకాపా ప్రభుత్వ హత్యలే అని జిల్లా తెదేపా అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు.



చంద్ర బాబు అరెస్ట్‌తో మనస్థాపానికి గురై మృతి చెందిన శావల్యా పురం మండలం వేల్పూరు గ్రామానికి చెందిన చంద్ర బాబు వీరాభిమాని బోయ పాటి మణికంఠ అంతిమయాత్రలో జీ.వీ పాల్గొని నివాళులర్పించారు. అనంతరం వినుకొండ పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీ.వీ మాట్లాడారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో కలత చెందిన మణికంఠ ఆదివారం విజయవాడ వెళ్లి తీర్పు వచ్చేంత వరకు ఎదురు చూసి రిమాండ్ విధించడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. ఆసుపత్రికి తరలించగా వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. దీనికి ఎవరు బాధ్యులు అని జీ.వీ ప్రశ్నించారు. బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల గ్రామానికి చెందిన హుస్సేన్ టీ.వీలో చంద్రబాబు అక్రమ అరెస్ట్ రిమాండ్ వార్తలు విని తీవ్రంగా ఆవేదన చెందడంతో గుండెపోటుతో మృతి చెందారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది అభిమానులు మృతి చెందారు. అక్రమ ంగా వందల కోట్లు దోచుకున్న జగన్‌రెడ్డి మచ్చలేని చంద్రబాబుపై బురదజల్లేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ మృతుల కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. సైకో పాలనకు ప్రజలు సమాధి కట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

## ఘనంగా అటవీ అమరవీరుల దినోత్సవం

వినుకొండ,సెప్టెంబర్11,ప్రభాతవార్త: వినుకొండ రేంజ్ కాంప్లెక్స్ నందు అటవీ అమర వీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అటవీ శాఖాధికారి ఎన్.రామచంద్రరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అటవీ రక్షణలో భాగంగా వారు చేసిన త్యాగ్యాలు ఎనలేనివని కొనియాడారు. పూలమాలలుతో నివాళులర్పించారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు సయ్యద్ హుస్సేన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ తట్టుకోలేక వీరాభిమాని మణికంఠ మృతి



వినుకొండ,సెప్టెంబర్11,ప్రభాతవార్త: తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు తీవ్రంగా ఆవేదన, మనస్థాపానికి గురైన శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామానికి చెందిన చంద్రబాబు వీరాభిమాని బోయపాటి మణికంఠ మృతి చెందారు. సోమవారం స్వగ్రామం వేల్పూరులో మణికంఠ అంతిమయాత్ర కార్యక్రమంలో జిల్లా తెదేపా అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పాల్గొన్నారు. కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిరంకుశత్వ ఎ ైఖరితో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మణికంఠ కుటుంబానికి తెదేపా అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమన్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు.

## తెదేపా నేతల అరెస్ట్

బొల్లాపల్లి,సెప్టెంబర్11,ప్రభాతవార్త: తెదేపా అధినేత, మాజీ సీఎం చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసన అధినాయకత్వం ఇచ్చిన బంద్ పిలుపుతో బొల్లాపల్లి మండల నాయకులు మండల తెదేపా అధ్యక్షులు జరపాల గోవిందునాయక్, నూజెండ్ల మండల అధ్యక్షులు మురళీయాదవ్, మాజీ ఎంపిటిసి హనుమానాయక్, డిసిసి బ్యాంకు మాజీ డైరెక్టర్ సక్రునాయక్ తదితర నాయకులు వినుకొండ స్థూపం సెంటర్‌లో జరిగిన శాంతియుత బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అప్రజాస్వామిక పాలనపై చంద్రబాబు పోరాడుతున్నారని ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. ఈ క్రమంలో నాయకులతో పోలీసులు వాగ్వివాదానికి దిగి అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

## అవినీతికి పాల్పడ్డారు కాబట్టే జైలుకు వెళ్లారు: ఎమ్మెల్యే పీఆర్కే



మాచర్ల, సెప్టెంబరు 11 ప్రభాతవార్తః స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు రూ. 371 కోట్ల అవినీతికి పాల్పడ్డారు కాబట్టే జైలుకు వెళ్లారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. చంద్రబాబు జైలుకు వెళ్లడాన్ని హర్షిస్తూ సోమవారం ఆయన తన సోదరుడు వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డితో కలిసి పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి పదవిని అడ్డుపెట్టుకొని చంద్రబాబునాయుడు పాల్పడిన అవినీతి ఇంకా బయట పడాల్సి ఉందన్నారు. చంద్రబాబు పాపం పండిందని, అందుకే జైలుకు వెళ్లారని అన్నారు. తన అనుకూల మీడియాను ఉపయోగించుకొని తనకేదో అన్యాయం జరిగిందని చిత్రీకరించే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారన్నారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు సమయంలో కూడా అనుకూల మీడియా ద్వారా ఎన్టీఆర్‌ను చెడ్డ వ్యక్తిగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని చెప్పారు. కేసు నుంచి తప్పించుకునేందుకు ఢిల్లీ నుంచి న్యాయవాదులను పిలిపించుకున్నా ఏసీబీ కోర్టు న్యాయమూర్తి నిజాలను గ్రహించారన్నారు. రాజధాని భూములు, ఫైబర్ నెట్ విషయంలోనూ చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారన్నారు. చంద్రబాబు కోసం పవన్ కల్యాణ్ ఎందుకు తాపత్రయ పడుతున్నారో అర్థం కావడం లేదన్నారు.

## మాచర్లలో కానరాని బంద్ ప్రభావం



మాచర్ల, సెప్టెంబరు 11 ప్రభాతవార్తః చంద్రబాబుకు రిమాండ్ విధించడంపై టీడీపీ నేతలు సోమవారం బంద్‌కు పిలుపునిచ్చారు. అయితే పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించడంతో ఎక్కడా కూడా బంద్ ప్రభావం కనిపించలేదు. వ్యాపార సముదాయాలు, విద్యా సంస్థలు యథావిధిగా కొనసాగాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. పోలీసులు ముందస్తుగా టీడీపీ నేతలను అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన కూడళ్లలో పోలీస్ బందోబస్తు కొనసాగడంతో ప్రశాంత వాతావరణం నెలకొంది.

### బంద్ ప్రభావం నిల్: అధికారుల ఆంక్షలు

కారంపూడి, సెప్టెంబరు 11 ప్రభాతవార్తః స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును సీబీఐ అధికారులు విచారించి రిమాండ్‌కు తరలించడంతో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెంన్నాయుడు రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు. సోమవారం తలపెట్టిన బంద్ ప్రభావం మండలంలో కనపడలేదు. ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు కార్యాలయాలు, వ్యాపార, విద్యాసంస్థలు యథావిధిగా పనిచేశాయి. ఆర్టీసీ బస్సులు కూడా యథావిధిగా నడిచాయి.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు యాతం సౌజన్యను అభినందించిన డిఎస్పీ వెంకటేశులు

## -పాఠశాల అభివృద్ధికి రూ.5,116 నగదు సహాయం

బాపట, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త : విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయురాలు యాతం సౌజన్య సేవలు అభినందనీయమని బాపట్ల డిఎస్పీ వెంకటేశులు అన్నారు. మండల పరిధిలోని వెదుళ్ళపల్లి కృష్ణనగర్ ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు



యాతం సౌజన్యను సోమవారం బాపట్ల డిఎస్పీ పూలమాలలు,దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ బాపట్ల మండల పరిదిలోని వృక్షనగర్ పాఠశాలలో విధులు నిర్వహిస్తూ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా అవార్డును సాధించటం గొప్ప విషయమన్నారు. ఈ అవార్డు రావడం బాపట్ల కే గర్వకారణమన్నారు.నూతన జిల్లా ఏర్పడిన తరువాత రాష్ట్ర స్థాయి అవార్డు రావడం ఇదే ప్రథమమన్నారు. ఇదే విధంగా విద్యార్థుల విద్యాభివృద్ధికివిశేషంగా కృషి చేసి మరెన్నో అవార్డులు సాధించాలని ఆయన అకాంక్షించారు. ఉపాధ్యాయురాలు యాతం సౌజన్య గతంలో రెండు సార్లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించారన్నారు. అమె నిరంతరం విద్యార్థుల కు సులభరీతిలో,వినూత్న రీతిలో విద్యను భోదించటంతో పాటు,విద్యార్దులకు పాఠశాల పట్ల,విద్య పట అశక్తి కల్గించే విధంగా ప్రోత్సహించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. అంతేకాకుండా విద్యార్ధులకు,ఉపాధ్యాయులకు అన్‌లైన్ పద్దతిలో కూడా సులభరీతిలో విద్యను బోదించటం చాల సంతోషదాయకమన్నారు. తమ వంతు పాఠశాల అభివృద్ధికి ప్రోత్సాహకరంగా రూ. 5,116 నగదు ను అందించారు.అనంతరం రా ష్ట ఉత్తమ ఉపాధ్యాయురాలు సాధించిన యాతం సౌజన్యను పూలమాలలు,దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ వేణుగోపాల్‌రెడ్డి,వెదుళ్ళపల్లి ఎస్ఐ నాగశాయి,వి శ్రాంత ఉపాధ్యాయులు,అంగన్‌వాడీ కార్యకర్త శేషుకుమారి,విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం రవాణా చేస్తున్న ముఠా అరెస్టు

## రూ.1,44,400 విలువైన మద్యం స్వాదీనం

బాపట్లరూరల్,సెప్టెంబర్ 11,ప్రభాతవార్త : కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న ముఠాను అరెస్టు చేసినట్లు బాపట్ల డిఎస్పీ కె.వెంకటేశులు తెలిపారు. స్ధానిక పట్టణ పోలీస్ స్టేషన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రానికి చెందిన మద్యాన్ని స్వాదీనం చేసుకుని ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. కర్ణాటక కు చెందిన మద్యాని ్న అక్రమంగా రవాణా



జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు బాపట్ల సిఐ శ్రీనివాసరావు తమ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారన్నారు. ఈ తనిఖీలలో బాగంగా నిస్సాన్ ఎపి 31సిడి 3799,ఎపి27టివై4856 నెంబర్‌లు గల ఆటోలను తనికీ చేయగా వాటిలో కర్ణాటకు చెందిన మద్యం 11 బ్యాగులల్లో 1023 మద్యం బాటిల్లు ఉన్నట్లు గుర్తించారన్నారు. అందులో 180 ఎంఎల్ బాటిల్లు 907,750 ఎంఎల్ బాటిల్లు 60 ఉన్నాయన్నారు. వీటి మొత ్తం విలువు 1లక్ష44వేల 400 ఉంటుందని అంచనా వేయడం జరిగిందన్నారు. ముద్దాయిల వద్ద కర్ణాటక మద్యాన్ని రవాణా చేయడానికి ఎటువంటి అనుమతులు లేవన్నారు. ఈమేరకు ముద్దాయిలను అరెస్టు చేసి ఆటో ,కారు,మద్యాని ్న స్వాదీనం చేసుకున్నామన్నారు. పెద్ద మొత్తంలో కర్ణాటక మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న ముఠాను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 1023 మద ్యం బాటిల్లను స్వాదీనం చేసుకున్న పట్టణ పోలీసులను ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు. ఈ సమావేశంలో పట్టణ సిఐ శ్రీనివాసరావు,ఎస్ఐ మహ్మద్‌రఫీ,రైటర్ కరిముల్లా,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కక్షసాధింపు రాజకీయాలు



రేపల్లె, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : రాష్ట్రంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రజాకంటక చర్యలకు పాలకపక్షం ఒడి కడుతుందని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు పి.నాగాంజనేయులు, రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టిముక్కల బాలాజి అన్నారు. సోమవారం రేపల్లె సర్కిల్ పోలీస్ కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ ప్రతిపక్షాలపై రాజకీయ కక్షసాధింపుతో, కేసులు, అరెస్టులతో వేధింపులకు పాల్పడుతుందని అప్రజాస్వామిక చర్యలను సిపిఐ ఎప్పుడూ నిరసిస్తూనే ఉంటుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని హడాహుడిగా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపటం రాష్ట్రంలో భయబ్రాంతులకు గురిచేసిందన్నారు. సిపిఐ వేమూరి నియోజకవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

ఫోటోనెం.02పిరేపల్లె,11పి,రైటప్ : ధర్నా చేస్తున్న టిడిపి, జనసేన నాయకులు

# పోలీసులా....అధికారపార్టీ అనుచరులా?: ప్రశ్నించిన టిడిపి, జనసేన

## చంద్రబాబు రిమాండ్‌పై భగ్గుమన్న ప్రతిపక్ష పార్టీలు

రేపల్లె, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నారని టిడిపి నాయకులు జి.వి.నాగేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షులు ఆర్?మహేష్‌లు ధ్వజమెత్తారు. సోమవారం



పట్టణంలో ప్రతిపక్ష రాష్ట్రపార్టీలు ఇచి ్చన పిలుపు మేరకు స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ సూచనలతో పట్టణంలో సోమవారంబంద్ నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు అరెస్టు, రిమాండ్ నేపథ్యంలో జరిపిన బంద్ పాక్షికంగా జరిగింది. ఆర్టీసి బస్సులు యధావిధిగా తిరిగాయి. హోటళ్లు, విద్యాసంస్థలు తెరిచే వున్నాయి. వ్యాపార సంస్థలు కొంతమంది మాత్రమే షాపులు మూసివేశారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో టిడిపి శ్రేణులు ఆందోళనకు దిగారు. పట్టణంలో ఎక్కడికక్కడ పోలీసులు వలయాలుగా ఏర్పడి బంద్‌లో పాల్గొన్నవారిని అదుపులోకి తీసుకున్నారు. టిడిపి,జనసేన కార్యకర్తల పట్ల పోలీసులు దారుణంగా ప్రవర్తించారని వారు తెలియచేశారు. రానున్న ఎన్నికల్లో వైసిపి రాక్షస పాలనకు చరమగీతం ప్రజలు పాడుతారని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జీవి నాగేశ్వరరావు, అనగాని శివ ప్రసాద్, పంతాని మురళీధర్‌రావు, ధర్మతేజ, టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# పట్టణంలో భారీచోరీ



పొన్నూరు, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త: పట్టణంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఓ బంగారు దుకాణం తాళాలు పగులకొట్టి భారీ ఎత్తున ఛోరీ చేసిన సంఘటన. అర్బన్ సిఐ ఎండికె అల్తాఫ్ హుస్సేన్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని తోటమ్మతల్లి దేవాలయం ఎదురు సందులో శ్రీ వెంకటేశ్వర జూయలర్స్ షాపు వెనుక వైపు ఉన్న తాళాలు పగులకొట్టి షాపులోని బంగారు, వెండి ఆభరణాలు, నగదు అపహరించుకెళ్ళినట్లు చెప్పారు. షాపులో ఉన్న రూ.11.50లక్షల నగదు, మూడు కిలోల వెండి, 575గ్రాముల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు చెప్పారు. ఛోరీ విలువ మొత్తం సుమారు రూ.40లక్షల వరకు ఉండవచ్చని చెప్పారు. తెనాలి డిఎస్పీ బి.జనార్ధనరావు, సిసిఎస్ డిఎస్పీ ప్రకాశరావు నేతృత్వంలో సిబ ్బంది ఛోరీ జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్ టీము ఛోరికి సంబంధించిన కొన్ని ప్రాథమిక ఆధారాలను సేకరించినట్లు చెప్పారు. త్వరలో నిందితుడిని పట్టుకొంటామని, ఛోరీ కేసును ఛేదిస్తామని సిఐ చెప్పారు. పట్టణంలోని బంగారుషాపులు, ఇతర షాపుల యజమానులు వారి షాపుల్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు అమర్చుకొన్నట్లయితే ఏదైనా ఛోరీ జరిగిన సందర్భంలో త్వరగా ఛోరీకి సంబంధించిన సంఘటనలను ఛేదించవచ్చని చెప్పారు. ఎవరికైనా పోలీసుల సహాయం అవసరమైతే తమను కలువ వచ్చని, సహాయం పొందవచ్చని సిఐ హుస్సేన్ తెలిపారు.

# బాపట్ల జిల్లా వార్త



# 'తెదేపాకు కౌంట్‌డౌన్ స్టార్ట్'



రేపల్లె, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :అవినీతి అక్రమాలతో తెలుగుదేశం పార్టీకి కౌండౌన్ ప్రారంభమైందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బోగస్ కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు నాయుడన్నారు. చంద్రబాబు పది సంవత్సరాల ముందు చూపుతో తన ఆలోచనలకు పదును పెడతారని కానీ విధిరాతకు ఎవరైనా తలవంచక తప్పదన్నారు. ఆదివారం జరిగిన పరిణామాలతో రాష్ట్ర ప్రజలకన్న స్వర్గీయ యన్టీ రామారావు ఏ లోకంలోవున్న ఎగిరి గంతులేస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. 23వ నెంబర్ చంద్రబాబుకు విడదీయరాని బంధంగా ఉందన్నారు. విధి నిర్ణయానికి ఎవరు అతీతులు కాదన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగా, మండల వైసిపి కన్వీనర్ గాదె వెంకయ్యబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ జి.ప్రశాంత్‌కుమార్, కౌన్సిలర్లు బేతపూడి కోటేశ్వరరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# తెదేపా బంద్ ప్రశాంతం: నాయకులు పోలీసుల మధ్య తోపులాట





పొన్నూరు, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు అరెస్టు పట్ల టిడిపి శ్రేణులు చంద్రబాబునాయుడికి మద్దతుగా సోమవారం రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు. పట్టణ, మండల పరిధిలో టిడిపి బంద్ ప్రశాంతంగా జరిగింది. బంద్‌ను విజయవంతం చేయాలని టిడిపి నాయకులు, బంద్‌ను విఫలం చేయాలని పోలీసులు చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. బంద్‌ను విఫలం చేయాలనే ఉద్దేశంతో పట్టణ, రూరల్ పోలీసులు టిడిపి నాయకులకు ముందస్తు నోటీసులు అందజేశారు. మరికొంత మందిని గృహ నిర్బంధం చేశారు. కొంతమందిని స్టేషన్‌లో నిర్బంధించారు. కొంత మంది నాయకులను బలవంతంగా స్టేషన్‌కు తరలించారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన మండల తెలుగుయువత అధ్యక్షుడు మొవ్వా వెంకటకృష్ణ ఇంటికి పోలీసులు వెళ్ళి ఆయన్ను బలవంతంగా స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో మామిళ్ళపల్లి గ్రామంలో మొవ్వా వెంకటకృష్ణ, పోలీసుల మధ్య తీవ్ర తోపులాట జరిగింది. రూరల్ ఎస్సై బండ్ల భార్గవ్ తమ సిబ్బందితో వెళ్ళి మొవ్వా వెంకటకృష్ణను పోలీసు వాహనంలో ఎక్కించుకొని స్టేషన్‌కు తరలించారు. అదే విధంగా మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడిబాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, పిన్నమనేని కోటేశ్వరరావు, అరె వరప్రసాద్ ఇంకా మరికొంత మంది నాయకులను రూరల్, పట్టణ స్టేషన్‌లలో బంధించారు. కొంత మంది నాయకులు పట్టణంలో తిరుగుతూ షాపులను మూయించారు. మరికొంత మంది నాయకులు బ్యాంకులు, సచివాలయాలు, ప్రభుత్వ విద్యాసంస్థలను మూయించి మద్దతు తెలపాలని కోరారు. ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలలు ముందుగానే స్వచ్ఛందంగా బంద్‌ను పాటించాయి. బస్సులు కూడా యధావిధిగా తిరిగాయి. పోలీసులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ పూర్తిస్థాయిలో బంద్‌ను విఫలం చేయలేకపోయారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించినా ప్రజలంతా బంద్‌కు సహకరించారని చెప్పారు. పట్టణంలో బంద్ ఏ విధంగా జరుగుతుందన్న విషయాన్ని, సెక్షన్ 144 అమలును జిల్లా ఎస్పీ ఆరీప్ హఫీజ్ పరిశీలించారు. ఎస్పీ వెంట తెనాలి డిఎస్పీ జనార్ధనరావు, సిఐ హుస్సేన్ ఉండి బంద్ సందర్భంగా తీసుకొన్న చర్యలను ఎస్పీకి వివరించారు.

# అన్ని ఆధారాలతోనే చంద్రబాబు అరెస్టు: కిలారి

పొన్నూరు, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త: స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో అన్నీ ఆధారాలతోనే మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడుని అరెస్టు చేయడం జరిగిందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబునాయుడు ప్రమేయంలేదని,




ఆ పార్టీ నాయకులు ఎక్కడా చెప్పడం లేదని, అక్రమంగా అరెస్టు చేశారని, ఇది ప్రభుత్వ కుట్రలో భాగమనే చెప్పడాన్ని చూస్తే స్కాంలో ప్రధాన సూత్రధారి, పాత్రధారి చంద్రబాబునాయుడేనని అర్థమవుతుందన్నారు. ఒక అబద్దాన్ని పదే పదే చెప్పి నిజం చేయాలని చూస్తూ ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇస్తున్నారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో రూ.279కోట్లు పక్కాగా అవినీతి జరిగిందని సిఐడి అధికారులు తేల్చబట్టే కోర్టు కూడా విశ్వసించి రిమాండ్ విధించిందన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో స్కాములకు పాల్పడ్డారని, అప్పట్లో చంద్రబాబునాయుడు 27కేసుల్లో స్టేలు తెచ్చుకొన్నారన్నారు. వ్యవస్థలను, సంస్థలను ఏ విధంగా మేనేజ్ చేయాలో తెలిసిన వ్యక్తి చంద్రబాబునాయుడన్నారు. స్కిల్ స్కామే కాకుండా ఓటుకు నోటు కేసు, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు ఎలైన్‌మెంట్ తదితరాలపై కూడా విచారణ చేస్తే అతి పెద్ద అవినీతి అనకొండ చంద్రబాబే అవుతారన్నారు. వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అంబటి రాఘవయ్య, బీసి నాయకులు కొల్లేరు శ్రీనివాసరావు, నాయకులు అంబటి వెంకటేశ్వరరావు, పెరికల కృష్ణమోహన్, బొద్దులూరి రంగారావు, గేరా కుమారి, మండ్రు అనిత, దేవరకొండ గోపి, ప్రగడ బాలాజి తదితరులున్నారు.

# ఆర్టీసీ రహీం సాహెబ్‌కు సత్కారం



పొన్నూరు, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త: పొన్నూరు ఆర్టీసి డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ రహీం సాహెబ్‌ను ముస్లీం రచయితల సంఘం ఘనంగా సత్కరించింది. పల్నాడు జిల్లా వినుకొండకు చెందిన కవి కరిముల్లా నూతన ప్రక్రియ అబాబీలు పుస్తకావిష్కరణ సభలో రహీం సాహెబ్‌ను సత్కరించారు. కవి గర్తపురి కలం నుంచి జాలువారిన తెలుగు అక్షర ఛెళ్ అబాబీలు పుస్తకావిష్కరణ సభలో రహీం సాహెబ్ తనదైన శైలిలో ప్రసంగించి సభికుల మెప్పు పొందారు. ఈ సందర్భంగా రహీంసాహెబ్‌ను కరీముల్లా, ప్రముఖ కవి దివికుమార్, అబ్దుల్ హకీమ్, గుల్‌ఫాం ఖాదర్ బాషా,సుబాని అభినందించారు.

# యానాదుల రాజకీయభేరి విజయవంతం పట్ల హర్షం



పొన్నూరు, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త: రాష్ట్ర యానాదుల సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన జరిగిన యానాదుల రాజకీయ భేరి బహిరంగ సభ విజయవంతం కావడం పట్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి యందేటి వెంకట సుబ్బయ్య హర్షం వ్యక్తం చేశారు. గుంటూరులోని కాసు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరిగిన రాజకీయ భేరి సభకు రాష్ట్రంలోని నలు మూలలు, అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున యానాదుల సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు తరలి వచ్చారన్నారు. ఇ రాష్ట్రంలో సుమారు 70 నుంచి 80 అసెంబ్లీ స్థానాల్లో ఏ పార్టీ అయినా గెలిచేందుకు తమ సామాజిక వర్గానికి చెందిన ఓట్లే కీలకంగా మారాయన్నారు. పెద్ద ఎత్తున రాజకీయభేరి సభకు తరలి వచ్చిన ప్రతి ఒక్కరికి యందేటి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తాం



బాపట్ల సెప్టెంబర్ 11,ప్రభాతవార్త : రా ష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజల ప్రాదమిక హాక్కులను కాలరాస్తుందని చట్ట బద్దమైన పాలన లేకుండా రాజకీయ కక్షలకు పాల్పడుతుందని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కేసును ప్రజా క్షేత్రంలోనే పోరటం చేస్తామని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ మాజి ముఖ్యమంత్రి ప్రతిపక్షనేత అని చూడకుండా చంద్రబాబు నాయుడు పట్ల వ్యవహరించిన తీరు దారుణమన్నారు. విచారణ పేరుతో మానసిక వత్తిడికి గురి చేసి 24 గంటలుదాటిన తరువాత చంద్రబాబును కోర్టుకు తీసుకువచ్చారన్నారు. చట్ట బద్దత లేని ఇతర అధికారులు విచారణలో పాల్గొన్నారన్నారు. క్యాబినెట్ తీర్మాణంతో అసెంబ్లీ అమోదంలో చేసిన బడ్జెట్ ఖర్జుల పై క్రిమనల్ కేసులు వేదయం చట ్ట విరుద్దమన్నారు. ప్రజలు అభిమానిస్తున్న చంద్రబాబు నాయుడుని జైలులో పెట్టాలనే ఉద్ధేశ్యంతోనే ఈ చర ్యలకు పాల్పడ్డారన్నారు. అవినీతికి మారు పేరైన జగన్ మిగతావారిని కూడా చూపించాలని తహతహలాడుతున్నారన్నారు. వ్యవస్థలను అడ్డుపెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రభుత్వ అధికారులను ప్రత్యర్ధి పార్టీలను అనిచి వేయడానికి ఉపయోగిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ఈ కక్షపూరిత కేసుల పై న్యాయ పరంగా ప్రజా క్షేత్రంలో పోరాటం చేస్తుందన్నారు. అధికారం శాశ్వతం కాదని రేపు ప్రజా బలంతో అదికారంలోకి వచ్చేది తెలుగుదేశం పార్టీనేనని దీనికి కచ్చింతంగా బదులు చెబుతామన్నారు.

# ఘనంగా అటవీ అమర వీరుల సంస్మరణ సభ



బాపట్లరూరల్ ,సెప్టెంబర్ 11,ప్రభాతవార్త : విది నిర్వహనలో అసువులు బాసిన అటవీశాఖఅమర వీరులను స్మరించుకోవడం అభినందనీయమని అటవీ జిలా ్ల అడ్మిన్‌శాఖ అ ధికారి తెలిపారు. అటవీశాఖలో జాతీయ అటవీ అమర వీరుల సంస్మరణ దినోత్సం సందర్భంగా సోమవారం అశువులు బాసిన అమర వీరులకు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా నందు విధి నిర్వహాణలో ప్రాణాలు అర్పించిన అబ్దుల్ గఫూర్,డి.లాజర్‌కు,బాజీషాహిద్ కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేయడం జరిగిందన్నారు. విధి నిర్వహాణలో ప్రాణాలు అర్పి ంచిన సిబ్బ ందికి తమ పూర్తి సహాయ సహాకారాలు అందిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో చీరాల,రేపల్లె పారెస్టు రెంజ్ అధికారులు, జబీ,సిబ్బ ంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టు దారుణం



బాపట్ల, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయఅద్యక్షుల, మాజీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం సర్ప ంచ్ మాడా సుబ్రమణ్యం అన్నారు. నల్లమోతువారిపాలెంలోని ఆయన పామ్ హౌస్‌లో సోమవారం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కు నిరసనగా అమరణ నీరాహార దీక్ష కార్యక్రమాన్ని చెపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించెందుకు స్కిల్ డెవలప్‌మెంట్ ను ఏర్పాటు చేసిన చంద్రబాబు పై అక్రమంగా కేసులు బనాయించి అరెస్టు చేశారన్నారు. ఈ ప్రభుత్వానికి బుద్ది చెప్పడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. అనంతరం దీక్ష చేస్తున్న మాడా సుబ్రమణ్యాన్ని అనుమతులు లేవంటూ కర్లపాలెం ఎస్ఐ శివయ్య బలవంతంగా పోలీసు స్టేషన్‌కు తరలించారు.

# 'జగన్ దుర్మార్గపు పాలన పరాకాష్టకు చేరింది

## ఆగ్రహించిన జనసేన, టిడిపి నాయకులు



తెనాలి, సెప్టెంబర్ 11, ప్రభాత వార్త : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఉద్దేశ పూర్వకంగా కక్ష గట్టి బూటకపు కేసులో ఇరికించి రాజ్యాంగంలోని కొన్ని వ్యవస్థలను తన కనుసన్నల్లోకి తెచ్చుకుని బెదిరింపు దోరణితో ప్రతిపక్షాలపై దాడులకు పాల్పడుతున్నారని అక్రమ అరెస్టులు, అక్రమ కేసులు గల్లీ నుంచి అమరావతి వరకు అదే పరిస్థితి కొనసాగుతుందని జనసేన, టిడిపి నాయకులు చంద్రబాబు అరెస్టుకు తమ తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. సోమవారం చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన నేపధ్యంలో పట్టణంలో టిడిపి, జనసేన పార్టీలు బంద్‌ను జయప్రదం చేసే కార్యాచరణకు సన్నద్దమయ్యాయి. ఓ వైపు ప్రభుత్వం 144సెక్షన్ అమలులో ఉందని, సభలు, సమావేశాలు, బంద్‌లు ఎటువంటి చేయరాదని ప్రజలు గుమ్మి గూడరాదని, మైకు ప్రచారంతో పట్టణంలో ఊదరకొడుతుంటే మరో వైపు జనసేన, టిడిపి నాయకులు గ్రూపులుగా విడిపోయి పలు చోట్ల తమ నిరసనను వ్యక్తం చేశారు. వీరిని వెంబడిస్తూ పోలీసు అధికారులు తమ విధులను నిర్వహించే క్రమంలో నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా ఆదివారం అర్ధరాత్రి నుంచి బారీ వర్షం ఏకదాటిగా కురవడంతో ఒక్కింత బంద్‌కు వర్షం కూడా సహకరించిందనే చెప్పాలి. ఇదిలా ఉండగా పోలీసు యంత్రాంగం బంద్‌లో పాల్గొన్న టిడిపి శ్రేణులను వెంబడించి వారిని బస్సుల్లో ఎక్కించి కొల్లిపర పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జనసేన నాయకులు మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు టిడిపి చేపట్టిన బంద్‌కు తమ పూర్తి సహకారాన్ని అందించామని చంద్రబాబు నాయుడు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం, జనసేన ఉమ్మడిగానే ఉద్యమాలకు వెళతాయని అన్నారు. ° జనసేన, టిడిపి ప్రధాన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగలకుదురులో కొవ్వొత్తులతో ర్యాలీ




తెనాలి, సెప్టెంబర్ 11, ప్రభాత వార్త : జగన్‌రెడ్డి తీరు పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుతో అది తీవ్రస్థాయికి చేరడం తథ్యమని గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఎటువంటి ఆధారాలు లేని కేసులో నేరస్తుడిగా ముద్రవేసి జైలుకు పంపడాన్ని నిరశిస్తూ సోమవారం మండలంలోని అంగలకుదురు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ వద్ద బారీ ఎత్తున మహిళలు గ్రామ తెలుగుదేశం నాయకులు కొవ్వత్తుల ప్రదర్శనను నిర్వహించారు. బుర్రిపాలెంలో చంద్రబాబు అరెస్టును నిరశిస్తూ పెద్ద ఎత్తున కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు.

# ఘనంగా పోషకాహార మాసోత్సవాలు


కొల్లూరు, సెప్టెంబర్ 11, ప్రభాత వార్త : మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో ఈనెల 30వ తేది వరకు పోషకాహార మాసోత్సవాలు జరుగుతాయని కొల్లూరు సెక్టారు సూపర్‌వైజర్ విజయలక్ష్మి తెలిపారు. సోమవారం రావికంపాడు గ్రామంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలలో జరిగిన కార్యక్రమంలో గర్భవుతలు, బాలింతలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. ఎఎన్ఎం లక్ష్మి, ఆశాలు కె.మరియమ్మ, స్వప్న, సుబ్బమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, కె.శ్రీలత, టి.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీత సురేష్‌కు అభినందన




కొల్లూరు, సెప్టెంబర్ 11, ప్రభాత వార్త : వేమూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల ప్రజల సమస్యలను గుర్తించి వారికి అండగా నిలిచిన సురేష్‌కు స్టార్ గోల్డెన్ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉంది అని గ్రేస్ ఫౌండేషన్ అధినేత ఖైతేపల్లి షాలెంరాజు అన్నారు. ఆదివారం భట్టిప్రోలు పద్మశాలి కళ్యాణ మండపంలో జరిగిన అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలన్ని దిగ్విజయంగా ముందుకు వెళ్ళేందుకు యన్నం సురేష్ కృషి మరువలేనిదని అన్నారు. న్యాయవాది దోవా రమేష్, రాంజీ పచ్చిగళ్ళ అనిల్, కూచిపూడి సీతయ్య, కూచిపూడి సురేష్, కంభం సురేష్, కంచర్ల నాని, పొలిమట్ల చిరంజీవి, తాడికొండ సుబ్రహ్మణ్యం, కనపర్తి వినోద్, మాతంగి రాంబాబు, దోవ మంగేశ్వరరావు, పలువురు ఎస్సీ నాయకులు, పలు గ్రామాల సంఘ పెద్దలు ,మహిళలు పాల్గొన్నారు.

# టిడిపి, జనసేన ఆధ్వర్యంలో బంద్ సంపూర్ణం



కొల్లూరు, సెప్టెంబర్ 11, ప్రభాత వార్త : వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండలంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం, జనసేన పార్టీలు కలసి సోమవారం తలపెట్టిన బంద్ సంపూర్ణం. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ బంద్‌కు పిలుపునిచ్చిన నేపధ్యంలో పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు ఆదేశాల మేరక కొల్లూరు మండల కేంద్రం నందు టిడిపి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై మిత్రపక్షాలైన జనసేన పార్టీ శ్రేణులతో కలసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిపై నినాదాలు చేశారు. సెంటర్లోని అన్ని వ్యాపార సంస్థలను బ్యాంకులను స్కూల్స్ ను స్వచ్ఛందంగా మూసివేయాలని చెప్పగా అందుకు అందరూ సహకరించి బంద్ పాటించారు.మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, జనసేన అధ్యక్షులు బొందలపాటి చలమయ్య నాయకులను కొల్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాసారనేని మోహన్, మున్నంగి విజయ్‌కుమార్, యడ్ల శ్రీనివాస్, శొంఠి సత్యనారాయణ, యార్లగడ్డ శ్రీనివాసరావు, సామా నాగమల్లేశ్వరరావు, సింహాద్రి వెంకట సుబ్బారావు, దివి సీతారామయ్య, కొల్లి వెంకట పూర్ణచంద్రరావు, గొరికిపూటి ప్రసాద్, సూర్యదేవర రాఘవేంద్రరావు, నల్లూరి సురేష్, ఎం.సాయికుమార్, ఈమని మణికంఠ, తదితర తెలుగుదేశం, జనసేన పార్టీ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# ఆగస్టు 15న పుష్ప2 ...

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా జీనియస్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం పుష్ప దిరైజ్..ఎంతటి సంచలన విజయం సాధించిందోతెలిసిందే.. 2021 బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. అల్లు అర్జున్‌కెరీర్‌లోనేఅతిపెదనద హిట్‌గా నిలిచింది.. తనకు జాతీయ అవార్డు తెచ్చిపెట్టింది కూడ. దీనికి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న పుష్ప2 ద రూల్ చిత్రంపై భారీ అంచనాలుఏర్పడ్డాయి... ఈచిత్రం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. యూనిట్ సోమవారం గుడ్ న్యూస్ చెప్పింది.. పుష్ప2 చిత్రం 2024 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు.. వరల్డ్‌వైడ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే వేర్ ఇన్ పుష్ప వీడియో సినిమాపై అంచనాలు పెంచేసింది.




## నందమూరి కళ్యాణ్‌రామ్ 'డెవిల్' లో 'నైషధ'గా సంయుక్త

టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగానటిస్తున్న తాజా చిత్రం డెవిల్.. ఈ మూవీలో ఆయనకు జోడీగా సంయుక్తనటిస్తోంది.. సోమవారం ఆమెపుట్టిన రోజు సందర్భంగా ఆమె పోషించిన పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు.. కొబ్బరికాయ, పువ్వులు అన్నింటినీ తీసుకుని గుడిలో పూజకు వెళుతున్న అమ్మాయిగా మంచి లుక్‌లో ఆకట్టుకుంటోంఇ.. పాన్ ఈచిత్రం తెలుగు, కన్నడ, తమిళ, హిందీ, భాషల్లో విడుదలకానుంది.దేవాన్ష్ నామా సమర్పకుడిగా ఉన్నారు. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక,నిర్మాతగా ఈసినిమాను రూపొందిస్తున్నారు

# శ్రీలంక షెడ్యూల్ స్టార్ట్

విక్టరీ వెంకటేష్ 75వ చిత్రం సైంధవ్ నిర్మాణం పనులు జరుగుతున్నాయి.. హిట్ వర్స్ ఫేమ్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకట్ బోయనపల్లి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈచిత్రం కీలక షూటింగ్ షెడ్యూల్‌ను శ్రీలంకలో ప్రారంభించారు. ఇందులో టీమ్‌ముఖ్యమైన టాకీ భాగాన్ని ఇంటెన్స్ యాక్షన్ బ్లాక్‌లతో పాటు ఒక



పాట కోసం కొన్ని మాంటేజ్‌లును చిత్రీకరిస్తున్నారు. వెంకటేష్‌తో పాటు సినిమాలోని నటీనటులు షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ప్రమోషన్స్ లోభాగంగా వెంకటేష్,నవాజుద్దీన్ సిద్ధిఖీ , ఆర్య, శ్రద్ధా శ్రీనాధ్, రుహాని శర్మ, ఆండ్రియా , సారా, జయప్రకాష్ క్యారెక్టర్ పోస్టర్లను గతంలోనే విడుదల చేశారు.. ఈసినిమా కథ పూర్తిగా 8 పాత్రల చుట్టూనే తిరుగుతుంటుంది.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. పాన్ఇండియా మూవీ సైంధవ్అన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న విడుదల కానుంది.

# పాలిక్ దర్శకత్వంలో పీరియాడిక్ చిత్రం

టాలెంటెడ్ దర్శకుడు పాలిక్ ..తాజాగా తన దర్శకత్వంలో బిఎస్ఆర్‌కె క్రియేషన్స్, రావుల రమేష్ క్రియేషన్స్ , పాలిక్ స్టూడియోస్ సంయుక్తంగా ప్రొడక్షన్ నెం2 చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బోగి సుధాకర్, రావుల రమేష్ నిర్మాతలు. ఈచిత్రం సోమవారం ఫిలింనగర్‌లో దైవసన్నిధానంలో పూజా



కార్యక్రమాలతో ప్రారంభమైంది.. ముఖ్యఅతిథులుగా నిర్మాత దామోదర్‌ప్రసాద్ తొలిసన్నివేశానికి క్లాప్ ఇచ్చారు.. తెలుగు ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. తుమ్మలపల్లి రామసత్యనారాయణ స్క్రిప్టును అందించారు.. గూడ రామకృష్ణ గౌరవ దర్శకత్వం వహించారు.. నిర్మాత మాట్లాడుతూ, అక్టోబర్ నెలలో రిలీజ్ చేయటానికి ప్లాన్ చేస్తున్నామని తెలిపారు.. మంచి పీరియాడికల్ మూవీ అన్నారు.. మిత్రుడు సుధాకర్‌గారితో కలిసి నిర్మిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో మరో నిర్మాత భోగి సుధాకర్, తోటపల్లి సాయినాథ్, సినిమాటోగ్రాఫర్ వెంకట్, గబ్బర్‌సింగ్ బ్యాచ్, హీరోయిన్ అనుశ్రీ మాట్లాడారు.

# 'చాంగురే బంగారు రాజా' ను ఎంజాయ్ చేస్తారు

మాస్ మహారాజా రవితేజ ప్రొడక్షన్ బ్యానర్ ఆర్‌టి టీమ్ వర్క్స మరో కాన్సెప్ట్ బేస్డ్ చిత్రం చాంగురే బంగారు రాజాతో రాబోతోంది.. సతీష్ వర్మ దర్శకత్వంవహిస్తున్నారు.. ఫ్రైమ్ బై ఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి రవితేజ నిర్మిస్తున్నారు. రత్నం హీరోగా నటిస్తున్నారు.. గోల్డీ నిస్సీ హీరోయిన్‌గా నటిస్తోంది. రవిబాబు, సత్య ప్రధాన తారాగణం.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. సెప్టెంబర్ 15న విడుదల చేస్తున్నారు. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. రవితేజ మాట్లాడుతూ, టైటిల్ బాగా నచ్చింద న్నారు.. సతీష్ కథ చెప్పగానే పాత వంశీగారు గుర్తుకొచ్చారం న్నారు. కార్యక్రమంలో హరీష్ శంకర్, శ్రీవిష్ణు,కార్తీక్ రత్నం, వివేక్ కూచిబొట్ల,అనుదీప్, ఎస్కేయన్, సందీప్‌రాజ్, శరత్ మరార్, వెంకటేష్ మహా, సినిమా దర్శకుడు సతీష్‌వర్మ, గోల్డీ నిస్సీ తదితరులుమాట్లాడారు.



# సూపర్‌స్టార్‌చే 'జిగర్ తండా డబుల్ ఎక్స్' టీజర్

దర్శక, నిర్మాత కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో స్టోన్ బెంచ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై కార్తికేయన్ నిర్మించిన చిత్రం జిగర్ తండా డబుల్ ఎక్స్. రాఘవ లారెన్స్,సూర్య ఎస్‌జె ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు..సోమవారం ఈసినిమా టీజర్‌ను సూపర్‌స్టార్ మహేష్‌బాబు విడుదల చేశారు.





తెలుగు టీజర్‌ను మహేష్ విడుదల చేయగా, తమిళ టీజర్‌ను ధనుష్, కన్నడ టీజర్‌ను రక్షిత్‌శెట్టి, మలయాళ టీజర్‌ను దుల్కర్‌సల్మాన్ విడుదల చేశారు. చిత్రీకరణ పూర్తిచేసుకుంది.. దీపావళికి ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది..నిర్మాత మాట్లాడుతూ, భారీఎత్తున నిర్మించామన్నారు.. దీపావళికి విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ తదితరులు మాట్లాడారు.

# పెదకాపు-1 విజయం సాధించాలి: వివి వినాయక్

శ్రీకాంత్ అడ్డాల తన తాజా చిత్రం పెదకాపు 1 ప్రధాన పాత్రలో విరాట్ కర్ణ ప్రధానపాత్రలో నటిస్తున్నారు.. సాధారణయూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌కాదని తెలిపారు. న్యూఏజ్ పొలిటికల్ స్టోరీ



అన్నారు. ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ , నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ ట్రైలర్ లాంచ్ చేశారు. మైత్రీ మూవీ మేకర్స్ రవిశంకర్, మైత్రీ డిస్ట్రిబ్యూటర్ శశిధర్‌రెడ్డి అతిథులుగా పాల్గొన్నారు.

# అందరికీ నచ్చేలా ఉంటుంది:

విశాల్ హీరోగా, రీతూవర్మ హీరోయిన్‌గా నటించినచిత్రం మార్క్ అంటోనీ.. పాన్ఇండియా మూవీగా రూపొందుతోంది.. మినీస్టూడియో బ్యానర్‌పై అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో వినోద్‌కుమార్ నిర్మించారు.. ఈచిత్రంలోమరో పాపులర్ నటుడు ఎస్‌జె సూర్య కీరోల్‌లో నటిస్తున్నారు.. విశాల్ తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయంచేస్తున్నారు.. తెలుగు నటుడు సునీల్, తమిళ దర్శకుడు సెల్వ



రాఘవన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. సెప్టెంబర్ 15న రిలీజ్‌కాబోతోంది.. ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. నితిన్ మాట్లాడూత, టీజర్ బాగుందన్నారు. సినిమా కచ్చితంగా హిట్ అవుతుందన్నారు.. అధిక్ అద్భుతంగా తీశారన్నారు. సూర్యగారు నటుడిగా, దర్శకుడు నాకు చాలా ఇష్టం అన్నారు ఆయన నటించిన సినిమాలన్నీ హిట్ అవ్వాలని అనుకుంటానని అన్నారు... ఈ మూవీతో ఆయన మరో స్థాయికి వెళ్లాలన్నారు. సెప్టెంబర్ 15న రాబతోందని అన్నారు. కార్యక్రమంలో హీరో విశాల్, అధిక్ రవిచంద్రన్, సునీల్, ఎస్‌జెసూర్య, బెక్కెం వేణుగోపాల్ మాట్లాడారు.

# 'మంత్ ఆఫ్ మధు'లో నిజాన్ని నిర్భయంగా చెప్పాం

డిఫరెంట్ చిత్రాలతో బిజీగా ఉన్న నవీన్ చంద్ర, మంచి సినిమాల ఎంపికలో పేరొందిన స్వాతిరెడ్డి, మంత్ ఆఫ్ మధులో కలిసి నటిస్తున్నారు.. భానుమతి అండ్ రామకృష్ణ చిత్రాన్ని అందించిన దర్శకుడు శ్రీకాంత్ నాగోతి ఈచిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. యశ్వంత్ ములుకుట్ల క్రిషప్రొడక్షన్స్ హ్యాండ్ పెక్ట్‌స్టోరీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.. సుమంత్ దామ సహనిర్మాత.. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా ఉంటుందన్నారు..నవీన్‌చంద్ర, స్వాతిల ఇంటెన్స్ పెర్ఫామెన్స్ హైలెట్‌గా ఉంటుందన్నారు. టీజర్, సాంగ్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు.. కాగా విడుదల తేదీని మేకర్స్ విడుదలచేశారు.. అక్టోబర్ 6న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుందని తెలిపారు.. స్వాతిరెడ్డి మాట్లాడుతూ, మాకు తెలిసిన నిజాన్ని నిర్భయంగా ఈచిత్రంలోచెప్పామని అందరినీ నచ్చుతుందన్నారు. దర్శకుడే ఈ కథను రాశారన్నారు..ఇదిఫిమేల్ సెంట్రిక్ సినిమా కాదని, అలాగే



బాధ పడేసినిమా కూడ కాదన్నారు. ధైర్యం ఇచ్చే సినిమా అన్నారు అక్టోబర్ 6న ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు శ్రీకాంత్ నాగోని, యశ్వంత్ మాట్లాడారు్చ



మిస్‌శెట్టి-మిస్టర్ పోలిశెట్టి సక్సెస్‌మీట్ మేకర్స్

# భారత్‌లో చొరబడేందుకు 200 మంది ఉగ్రవాదులు

## ఉత్తరకమాండ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది



**లేహ్(లడక్), సెప్టెంబరు 11:** సరిహద్దుల్లో ఎలాంటి సంక్లిష్టపరిస్థితులనైనా ఎదుర్కొనడానికి సైన్యం సిద్ధంగా ఉందని ఉత్తరకమాండ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది వ్యాఖ్యానించారు. జమ్ము విజిటలో నిర్వహించిన నార్త్ టెక్నో సింపోజియం 2023లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్వివేది మాట్లాడుతూ పాకిస్థాన్, చైనా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు ఏస్థాయిలో తలెత్తినా ఎదుర్కొనడానికి మనసైన్యం సపిద్ధంగా ఉందన్నారు. అక్రమంగా చొరబాటుకు యత్నిస్తున్న ఉగ్రమూకలను సమర్థవంతంగా తిప్పికొడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం లడక్‌లో సాధారణపరిస్థితి కొనసాగుతోందని అంతా సక్రమంగానే ఉందన్నారు. ఉత్తరకమాండ్ ఛీఫ్‌గా దేశ రక్షణ బాధ్యతలునిర్వహిస్తున్న తాను ఏ ఒక్కరినీ అక్రమంగా భారత్‌లోకి అడుగుపెట్టనివ్వ ప్రసక్తేలేదన్నారు. రాష్ట్రీయ రైఫిల్ దళాలు ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నాయన్నారు. భారత్‌లో చొరబాటుకోసం పాక్‌వైపునుంచి 200 మంది ఉగ్రవాదులు వేచిచూస్తున్నారని ద్వివేది ఆరోపించారు. భారత భద్రతా దళాల అప్రమత్తత కారణంగా వారి ఆటలు సాగడంలేదన్నారు. గత 9 నెలల్లో 46 మంది ఉగ్రవాదులను హతమార్చామన్నారు. వీరిలో 37 మంది విదేశీయులుకాగా, తొమ్మిది మంది స్థానికులని గుర్తించామన్నారు. ఆర్థికసంక్షోభం, ఇతర సమస్యలతో సతమతం అవుతున్న పాక్ భారత్‌లో శాంతికి విఘాతం కలిగించేందుకు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. సరిహద్దుల్లోని రాజౌరి, పూంఛ్ జిల్లాల్లో ఉగ్రవాదాన్ని ఎగదోస్తోందని ఆయన ధ్వజమెత్తారు. విద్రోహశక్తులు డ్రోన్ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు కౌంటర్‌డ్రోన్ టెక్నాలజీతో ఆ కుట్రలను చెక్‌పెడుతున్నామని వివరించారు. మరోవైపు లడక్ లెఫ్టినెంట్ గవర్నర్ బిడి మిశ్రా మాట్లాడుతూ భారత భూమిలో ఒక్కఅంగుళం కూడా చైనా ఆక్రమించలేదనే అంశం వాస్తవమన్నారు. కాంగ్రెస్‌నేత రాహుల్ గాంధీ లడక్‌లో తొమ్మిదిరోజులు పర్యటించారు. లడక్‌లో చైనా ఆక్రమణలు కొనసాగుతున్నా ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉందని ఆరోపించారు. ఈనేపథ్యంలో ఎల్జీ చేసిన వ్యాఖ్యలుప్రాధాన్యతను సంతరించుకున్నాయి. రాహుల్ వ్యాఖ్యలపై తాను మాట్లాడటంలేదని చెప్పిన మిశ్రా క్షేత్రస్థాయి పరిస్థితులను చూసిన తర్వాతనే ఈ వ్యాఖ్యలు చేసానన్నారు.

## మేం పెట్టిన పేరు చిరాకు పుట్టిస్తోందేమో? కేంద్రానికి రాహుల్ కౌంటర్



**పారిస్, సెప్టెంబరు 11:** కేంద్రం 'ఇండియా' పేరును మారుస్తుందంటూ వస్తున్న ఊహాగానాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రతిపక్షాల కూటమికి ఇండియా' పేరు పెట్టడం వల్ల ప్రభుత్వం చిరాకుపడి ఉండొచ్చని వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఐరోపా పర్యటనలో ఉన్న ఆయన ఫ్రాన్స్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. రాజ్యాంగం రెండు పేర్లను వాడు తోంది. అందులో ఇండియా, భారత్ అని ఉంటుంది. ఈ పేర్ల విషయంలో ఎలాంటి సమస్యా లేదు. ఆ రెండు పేర్లు ఆమోదయోగ్యమైనవి. అయితే మా కూటమికి ఇండియా పేరు పెట్టి, మేం ప్రభుత్వాన్ని చిరాకు గురిచేసి ఉండొచ్చు. అదే పేరు మార్చాలనే వారి నిర్ణయానికి దారి తీసి ఉండొచ్చు' అంటూ రాహుల్ విరుచుకుపడ్డారు. శని, ఆదివారాలు భారత్ జి20 శిఖరాగ్ర సదస్సుకు అధ్యక్షత వహించింది. దానితో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. అతిథులకు పంపిన ఆహ్వానంపై ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అని బదులుగా ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని ముద్రించడంతో ఈ పేరు మార్పు అంశంపై చర్చ మొదలైంది. అలాగే జి20 సదస్సులోనూ కేంద్రం భారత్‌పేరునే ఉపయోగించింది. ఈ సమావేశంలో మోదీ కూర్చున్న స్థానం వద్ద నేమ్ ఫలకంపై మన దేశం పేరును భారత్‌గానే పేర్కొన్నారు. అంతేకాకుండా సదస్సును ప్రారంభిస్తూ, ప్రధాని మోదీ కూడా భారత్ మీకు స్వాగతం పలుకు తోంది అని వ్యాఖ్యానించారు.

# ఇప్పుడు రాహుల్, ఉద్ధవ్ నోరు మెదపరేం! కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** సనాతన ధర్మాన్ని అవమానించిన సమయంలో కాంగ్రెస్, శివసేన (యుబిటి) అగ్రనేతలు మౌనం వహించడాన్ని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తప్పుపట్టారు. ఉపనిషత్తులు, భగవద్గీత చదివినట్లు రాహుల్ గాంధీ ఇటీవల ప్రకటించడంతో పాటు ఇతర అంశాలపై కొందరు విలేకర్లు మంత్రి స్పందన కోరారు. దీనిపై అనురాగ్ మాట్లాడుతూ' సనాతన ధర్మానికి జరిగిన అవమానంపై ప్రతిపక్షాలు మౌనాన్ని వీడాలి. వారు కేవలం సనాతన ధర్మాన్ని అవమానించడానికే పరిమితం అవుతున్నారు. తాజాగా జరిగిన వరుస ఘటనలు కూడా ఈ విషయాన్ని చెబుతున్నాయి. ఇక శివసేన వ్యవస్థాపకులు ఇప్పుడు ఉంటే ఎలా ఆలోచించేవరో చెప్పలేను కానీ, ప్రస్తుతం ఉద్ధవ్ మాత్రం కేవలం అధికార దాహంతో వ్యవహరిస్తున్నారు. సనాతన ధర్మానికి అవమానం జరిగినప్పుడు రాహుల్, ఉద్ధవ్ ఒక్క మాట కూడా మాట్లాడేలేదు' అని కేంద్ర మంత్రి విమర్శించారు. భారత్-ఇండియా వివాదంలో రాహుల్ గాంధీ అబద్ధాలు చెప్పి ప్రజల్లో భయాలను, గందరగోళాన్ని పెంచుతున్నారని ఆరోపించారు. అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవం సందర్భంగా గోద్రా వంటి ఘటనలు చోటు చేసుకుంటాయని శివసేన అధినేత ఉద్ధవ్‌ఠాక్రే వ్యాఖ్యానించడాన్ని కూడా అనురాగ్ తప్పు పట్టారు. అధికారదాహంతోనే ఆయన మాట్లాడు తున్నారన్నారు. ఇక శనివారం రాహుల్ గాంధీ పారిస్‌లో ఓ యూనివర్సిటీలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డారు. ఈ సందర్భంగా హిందుత్వ జాతీయవాదులపై అడిగిన ఓ ప్రశ్నకుసమాధానం ఇస్తూ,' నేను భగవద్గీత సహా చాలా ఉపనిషత్తులు చదివాను. వాటిల్లో ఎక్కడా బిజెపి చెబుతున్న హిందుత్వంలేదు. ప్రజలను భయ భ్రాంతులను చేయాలని, తన కన్నా బలహీనులకు కీడు చేయాలని ఏ హిందూ గ్రంథం చెప్పలేదు. వారు హిం దూ జాతీయ వాదులుకాదు. హిందూయిజంతో వారికి ఎలాంటి సంబంధంలేదు. ఎంతటి మూల్యమైనా చెల్లించి అధికారం చేజిక్కించుకోవడానికి వారు ఇక్కడ ఉన్నారు. అందుకోసం ఎంతకైనా తెగిస్తారు' అని రాహుల్ తెలిపారు.

# బిజెపి ఓ 'విష సర్పం'

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన డిఎంకె నేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ మరోసారి తన నోటికి పని చెప్పారు. ఈ సారి ఆయన బిజెపిను విషసర్పంతో పోల్చారు. తమిళనాడులోని నైవేలీలో డిఎంకె ఎమ్మెల్యే సభా రాజేంద్రన్ ఇంట జరిగిన ఓ వివాహ వేడుకలో పాల్గొన్న సమయంలో ఈ వ్యాఖ్యలుచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిపక్ష అన్నాడిఎంకే పాములకు ఆశ్రయమిచ్చే పార్టీగా మారిందని అభివర్ణించారు. ఇటీవల డిఎంకె నేత మాజీ కేంద్రమంత్రి ఎ.రాజా మాట్లాడుతూ ప్రధాని మోడీని పాముగా అభివర్ణించారు. ఈ నేపథ్యంలో ఉదయనిధి వ్యాఖ్యలు చేయడం విశేసం. 'విష సర్పం మీ ఇంట్లోకి వస్తే, దానిని తీసి బయట పడేస్తే కుదరదు. అది మీ ఇంటి చుట్టుచక్కల చెత్తలో దాక్కొంటుంది. ఆ చెత్తను తీసేసే వరకూ అది మీ ఇంట్లోకి వస్తూనే ఉంటుంది. ఈ సన్నివేశంతో ప్రస్తుత పరిస్థితి పోలిస్తే,



### మరోసారి ఉదయనిధి వివాదాస్పద వ్యాఖ్యలు

తమిళనాడు మన ఇల్లు. బిజెపి ఓ విష సర్పం. అన్నా డిఎంకె మన ఇంటి వద్ద ఉన్న చెత్తలాంటిది. మనం చెత్తను తీసే వరకు విష సర్పం దూరం కాదు. బిజెపి నుంచి విముక్తి పొం దాలంటే, అన్నా డిఎంకెను తొలగించాలి' అని ఉదయ నిధి వ్యాఖ్యానిం చారు. ఇటీవల ' తమిళ నాడు ప్రొగ్రెసివ్ రైటర్స్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్' నిర్వహించిన' సనాతన నిర్మూలన' అనే సదస్సులో ఉదయనిధి మాట్లాడుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. సనాతన ధర్మం అనేది సామాజిక న్యాయానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. సనాతనాన్ని కేవలం వ్యతిరేకించడమే కాదని, పూర్తిగా తొలగించాలని వ్యాఖ్యానించారు. ఇది రాజకీయ దుమారానికి దారితీసింది.

# రవాణా బంద్‌తో బిఎంటిసి బస్సులో కుంబ్లే ప్రయాణం



**బెంగళూరు, సెప్టెంబరు 11:** బెంగళూరులో అన్ని రవాణా సంస్థల ఆపరేటర్లు సమ్మెలోకి వెళ్లడంతో ప్రయాణీకుల కష్టాలు పెరిగిపోయాయి. మాజీ క్రికెటర్ అనిల్‌కుంబ్లే తన అనుభవాన్ని ఎక్స్ ఖాతాలో ట్వీట్‌చేసారు. 52 ఏళ్ల మాజీ లెగ్‌స్పిన్నర్ తాను ఒక బస్సులో ప్రయాణిస్తున్న ఫోటోను కూడా షేర్‌చేసారు. ఎయిర్‌పోర్టునుంచి తన ఇంటికి వెళ్లేందుకుగాను ఆయన బిఎంటిసి ట్రిప్‌బస్సులో వచ్చారు. కుంబ్లే ఎయిర్‌కండిషన్డ్ వోల్వోబస్‌లో ప్రయాణించారు. పట్టుకోసం ఆయన బస్సులో ఒక హ్యాండిల్‌ను పట్టుకుని నిలుచున్నారు. ఈ ఫోటో షేర్‌చేసిన కొన్ని గంటలకే 13,200 లైకకులు వచ్చాయి. ప్రభుత్వ రవాణాను ప్రోత్సహిస్తున్నారని కొందరు నెటిజన్లే ప్రశంసించారు. ఎయిర్‌పోర్టుకువెళ్లాలంటే మంచి ప్రయాణం బిఎంటిసియే మంచిదని ఒక యూజర్ చెప్పాడు. బిఎంటిసి బస్సులు దేశంలోని మంచి బస్సులని ఒక యూజర్ రాసాడు. సమాజంలో ఉన్నతస్థాయి వ్యక్తులు ప్రభుత్వ రవాణాలను వినియోగించడంచూస్తుంటే సమాజానికి ఎంతో మేలుచేసినవారవుతారన్నారు. కుంబ్లే బంగారం లాంటివాడని కొందరు పేర్కొన్నారు. ప్రభుత్వ రవాణాకు ప్రోత్సాహకరంగా తరచూ ఇలాంటి ప్రకటనలు అవసరమని కూడా కొందరుపేర్కొన్నారు. లక్షలాదిప్రైవేటు వాహనాలు, ఆటోలు, ట్యాక్సీలు, మ్యాక్సీ క్యాబ్‌లు, గూడ్స్ వాహనాలు, కార్పొరేట్ బస్సులు సోమవారం బంద్‌పాటించాయి. స్కూలు విద్యార్థులు, ఆఫీసుకువెళ్లే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. కర్ణాటక రాష్ట్ర ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ బంద్‌కు పిలుపు ఇవ్వడంతో మొత్తం నిలిచిపోయింది. బైక్ ట్యాక్సీలపై నిషేధం విధించాలని సమాఖ్య డిమాండ్ చేస్తోంది. శక్తిస్కీంను పొడిగించాలని, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని ప్రైవేటు బస్సులకు కూడా వర్తింప చేయడాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# బెంగళూరు బంద్ ఉపసంహరణ

## రవాణామంత్రితో సమాఖ్య చర్చలు

## 30 డిమాండ్లలో 27 పరిష్కారం



**బెంగళూరు, సెప్టెంబరు 11:** కర్ణాటక రాష్ట్ర ప్రైవేటు వాహన యజమానుల సంఘం చేస్తున్న రవాణా బంద్‌ను విరమించారు. రాష్ట్ర రవాణా మంత్రి రామలింగారెడ్డి యూనియన్ నాయకులతో ఫ్రీడమ్ పార్కులో సమావేశం అయ్యారు. మొత్తం సంఘం చేస్తున్న 30 డిమాండ్లలో 27వరకూ పరిష్కారం అయ్యాయని మిగిలిన మూడు డిమాండ్ల సాధనకోసం ఒక ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళుతున్నట్లు వెల్లడించారు. ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్లు శక్తిస్కీం వల్ల తమ లాభాలు కరిగిపోతున్నాయని చెపుతున్నారు. కర్ణాటక ప్రైవేటు బస్సు యజమానుల సంఘంలో మొత్తం 32 ప్రైవేటు రవాణా సంఘాలున్నాయి. బంద్‌కారణంగా ఈ ప్రైవేటు వాహనాలన్నీ బంద్ అయ్యాయి. బెంగళూరు ఎయిర్‌పోర్టు అథారిటీ కూడా ప్రయాణీకులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేసకుని ఎయిర్‌పోర్టుకు రావాలని కోరారు. ప్రైవేటు యూనియన్లు అన్నీ కూడా ఆదివారం అర్ధరాత్రినుంచే అన్నింటినీ నిలిపివేయాలని డిమాండ్‌చేసారు. బెంగళూరు ట్రాఫిక్‌పోలీసులు ప్రత్యామ్నాయ ట్రాఫిక్ మార్గాలను సూచించారు. బైక్ ట్యాక్సీలను రద్దుచేయాలని, ప్రభుత్వం శక్తి స్కీంను ప్రైవేటుబస్సులకు కూడా వర్తింపచేయాలని వారి డిమాండ్లలో ఒకటిగా పేర్కొన్నారు. రాష్ట్ర రవాణా మంత్రి రామలింగారెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు ట్రాన్స్‌పోర్టుయూనియన్ వెయ్యికోట్ల పరిహారం కోరుతోందని, కొన్ని అంశాలు హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో ఉన్నాయని, పరిష్కారం తనస్థాయిలో అయ్యేవాటిని తప్పకుండా పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య మాట్లాడుతూ ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్ల కొన్ని డిమాండ్‌లు ఆచరణసాధ్యం కానివ న్నారు. రవాణామంత్రి ఇప్పటికే వారితో చర్చించారని, సాధ్యం కాని డిమాండ్లు పెడితే వీలుకాదని ఆయన చెప్పారు. శక్తిస్కీంను ప్రభుత్వ రవాణా బస్సులకు మాత్రమే పరిమితం చేసాయని, ఈస్కీం వల్ల తమకు సమస్యలు వస్తున్నా యన్నారు. మహిళలు ప్రైవేటు బస్సుల్లోకి రావడంలేదని చెపుతున్నారని, అందువల్ల వారు ఈ నష్టాన్ని ప్రభుత్వమే భరించాలని కోరుతున్నారని, అదెలాసాధ్యమవు తుందన్నారు. ఆచరణసాధ్యంకాని డిమాండ్లుపెడితే పరిష్కరించలేమన్నారు. మహిళల ప్రయోజనాలకోసం ఈస్కీం ప్రవేశపె ట్టామన్నారు. బంద్‌కారణంగా బిఎంటిసి అనేక బస్సు లను రంగంలోకి దించిందన్నారు. స్కూలు విద్యార్థులు, ఉద్యోగులకోసం మరిన్ని బస్సులు నడుపుతున్నామని ఆసుపత్రులకు వెళ్లేవారి కోసం కూడా బస్సులు నడిపా మన్నారు. బిఎంటిసి సుమారు 500కిపైగా అదనపు బస్సులు నడిపినట్లు తెలిపారు. బంద్‌పిలుపుతో ఏడు నుంచి పదిలక్షల వాహనాలు నిలిచి పోయాయి. ఆటోలు, ట్యాక్సీలు, ఎయిర్‌పోర్టు ట్యాక్సీలు, మాక్సీ క్యాబ్‌లు, గూడ్స్ వాహనాలు, స్కూలు బస్సులు, స్టేజ్ క్యారియర్లు, కాంట్రాక్టు క్యారియర్లు, కార్పొరేట్ సంస్థల బస్సులు మొత్తం నిలిచిపోయినట్లు సమాఖ్య అధ్యక్షుడు నటరాజ్ శర్మ తెలిపారు.

# అట్లాస్ పర్వతాలను వీడుతున్న భూకంప బాధితులు!



**మొరాకో, సెప్టెంబరు 11:** మొరాకో భూకంపంలో శిథిలాల కింద చిక్కుకొన్న బాధితులు సజీవంగా బయటకు వస్తారన్న ఆశలు క్రమంగా కనుమరుగైపోతున్నాయి. ఇప్పటికే భూకంపం వచ్చి 48 గంటలు దాటిపోవడంతో సహాయక బృందాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కొండల్లో, మారుమూల గ్రామాల్లో ఇళ్లు కూలిపోవడంతో సహాయక బృందాల కోసం అక్కడి వారు ఇంకా వేచి చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. భూకంప కేంద్ర స్థానమైన అట్లాస్ పర్వతాలకు కేవలం కిలోమీటరు దూరంలో ఉన్న కుగ్రామం తిఖ్త్ మొత్తం నేలమట్టమైపోయింది. ఇక్కడ శిథిలాల వెలికితీత ఇంకా కొనసాగుతోంది. ఇక్కడి ప్రజలు పూర్తిగా కట్టుబట్టలతో మిగిలిపోయారు. భూకంపంలో మృతుల సంఖ్య 2,100ను దాటేసింది. వీరిలో నలుగురు ఫ్రెంచి వాసులున్నారు. మొరాకోలో భూకంప బాధితులకు సాయంచేసేందుకు విదేశీ బృందాలు ఇప్పుడిప్పుడే ఆ దేశానికి చేరుకొంటున్నాయి. ఇప్పటికే ఇక్కడి ప్రభుత్వం యుకె, ఖతర్, యుఎఇ, ఫ్రాన్స్, అమెరికా వంటి దేశాల నుంచి సాయాన్ని అంగీకరించింది. పొరుగున ఉన్న స్పెయిన్‌కు చెందిన రెండు బృందాల్లో 86 మంది నిపుణులు జాగిలాలతో అక్కడికి చేరుకొన్నారు. యుకె నుంచి మరో 60 మంది సిబ్బంది, రెండు సైనిక రవాణా హెలికాప్టర్లు, వైద్య బృందాలు బయల్దేరాయి. సాయం ప్రకటించిన దేశాలకు మొరాకో రాజు మహమ్మద్-6 ధన్యవాదాలు తెలిపారు. అట్లాస్ పర్వత ప్రాంతాలను వీడి చాలా మంది ప్రజలు ఇతర ప్రదేశాలకు వలస పోతున్నారు. 120యేళ్లలో వచ్చిన అతి శక్తిమంతమైన భూకంపంతో ఇక్కడ గ్రామాలకు గ్రామాలు దెబ్బతిన్నాయి. మౌల్యాబ్రహిమ్ అనే గ్రామంలో 25 మంది చనిపోయారు. మరో ముగ్గురి జాడ కనిపించడంలేదు. కఠిన అట్లాస్ పర్వత శ్రేణుల్లోని గ్రామాలకు చేరుకోవడం సహాయక బృందాలకు ఇబ్బందిగా మారింది. ఇక్కడ కనీసం రోడ్లు కూడా లేవు. దీంతో ప్రజలే ఆ గ్రామాలను వీడుతున్నారు.

## హైరైజ్ అపార్ట్‌మెంట్స్‌లో కుప్పకూలిన లిఫ్ట్.. ఏడుగురు కార్మికుల మృతి..



**ముంబై, సెప్టెంబరు 11:** మహారాష్ట్రలోని థానేలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ హైరైజ్ అపార్ట్‌మెంట్‌లో నిర్మాణంలో ఉన్న లిఫ్ట్ కూలి ఏడుగురు కూలీలు మృత్యువాతపడ్డారు. టెర్రస్ నుంచి కిందకు వస్తుండగా లిఫ్ట్ ఒక్కసారిగా కుప్పకూలడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఈ మేరకు థానే మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తెలి పారు. కాగా థానేలోని ఘోడ్‌బందర్ రోడ్‌లో 40 అంతస్థుల భవనం నిర్మాణం లో ఉంది. ఆదివారం బిల్డింగ్ టెర్రస్‌పై వాటర్‌ప్రూఫింగ్ పనులు జరిగాయి. సాయంత్రం పనులు ముగించుకున్న కార్మికులు 5.30 గంటల సమయంలో పై నుంచి కిందకు వస్తుండగా లిఫ్ట్‌లోని సపోర్టింగ్ కేబుల్స్‌లో ఒకటి తెగిపోవ డంతో లిఫ్ట్ అమాంతం కిందకు పడింది. ఈ ఘటనలో ఐదుగురు కార్మికులు అక్కడికక్కడే మరణించగా, మరో ఇద్దరు తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసుల కు, అగ్నిమాపకశాఖకు సమాచారం అందించారు. సహాయక చర్యలు చేపట్టా రు. లిఫ్ట్ కూలిపోవడానికి గల కారణాలపై అధికా రులు ఆరా తీస్తున్నారు. మృతులను మహేంద్ర చౌపల్ (32), రూపేష్ కుమార్ దాస్ (21), హరున్ షేక్ (47), మిత్లేష్ (35), కారిదాస్ (38)తో సహా మరో ఇద్దరిని గుర్తించాల్సి ఉంది. ప్రమాదంపై థానే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సెల్ అధికారి యాసిన్ తాడ్వి మాట్లాడుతూఐ, ఇది నిర్మాణ లిఫ్ట్ అని, సాధారణ ఎలివేటర్ కాదని తెలిపారు. 40వ అంతస్తు నుంచి కుప్పకూలి పి3 వద్ద పడిందని పేర్కొన్నారు.

# జి-20 విందుకు ఆమె వెళ్లకపోయుంటే..

## ఆకాశమేమీ ఊడిపడేది కాదుగా: అధీర్ రంజన్ చౌధరి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** కాంగ్రెస్ సీనియర్ నేత అధీర్ రంజన్ చౌధరి పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నిర్వహించిన జీ-20 విందుకు మమతా హాజరుకావడంపై ఆయన అభ్యంతరం వ్యక్తంచేశారు. ఇండియా కూటమిలో కీలక నేత అయిన ఆమె, ఈ విందుకు హాజరుకావడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ' జి20 విందుకు ఆమె వెళ్లకపోయుంటే.. ఆకాశమేమీ ఊడి పడేది కాదుగా' అంటూ మమతా బెనర్జీ హాజరు కావడాన్ని ఆయన వ్యతిరేకించారు. ఆమె ఈ విందులో పాల్గొనడానికి ఇంకేమైనా కారణం ఉందా? అని ఆశ్చర్యాన్ని వ్యక్తంచేశారు. డిన్నర్ టేబుల్ వరుసలో ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్ర హోం మంత్రి అమిత్ సా పక్కన మమతా బెనర్జీ కుర్చీ ఉండడంపై ఆయన విమర్శలు గుప్పించారు. పలువురు విపక్ష నేతలు, ముఖ్యమంత్రులు ఈ విందు కార్యక్రమంలో పాల్గొనడం మానుకున్నారని, అయితే మమతా బెనర్జీ విందుకు ముందుగానే ఢిల్లీ చేరుకున్నారని ఆయన పేర్కొన్నారు. విందు శనివారం అయితే బెనర్జీ శుక్రవారమే ఢిల్లీకి వచ్చారు. ప్రణాళిక ప్రకారం ఆమె శనివారం ఢిల్లీకి రావాలి. అయితే ఢిల్లీలో విమాన కార్యకలాపాల నిబంధనల కారణంగా ఆమె ప్రయాణించాల్సిన విమానం శుక్రవారం మధ్యాహ్నానికి రీషెడ్యూల్ చేశారని మీడియా తెలిపింది. అధీర్ రంజన్ చౌధరి వ్యాఖ్యలకు టిఎంసి రాజ్యసభ ఎంపి శాంతాను సేన్ స్పందిస్తూ,' పశ్చిమ బెంగాల్ సిఎం ఎప్పుడు వెళ్లాలనేది మీరు నిర్ణయించరు. ఆమె ఇండియా కూటమిలో ఒకరని అందరికి తెలుసు. ఆమె ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రొటోకాల్‌ను అనుసరించారు. దాని గురించి ఆమెకు ఉపన్యాసం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆమె నిబద్ధతను ఎవరూ ప్రశ్నించలేరు' అని అధీర్ రంజన్ చౌధరి వ్యాఖ్యలను సేన్ తిప్పికొట్టారు. ఈ విందు కార్యక్రమానికి బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ హాజరుకాగా, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, ఒడిశా, ముఖ్యమంత్రులు హాజరుకాలేదు.

## చంద్రబాబు అరెస్టు కక్షసాధింపు చర్యల్లో భాగమే

### పశ్చిమబెంగాల్‌సీఎం మమతా బెనర్జీ

**కోల్‌కత్తా, సెప్టెంబరు 11:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టు కేవలం ప్రతీకార చర్యల్లో భాగంగానే జరిగిందని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఐదేళ్ల తర్వాత విదేశీ పర్యటనకు వెళుతున్న సందర్భంగా పలు అంశాలపై దీదీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వతీరుపై ఆగ్రహం వ్యక్తంచేసారు. ఐదేళ్ల తర్వాత విదేశాలకు వెళుతున్నాను. విదేశాలనుంచి గతంలో ఎన్నో ఆహ్వానాలు వచ్చినప్పటికీ ఇక్కడ అనుమతి ఇవ్వలేదు. ఢిల్లీపోలీసులు మాకు శత్రువులు కాదు. కానీ రాజకీయంగా ఆందోళనలకు పిలుపునిచ్చినందున అక్కడకు వెళ్లేందుకు అనుమతించలేదు. అయినప్పటికీ రాజ్‌ఘాట్‌కువెళ్లి నివాళి అర్పిస్తాం. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టు కక్షసాధింపు చర్యగానే ఉందని మమతా బెనర్జీ అన్నారు. ఇక ఆమె అల్లుడు తృణమూల్‌నేత అభిషేక్ బెనర్జీకి ఇడి నోటీసులు పంపించడాన్ని దీదీ ఖండించారు. ఓ యువనాయకుడిని అణిచివేసేందుకు కేంద్రం ఈతరహా చర్యలకు దిగుతోందని దుయ్యబట్టారు. పశ్చిమబెంగాల్‌కు ఎన్ఆర్ఇజిఎ నిధులను మంజూరు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఢిల్లీలో ఆందోళన చేపట్టేందుకు టిఎంసి సిద్ధం అయింది. రాజ్‌ఘాట్‌తో సహా మూడుచోట్ల అక్టోబరు 2న ఆందోళనలు చేపట్టాలని యత్నిస్తోంది. ఇదిలా ఉంటే విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకుగాను ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దుబాయ్, స్పెయిన్‌లలో పర్యటిస్తున్నారు.

# ఆర్భాటంకోసం ప్రభుత్వ ధనం వృధా వ్యయం

## వెండి, బంగారుపాత్రల వినియోగంపై ఎన్సీపీ అధినేత శరద్‌పవార్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** దేశ రాజధాని ఢిల్లీలో భారత్‌ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జీ20 శిఖరాగ్రసదస్సుకు వచ్చిన విదేశాధినేతల గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో వెండి బంగారుపూత పూసిన పాత్రలను వినియోగించడంపై ఎన్సీపీ అధ్యక్షుడు శరద్‌పవార్ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. దక్షిణముంబయిలో పవార్ విలేకరులతోమాట్లాడుతూ భారత్‌కు వచ్చే ప్రపంచ అగ్రనేతలను గౌరవించాల్సిన అవసరం ఉంది అందుకునేను అంగీకరిస్తున్నాను. దేశానికి ఎంతోముఖ్యంకూడా అయితే గతంలో ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నపుడు మనదేశంలో ఇలాంటి కార్యక్రమాలు జరిగాయి. కానీ వెండి, బంగారుపూత పూసిన పాత్రలను అతిథుల విందుకు ఉపయోగించినట్లు నేను ఎప్పుడూ వినలేదు. దేశాధినేతలతోప్రజాప్రయోజనాలకు సంబంధించి చర్చించాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి ఆర్భాటాలవల్ల ముఖ్యమైన సమస్యలను పక్కదారిపట్టించినట్లే. కొంతమంది వ్యక్తుల స్థాయిని పెంచడానికి టువంటి కార్యక్రమాలను దుర్వినియోగంచేయడం తగదని పవార్ కేంద్రంపై విమర్శలు సంధించారు. అలాగే వెండి బంగారుపాత్రల వినియోగంపై ఇప్పటికే ఎక్స్ వేదికగా పలువురు ట్వీట్లుచేసారు. ఐశ్వర్యాన్నిప్రదర్శించడంకోసం ప్రజాధనాన్ని విపరీతంగా ఖర్చుచేయడం అర్థరహితం అంటూ ఆగ్రహం వ్యక్తంచేసారు. తాజాగా శరద్‌పవార్ దీనిపై విమర్శలుచేసారు. సాధారణంగా విదేశాల్లో జరిగే సమావేశాల్లో గ్లాస్, పింగాణీ పాత్రల్లో వడ్డిస్తారు. అయితే 'భారతీయ సంప్రదాయాలు, హుందాతనం ఉట్టిపడేలా ఈవిధంగా బంగారం వెండికోటింగ్‌తోపాత్రలు సిద్ధంచేసినట్లు విదేశాల్లో ఎక్కడా లేదన్నారు.

## హిందూ జాతీయవాదం అన్న పదమే తప్పు: పారిస్ వర్సిటీ విద్యార్థుల ఇష్టాగోష్టిలో రాహుల్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** బిజెపి, ఆర్ఎస్ఎస్‌లపై మరోసారి ఎఐసిసి మాజీ అధ్యక్షుడు ఎంపి రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. హిందూత్వంతో ఏమీచేయలేరని బిజెపి చేస్తున్న హిందూత్వవాదంవల్ల ఒరిగిందేమీలేదన్నారు. ఫ్రాన్స్‌పర్యటనలో ఆయన ఒక కార్యగోష్టిలో మాట్లాడుతూ తాను భగవద్గీత కూడా చదివానని, హిందూ ఉపనిషత్తులు కూడా చదివానని, అనేక హిందూ పుస్తకాలు కూడా చదివిన తనకు హిందూత్వంపట్ల ద్వేషం ఏమీలేదన్నారు. తాను చదివిన హిందూ పుస్తకాల్లో ఎక్కడా ప్రజలను ప్రేరేపించాలని, లేదా ప్రజలకు హానిచేయడంద్వారా నీకంటే తక్కువ చేసేందుకు హింసావాదం అవలంభించాలని ఏపుస్తకంలోనూ లేదని, అలాగే తనకు ఏ ఒక్క హిందూనేత కూడా ప్రబోధించలేదని రాహుల్ పేర్కొన్నారు. హిందూ జాతీయ వాది అన్న పదప్రయోగమే తప్పని వారంతా హిందూ జాతీయ వాదులు కాదని, హిందూతత్వంతో వారేమీ చేయలేరని గాంధీ పేర్కొన్నారు. పారిస్ సైన్స్ పిఒ యూనివర్సిటీలో విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన రాహుల్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నేతల వాణిని కావాలనే అణగదొక్కుతున్నదని, తద్వారా మళ్లీ అధికారంలోకి రావాలని కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు.

## ఉగ్రనియామకస్థావరం గుర్తింపు: ముగ్గురు ఉగ్రవాదుల అరెస్టు

**శ్రీనగర్, సెప్టెంబరు 11:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదసంస్థల్లోకి యువత నియామకాలుచేస్తున్న ప్రక్రియను భద్రతా దళాలు గుర్తించి ఛేదించాయి. జమ్ముకాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో అత్యంత గోప్యంగా ఉగ్రనియా మకాలు జరుగుతుండటంతో భద్రతా దళాలు జరిపిన ముట్టడిలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. అనుమానాస్పదంగా తిరుగు తున్న వీరిని అదుపులోకి తీసుకోవడంతోపాటు వారినుంచి మూడు గ్రేనేడ్లు, 30 ఎకె రౌండ్ల బుల్లెట్లను కూడా స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. క్రీరీప్రాంతంలోని ఛక్ తప్పర్‌ప్రాంతంలో ఒక మొబైల్ చెక్‌పోస్టును కూడా నిర్వహిస్తున్నారు. అరెస్టుచేసిన ముగ్గురినీ లతీఫ్ అహ్మద్‌దర్, షౌకత్ అహ్మద్ లోనే, ఇష్రాత్ రసూల్‌లుగా గుర్తించారు. ఈ ముగ్గురు కూడా లష్కరే తాయిబా ముఠాకోసం పని చేస్తున్నట్లు అంగీకరించారని ఆర్మీ అధికారులు వెల్లడించారు. తదుపరి విచారణలో ముగ్గురు నిందితులు నలుగురు యువతను క్రీరీ ప్రాంతంలో ఉగ్రవాద సంస్థల్లోకి నియమిస్తు న్నట్లు చెప్పారన్నారు. ఈ నియామకాలకు ఈ ముగ్గురే మాస్టర్‌మైండ్‌లుగాపనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మిలిటెన్సీలో చురుకుగా ఉన్న ఉమర్‌లోనే, ఇతర విదేశీ ఉగ్రవాది ఉస్మాన్‌తో టచ్‌లోనే ఉన్నట్లు తెలిపారు.





## అయ్యప్ప దీక్ష తీసుకున్న కేరళ చర్చి ఫాదర్..

**తిరువనంతపురం, సెప్టెంబరు 11:** కేరళలో ఓ చర్చి ఫాదర్ అయ్యప్పస్వామి భక్తుడిగా మారారు. ఇందుకోసం ఆయన తన సేవకుడి లైసెన్స్‌ను కూడా వదులుకున్నారు. అంతేకాకుండా 41 రోజుల అయ్యప్ప దీక్ష తీసుకున్న ఆయన, త్వరలోనే అయ్యప్పను దర్శించుకోనున్నారు. తిరువనంతపురంలోని అంగ్లికాన్ చర్చ్ ఆఫ్ ఇండియా మతాధికారి అయిన రెవరెండ్ మనోజ్ ప్రస్తుతం అయ్యప్ప దీక్షలో ఉన్నారరు. ఈనెల 20న స్వామిని దర్శించుకోనున్నారు. విషయం తెలిసిన చర్చ్ అధికారులు ఇది తగదని, వివరణ ఇవ్వాలని మనోజ్‌ను ఆదేశిం చారు. దానికి ఆయన దీటుగా స్పందించారు. వివరణ ఇవ్వకుండా తన ఐడి కార్డు, ప్రీస్ట్‌హుడ్ తీసుకున్నప్పుడు ఇచ్చిన లైసెన్స్‌ను తిరిగి ఇచ్చేశారు. అంతేకా కుండా అంగ్లికన్ చర్చ్ ఆఫ్‌ఇండియా సిద్ధాంతాలు, నియమాలకు వ్యతిరేకంగా ప్రవర్తించినట్లు అంగీకరించారు. దేవుడు ప్రతిఒక్కరినీ కులమత విశ్వాసాలతో సంబంధం లేకుండా ప్రేమించమన్నాడని, కాబట్టి మీరు చర్చిసిద్ధాంతాన్ని అనుసరిస్తారా?లేదంటే దేవుడి సిద్ధాంతాన్ని అనుసరించాలా? అనేది నిర్ణయించుకోవచ్చని పేర్కొన్నారు. తన దీక్షపై వస్తున్న విమర్శలకు మనోజ్ ఫేస్‌బుక్‌లో వీడియో ద్వారా స్పందించారు. మీరు ప్రేమించేది చర్చినా? దేవు డినా? అన్నది మీరు నిర్ణయించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రీస్ట్‌హుడ్ తీసుకోవ డానికి ముందు మనోజ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. అయ్యప్పస్వామి దీక్ష తీసుకున్న మనోజ్‌నల్లదుస్తులు ధరించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# నేటి నుంచి రాష్ట్రంలో పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో జరుగుతున్న రైల్వే భద్రతాపనుల కారణంగా విజయవాడ-విశాఖ పట్నం- విజయవాడ మార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రాజమండ్రి-విశాఖపట్నం-రాజమండ్రిల మధ్య తిరిగే నెంబర్ 07466/67 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులతోపాటు, గుంటూరు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17239 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 17 వరకు రద్దు చేశారు. అలాగే విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17240 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను నేటి నుంచి (ఈనెల 12) 18 వరకు, విశాఖపట్నం-విజయవాడ-విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 22701/01 ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 12, 13, 15, 16 తేదీల్లో రద్దు చేశారు.

# కళలను ప్రోత్సహించాలనే జాతీయ నృత్యోత్సవాలు

## రాయలసీమరంగస్థలి ఛైర్మన్ గోపీనాథరెడ్డి



**తిరుపతి, సెప్టెంబర్ 11ప్రభాత వార్తప్రతినిధి:** సమాజంలో కనుమరుగై పోతున్న కళలకు ఊపిరిపోసి ,కళాకారులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతోనే ప్రతి ఏటా కృష్ణదేవరాయ జాతీయ సంగీత,నృత్య కళోత్సవాలు నిర్వహించడం జరుగుతోందని రాయలసీమ రంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. మూడురోజుల పాటు తిరుపతి మహతి కళాక్షేత్రంలో జరిగిన కృష్ణదేవరాయ 33వజాతీయ సంగీత నృత్యోత్సవాలు సోమవారం సాయంత్రం వైభవంగా ముగిశాయి.ఈ సందర్భంగా చివరిరోజు తెలుగురాష్ట్రాలతోబాటు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి చిన్నారి కళాకారులు, నృత్యకళాకారులు పాల్గొని తమ నైపుణ్యాలనుప్రదర్శించారు.చివరగా 67మంది కళాకారులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు, నగదు బహుమతులు ప్రదానంచేశారు. కళాకారుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసి వారిలోఉత్సాహంనింపేలా ఉత్సవాలు దోహదపడుతాయన్నారు.



ఊరందూరు గ్రామంలో నీలకంఠేశ్వరస్వామి ధ్వజస్థంభం ఏర్పాటుకు పూజలు

# నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభం ఏర్పాటుకు భూమి పూజలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాల అభివృద్ధికి దేవస్థానం కట్టుబడి ఉందని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు.సోమవారం ఆలయానికి అనుబంధంగా ఉన్న ఊరందూరులోని అన్నపూర్ణ సమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి స్వగ్రామంలో దేవాలయాలను కూడా బాగు చేసుకోలేని దుస్థితి అన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఊరందూరులోని అన్నపూర్ణసమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో పురాతన కాలం నాటి ధ్వజస్థం భాన్ని తొలగించి కొత్త ధ్వజస్థంభం ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకున్నామన్నారు. పంచనామ కార్యక్రమాలను ఏర్పాటు చేసామని ఈ కార్యక్రమాలకు శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కె.యస్.రామారావు హాజరయ్యారు. ధ్వజస్థంభం తొలగింపు కార్యక్రమాలను భవిష్యత్తులు ఎలాంటి విమర్శలకు అవకాశం లేకుండా ఆర్‌డిఓ సారథ్యంలో పంచనామ నిర్వహించామన్నారు.ఈ నెల 15న శాంతి పూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 17 లేదా 19న కుంబాభిషేకం నిర్వహించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు.ఈ కార్యక్రమాల్లో డెప్యూటీ ఇఓ జె.వెంకటసుబ్బయ్య,ఇఇ నూకారత్నం, ఎఇఓ లోకేష్‌రెడ్డి, ఆలయ అర్చకులు జనార్ధన్‌శర్మ పాల్గొన్నారు.



ఇంద్రకీలాద్రి దిగువన విరిగిపడ్డ కొండ చరియలు

# ఇంద్రకీలాద్రి దిగువన విరిగిపడ్డ కొండ చరియలు

## ఘాట్ రోడ్డుపై వాహనాల రాకపోకలు బంద్

**విజయవాడ,సెప్టెంబర్11, ప్రభాతవార్తప్రతినిధి:** ఇంద్రకీలాద్రి(కనకదుర్గమ్మకొండ) దిగువన కొండ చరియలు విరిగిపడ్డాయి.కొండపైకి వెళ్లే ఘాట్ సమీపంలోని కేశఖండనశాల దగ్గరలో గత రెండు రోజులగా కురుస్తున్న వర్షాలు ప్రభావంతో కొండచరియలు విరిగిపడ్డాయి.ఆ సమయంలో భక్తులు ఎవ్వరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కొండచరియలు పడిన ప్రదేశంలో నాలుగు ద్విచక్రవాహనాలు ధ్వంసం అయ్యాయి.కొండ చరియలు విరిగిపడే సమయంలో అక్కడే తూర్పుగోదావరి జిల్లాకు చెందిన సురేష్ అనే భక్తులు నిమిషాల వ్యవధిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు,10గంటలకు బైక్ పార్కింగ్ చేసి తనతో పాటు వచ్చిన వారితో కేశఖండనశాలకు సురేష్ వెళ్ళే క్రమంలో 5 నిమిషాల వ్యవధిలో పెద్ద శబ్దంతో కొండ చరియలు విరిగిపడ్డాయి.కొంచెంలో ప్రమాదం నుంచి తప్పించుకున్నానని సురేష్ తెలిపాడు.కొండ చరియలను తొలిగించేందుకు యుద్ధప్రతిపాదికన అధికారులు చర్యలను మొదట పెట్టారు.సహాయక చర్యలను దగ్గరుండి ఈవో భ్రమరాంబ పర్యవేక్షిస్తున్నారు.ఆలయం ముందు నుంచి వెళ్ళే కుమ్మరిపాలెం-రథంసెంటర్ మధ్యరోడ్డు మూసివేసారు.వర్షాలు కొనసాగు తుండటంతో ఘాట్‌రోడ్డు తాత్కాలికంగా మూసివేసారు.

# చంద్రబాబు నిర్దోషి : ఆధారాలు లేకుండా అక్రమ అరెస్టు

## సిఐడి ఇచ్చిన రిమాండ్ రిపోర్టే చెబుతోంది..

## బహిరంగ చర్చకు మంత్రులు సిద్ధమేనా?

## టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్



**అమరావతి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబు నిర్దోషి అని,సిఐడి రిమాండ్ రిపోర్టులో ఎక్కడా చంద్రబాబు తప్పుచేశారని చెప్పే ఆధారాలు, సాక్ష్యాలులేవని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రిమాండ్ రిపోర్టులోని పేజీ 21 పేరాగ్రాఫ్-10లో చాలా స్పష్టంగా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో జరిగిదంటున్న అవినీతికి సంబంధించి, చంద్రబాబుకి డబ్బు అందినట్టు ఇంకా తాము నిర్ధారణకు రాలేదని, ఆ డబ్బుఎవరికి చేరింది కూడా తమకు తెలియదని సిఐడి స్పష్టంగా పేర్కొందన్నారు. అలాగే అవినీతిసొమ్ము ఇంతని కూడ చెప్పలేదని పేజీ నెం16లో ఒక పేరాలో రూ.145.37 కోట్లని, మరో పేరాలోరూ.279కోట్లు అని, పేజీ నెం 21లో అసలు ఈ సొమ్మంతా ఎటుపోయిందో, ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తెలియదని సిఐడి పేర్కొనటం జరిగిందన్నారు.డబ్బు ఎంతో తెలియకుండా, ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తేలకుండా, చంద్రబాబు తప్పుచేశారని ఎలా అంటారన్నారు. రిమాండ్‌రిపోర్టులోని పేజీనె 20 పేరాగ్రాఫ్ 8 ,పాయింట్ నెంబ 2లో ఇన్ కంటాక్ విభాగం చంద్రబాబుకి ఇచ్చింది అంటున్న నోటీసు కాపీ తమ వద్దలేదని డిపార్ట్‌మెంట్‌వారు తమకు పొందుపరచలేదని సిఐడి పేర్కొందని, ఐటి నోటీసు కాపీ లేనపుడుదానిలోని సమాచారంపై అవగాహన లేనపుడు అటువంటి నోటీసు ఆధారంగా కేసు ఎలా పెడతారో, రిమాండ్ రిపోర్టులో ఎలా అసత్యాలురాశారో సిఐడి అధికారులు సమాధానం చెప్పాలన్నారు.

# అనంతపురం బంద్ ప్రశాంతం.. పాక్షికం

## యధావిధిగా తిరిగిన ఆర్టీసి బస్సులు

## పనిచేసిన ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు

## ముందస్తుగా టీడీపీ నేతల హౌస్ అరెస్టులు

## క్లాక్ టవర్ వద్ద బస్సు అద్దాలపై రాళ్లు

## ఆర్టీసి బస్టాండ్ వద్ద టిడిపి మహిళా నాయకుల రాస్తారోకోలు

## శాంతి భద్రతలను పర్యవేక్షించిన డిఐజి అమ్మిరెడ్డి



అనంతపురం, గార్లదిన్నె వద్ద జాతీయ రహదారిపై నిరసలు తెలియజేస్తున్న టీడీపీ నేతలు

**అనంతపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో**
తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును అరెస్టు చేసి జైలుకు పంపడాన్ని నిరసిస్తూ.. టీడీపీ రాష్ట్రశాఖ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో బంద్ ప్రశాంతం.. పాక్షికంగా జరిగింది. ముందస్తుగా తేదేపా జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులను పోలీసులు హౌస్ అరెస్టులు చేసి ఉక్కుపాదం మోపడంతో టీడీపీ కార్యకర్తలు పెద్దగా బయటికి రాలేదు. ఓ మోస్తారుగానే నిరసన కార్యక్రమాలు జరిగాయి. జనజీవనానికి ఇబ్బంది లేకుండా ఆర్టిసి బస్సులు యదావిధిగా నడిచాయి. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, ఇతర వాణిజ్య సముదాయాలు యదావిధిగా పని చేశాయి. జిల్లా బంద్ పలుపు నేపథ్యంలో ఉదయం పూట వాణిజ్య సముదాయాలను స్వచ్ఛందంగా మూసివేసినా ఆదోళన కారులు ఎవరూ రాకపోవడంతో పలు చోట్ల వాణిజ్య సముదాయాలు తెరుచుకున్నాయి. కళ్యాణదుర్గం, ధర్మవరం, కదిరి, గుత్తి, గార్లదిన్నె, అనంతపురం, పుట్టపర్తి, పెనుకొండ లాంటి ప్రాంతాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ధర్మవరంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, ఇతర నాయకులను బంద్ పర్యవేక్షించేందుకు బయటకు రాగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతపురం అర్బన్ టిడిపి ఇన్‌చార్జ్, మడకశిర టిడిపినేత గుండుమల తిప్పేస్వామి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి, కదిరిటిడిపి ఇన్‌చార్జ్‌కందికుంట వెంకటప్రసాద్, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ తదితరులను హౌస్ అరెస్టులు చేశారు. గుంతకల్లు టీడీపీ సీనియర్ నాయకుడు పెరుమాళ్ల జీవానందరెడ్డి, అనంతపురం నుంచి నిరసన కార్యక్రమాలకు బయల్దేరగా పోలీసులు అరెస్టు చేసి అనంతపురం స్టేషన్‌కు తరలించారు. అనంతపురం మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆదినారాయణ, అనంతపురం అర్బన్ బ్యాంకు ఛైర్మన్ జెఎల్ మురళీ తదితరులు జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమాలు చేస్తుండగా పోలీసులు అరెస్టులు చేసి స్టేషన్‌కు తరలించారు. గార్లదిన్నె దగ్గర శింగనమల టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటి మడుగు కేశవరెడ్డి, బుక్కరాయ సముద్రం మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి తదితరులు రోడ్లపై నిరసన కార్యక్రమాలు నిర్వహించగా పోలీసులు అరసెట్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో పోలీస్ యంత్రాంగం 144 సెక్షన్ విధించి టిడిపి నేతలను ఎక్కడికక్కడ కట్టడి చేయడంతో బంద్‌ప్రభావం పాక్షికంగా, ప్రశాంతంగా ముగిసింది. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం ఉమ్మడి అనంతపురం జిల్లాలోని టీడీపీ నేతలు ద్విసభ్య కమిటీ సభ్యులు అనంతపురంలోని టిడిపి కార్యాలయంలో సమావేశమై భవిష్యత్తు కార్యక్రమాల గురించి చర్చించనున్నారు.

**బందు ప్రభావం నిల్ : డిఐజి అమ్మిరెడ్డి**
టీడీపీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అనంతపురం రేంజ్‌లోని నాలుగు జిల్లాల్లో బంద్‌ప్రభావం నిల్ అని ఆర్టిసి బస్సులు యదావిధిగా నడిచాయని, దుకాణాలు, మార్కెట్‌లు యదావిధిగా నడిచాయని, అనంతపురం రేంజ్ డిఐజి అమ్మిరెడ్డి విలేకర్లకు తెలిపారు. ఆర్టిసి బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్ల వద్ద ముందస్తుగా పికెట్లు ఏర్పాటు చేశామన్నారు. అనంతపురం రేంజ్ పరిధిలోని నాలుగు జిల్లాల్లో వెయ్యి మంది టీడీపీ వర్గీయులను అదుపులోకి తీసుకోవడం, హౌస్ అరెస్టు లాంటివి చేసి శాంతి భద్రతలను పర్యవేక్షించినట్లు ఆయన తెలిపారు. అనంతపురంలో క్లాక్ టవర్ వద్ద ఒక బస్సుపై రాల్లు వేయడం, ఒక చోట ఖాళీ టైర్లను కాల్చడం లాంటి చిన్నచిన్న సంఘటనలు మినహా ఎలాంటి చర్యలు జరగలేదని అక్కడక్కడ టిడిపి కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు నిర్వహించినట్లు డిఐజి అమ్మిరెడ్డి తెలిపారు. అనంతపురం నగరంలో డిఐజి అమ్మిరెడ్డి, ఎస్‌పి శ్రీనివాసులు, అనంతపురం డిఎస్పీ ప్రసాద్‌రెడ్డిల నేతృత్వంలో పోలీసు అధికారులు శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

## కొత్తపేట నియోజకవర్గంలో బంద్ విజయవంతం

## టిడిపి, జనసేన ఆధ్వర్యంలో నిరసనలు

**రావులపాలెం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు , మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా సోమవారం రాష్ట్ర బంద్‌కు టిడిపి పిలుపునిచ్చిన నేపథ్యంలో కొత్తపేట నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాల్లో బంద్ పాటించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరావు సూచనల మేరకు పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. వాణిజ్య సంస్థలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ రంగ కార్యాలయాలు, బ్యాంకులు స్వచ్ఛందంగా మూసివేశారు. రావులపాలెంలో టిడిపి, జనసేన పార్టీ నాయకులు సంయుక్తంగా ర్యాలీ చేపట్టారు. భారీ వర్షంలోనూ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి బండారు శ్రీనివాసరావు, టిడిపి యువనేత బండారు సంజీవ్ ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి బంద్‌కు సహకరించాలని వ్యాపారులను కోరారు. కొత్తపేటలో మండల పార్టీ అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. అలాగే రావులపాలెం మండలం లక్ష్మీ పోలవరం, పొడగట్లపల్లి గ్రామాల్లో కూడా తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు బంద్ చేపట్టి, నిరసన ర్యాలీలు నిర్వహించారు.

**ఆలమూరులో పూర్తిస్థాయిలో బంద్.** రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణులు బంద్‌కు పిలుపు ఇవ్వడంతో కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండల వ్యాప్తంగా బంద్ స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నారు. పలుచోట్ల టిడిపి శ్రేణులు వాణిజ్య సంస్థలను మూయించి వేయడం, మరికొన్నిచోట్ల స్వచ్ఛందంగానే వ్యాపార సంస్థలను మూసివేస్తున్నారు. మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు రోడ్డెక్కారు. ఆలమూరులో అన్ని వాణిజ్య వ్యాపార ప్రభుత్వ బ్యాంకులను టిడిపి శ్రేణులు మూయించారు. అలాగే అన్ని విద్యాసంస్థలు మూతపడ్డాయి. ప్రస్తుతం ఆలమూరు మండలంలో బంద్ పూర్తి స్థాయిలో జరిగింది.



కొత్తపేట నియోజకవర్గంలో బంద్‌పాటిస్తున్న టిడిపి నాయకులు

## పుణ్యక్షేత్రంలో దేశం బంద్ ప్రభావం నిల్

### దేశం నాయకుల అరెస్టులు,గృహనిర్బంధాలు

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 11 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో సోమవారం తెలుగుదేశం అధినేత నారాచంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా పార్టీ అధిష్టానం ఇచ్చిన బంద్ పిలుపు విఫలమైంది. తెలుగుదేశం నాయకులను ఎక్కడికక్కడ గృహనిర్బంధాలు చేయటం, అరెస్టు చేయటం తో బంద్ అమలు చేయటానికి ఎవ్వరూ లేక పోయారు. తెలుగుదేశం పార్టీ తరఫున ఆందోళనకు సమాయత్తమైన మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడును మూడు రోజుల నుంచి గృహనిర్బంధం చేసారు. ఇంటి నుంచి బయటకు రానివ్వకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేసారు.సిఐ అంజూ యాదవ్ వారి సిబ్బంది ఓ 20 మందితో ఆయన ఇంటిచుట్టూ చుట్టుముట్టారు.



శ్రీకాళహస్తి ఆర్టీసి బస్టాండులో బస్సులు సిద్దంగా ఉన్న దృశ్యం

**బంద్ ప్రభావం నిల్:**
శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో తెలుగుదేశం బంద్ పిలుపు ప్రభావం నిల్ అని చెప్పవచ్చు. ఆదివారం రాత్రే బంద్ పిలుపును తెలుగుదేశం పార్టీ ఇవ్వటంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ముందు జాగ్రత్తగా పాఠశాలలకు సెలవు ప్రకటించారు. సోమవారం ప్రభుత్వ పాఠశాలలు యథావిధిగా జరిగాయి.కాగా ఆర్‌టిసి బస్సులు యథావిధిగా నడిచాయి. ఓ వైపు పట్టణ సిఐ అంజూయాదవ్, మరో వైపు టూటౌన్ సిఐ మల్లికార్జున్ వారి సిబ్బంది పట్టణంలో చుట్టుముట్టారు. పట్టణంలోని తెలుగుదేశం నాయకులందరిని అదుపులో తీసుకొని టూటౌన్‌లో 16 మందిపై నాన్‌బెయిల్‌బుల్ కేసులు నమోదు చేసారు.

**మాట్లాడటానికి కూడా అనుమతించని పోలీసులు:**
గృహనిర్బంధంలో ఉంచిన నాయకులను పోలీసులు కట్టడి చేసారు. ఇటు ఎస్‌సివి నాయుడు,అటు జనసేన నాయకురాలు వినూత కోటలను మీడియా వారితో కూడా మాట్లాడటానికి అవకాశం ఇవ్వలేదు. వినూత ఇంటి వద్దకు ఎస్ఐ మహేష్‌బాబు వారి సిబ్బందితో కలసి ఇంటి గేట్లు మూసివేసారు. వినూత మీడియా వారితో మాట్లాడాలన్నా మాట్లాడటానికి లేదంటూ ఎస్ఐ ఇంటి గేట్లు మూసివేసారు.నాయకులందరిని గృహనిర్బంధం,అరెస్టులు చేయటంతో బంద్ ప్రభావం కనబడలేదు.

### కడప జిల్లాలో బంద్ ప్రశాంతం

**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** కడప, అన్నమయ్య జిల్లాల్లో టీడీపీ నాయకులు సోమవారం తెల్లవారుజాము నుంచే బంద్‌లో పాల్గొని నిరసనలు తెలిపారు. కడపనగరంలో టీడీపీ నాయకులు తెల్లవారు జాము కోటిరెడ్డి సర్కిల్‌లో బంద్‌కు పిలుపునిచ్చారు. వారిని పోలీసులు అరెస్టు చేసి వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన టీడీపీ నేతలు మాట్లాడుతూ ఆంక్షలు విధించడం టీడీపీ నేతలను హౌస్ అరెస్టులు చేయడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా చేస్తున్నారనీ, మీడియాతో మాట్లాడకుండా అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమని పోలీసులపై మండిపడ్డారు. అన్నమయ్య జిలల్లాలో టీడీపీ నేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టీడీపీ సీనియర్ నాయకుడు అక్రమరన్ నిరసనగా టీడీపీ సీనియర్ నేత ప్రముఖ విద్యావేత్త జగన్ రాజు ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రొద్దుటూరులో చంద్రబాబును రిమాండ్ విధించడంతో ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. రాష్ట్ర వ్యాప్త బంద్‌లో భాగంగా పోలీసులకు, టీడీపీ నాయకులకు మధ్య తోపులాటలు జరిగాయి. సీఎం డౌన్ డౌన్ అంటూ టీడీపీ నాయకులు నినాదాలు చేశారు. దీంతో వారిని పోలీసులు అరెస్టు చేసి అనంతరం విడుదల చేశారు. చెదురుముదురు సంఘటనలు మినహా బంద్ ప్రశాంతంగా సాగింది.



కడప, అన్నమయ్య జిల్లాల్లో బంద్‌లో పాల్గొన్న టిడిపి నేతలు

## జగ్గయ్యపేటలో టిడిపి బంద్ ప్రశాంతం

### -నిరసన ప్రదర్శన ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** ని ౹ క౹ల్ డెవలప్‌మెంట్ పథకంలో భారీ కుంభకోణం జరిగిందనే నేరంపై మాజీ సిఎం, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును పోలీసులు అరెస్ట్ చేయటంపట్ల నిరసన వ్యక్తంచేస్తూ తెలుగుదేశం పార్టీ ఇచ్చిన రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో సోమవారం బంద్ ప్రశాంతంగా జరిగింది. పార్టీ శ్రేణులు బంగారం కొట్ల కూడలి నుండి నిరసన ర్యాలీని పురవీధుల్లో నిర్వహించేందుకు పెద్ద సంఖ్యలో ముందుకు రాగా పోలీసులు అడ్డుకున్నారు. ర్యాలీకి అనుమతి లేదని చట్టప్రకారం కేసు నమోదు చేయవలసి వస్తుందని వారించారు. అయితే తొలుత పట్టణ పార్టీ నాయకులు టిడిపి జెండాలతో ప్రధాన రహదారుల్లో పాదయాత్రచేస్తూ దుకాణాలు మూయించారు. స్వచ్ఛందంగా దుకాణాలు మూతపడగా కొన్ని దుకాణాలు తెరిచి ఉండటం, ఎల్‌ఐసి, బ్యాంక్‌లు కూడా తెరుస్తుండటాన్ని గమనించి బంద్‌లో భాగస్వాములు కావాలని పార్టీ నాయకులు కోరటంతో వాటిని కూడా మూసివేశారు. బంద్ కార్యక్రమానికి మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నాయకత్వం వహించారు. కార్యక్రమాల్లో టిడిపి నాయకులు శ్రీరాం ధనుంజయ, సాయిప్రసాదు, మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, యలమంచిలి రాఘవేంద్ర, గట్టిడి దుర్గాప్రసాదు, నూకల కుమారరాజ, కంచేటి గీతారాణి, కర్రి చిన్నా తదితరులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేట బంద్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు. మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్.

# జీవన గమనానికి యూనివర్సిటీలే వేదికలు

## ఎఎన్‌యు విద్యార్థులు గ్లోబల్ లీడర్లుగా ఎదగాలి: వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవంలో సజ్జల రామకృష్ణారెడ్డి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు11, ప్రభాతవార్త:** యూనివర్సిటీ విద్య తరువాత జీవితంలో స్థిరపడతారని, ఇక్కడ తీసుకునే నిర్ణయాలు జీవన గమనానికి దారులు వేస్తాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యవహారాల సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 46, 47వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు సోమవారం ఇక్కడి డైక్మన్ ఆడిటోరింయలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈవేడుకలను జ్యోతి వెలిగించి ప్రారంభించిన సజ్జల ముఖ్యఅతిధిగా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ 40ఏళ్ళ క్రితంతో పోల్చుకుంటే విద్యా రంగంలో సమూల మార్పులు వచ్చాయన్నారు. గడిచిన 4ఏళ్ళగా రాష్ట్రంలో విద్యారంగం బలోపేతం అయ్యిందని వివరించారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి నూతన ప్రణాళికలతో విద్యను ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఎల్‌కెజి నుండి పీజి వరకు గతంతో పోల్చుకుంటే అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ప్రపంచంలో ఉన్న ఉత్తమ యూనివర్సిటీలలో చదువుకునే రాష్ట్ర విద్యార్థుల కోసం రూ.కోటి వరకు ఖర్చు చేస్తున్నారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విద్యను అనుసందానం చేసి అందరికి అందుబాటులోకి తెచ్చారన్నారు. ఎన్ఇపి అమలుచేసి 3వ తరగతికే సబ్జెక్ట్‌ను బోధించే టీచర్లను నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. క్రమశిక్షణగల వర్సిటీగా నిలుస్తుందని వీసి ఆచార్య రాజశేఖర్, ఇతర పాలనాధికారులను అభినందించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వీసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ అభివృద్ధిలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేగంగా ముందుకుసాగ తుందన్నారు. ఒకే కళాశాల నుంచి నేడు 6కళాశాలలుగా మారి గ్రామీణస్థాయిని మించి గ్లోబల్ స్థాయికి ఎదుగుతుందన్నారు. 47ఏళ్ళలో బోధన, పరిశోధనా, సమాజ సేవ రంగాలలో విద్యార్థులు ఉన్నతులుగా ఎదుగుతున్నారన్నారు.



జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభిస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డి

ఈ ఏడాది ద వీక్ అనే పత్రిక అందించిన ర్యాంకుల్లో ఇండియాలోనే 15వ స్థానంలో నిలిచిందన్నారు. ఇన్నోవేషన్ ఆఫ్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీరైట్స్ కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటుచేసి ఆధునిక సమాజహిత పరిశోధనలు చేసే అధ్యాపకులకు ఒక్కొక్కరికి రూ.2లక్షలు చొప్పున సీడ్‌మనీ కేటాయించినట్లు పేర్కొన్నారు.

ఈక్రమంలో పలు రంగాల్లో నిష్ణాతులైన వారిని గుర్తించి వారి ప్రతిభకు పురస్కారం అందిస్తున్నామన్నారు. పురస్కార గ్రహీతలు వర్సిటీకి, సమాజానికి సాంస్కృతిక వారధులుగా నిలవాలని ఆకాంక్షించారు. మాజీ వీసి ఆచార్య వి.బాలమోహన్ దాస్ మాట్లాడుతూ తాను 13వ వీసిగా ఉన్నప్పుడు ప్రతిభాపురస్కారాలు అందించే సంప్రదాయం ప్రారంభించామని, దీనిని కొనసాగించడం సంతోషంగా ఉందన్నారు. పురస్కార గ్రహీతలు వర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్‌లుగా నిలవాలని సూచించారు. ఈ ఈ వేడకల్లో వర్సిటీ నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు చేసిన అధ్యాపకులకు బహుమతులు అందించారు.

రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, సిడిఇ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, ఓఎస్‌డి ఆచార్య కె.సునీత, కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం కఠిన చట్టాలు

## యువత పక్కదోవపట్టకుండా వారికి ఉపాధి,ఉద్యోగాల కల్పన, మాదక ద్రవ్య విమోచన కేంద్రాలపై విస్తృత ప్రచారం చేయాలి: సీఎం జగన్

**విజయవాడ,సెప్టెంబరు11, ప్రభాతవార్త ప్రతినిధి:** మాదక ద్రవ్యాలు,మత్తు పదార్థాలపట్ల యువత ప్రభావితం కాకుండా అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలని సీఎం జగన్ ఆదేశించారు.ఈ విషయంలో ఎలర్ట్‌గా వ్యవహరించాలన్నారు.ఈ క్రమంలోనే రాష్ట్రంలో మత్తు పదార్థాలు,మాదక ద్రవ్యాల నియంత్రణ దిశలో సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ఏపీ ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుంది.ఇందు కోసం ప్రత్యేక చట్టాలను అమలులోకి తీసుకుని వస్తోంది.గంజాయి పెంపక ప్రదేశాల్లో మెరుపుదాడులను నిర్వహించి వాటిని తొలిగిస్తోంది.అంతే కాకుండా లిక్విడ్ గంజాయి తయారీ కేంద్రాలను తొలిగించేందుకు చర్యలు చేపట్టింది.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలకాదేశాలను అనుసరించి విశ్వవిద్యాలయాలు,ఇంజినీరింగ్,ఇతర సాంకేతిక కళాశాలల దగ్గర ప్రత్యేకంగా నిఘాను పెట్టారు.మత్తు,మాదక ద్రవ్యాలకు యువత బానిసలు కాకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన విమోచన కేంద్రాలను కచ్చితంగా పనిచేసే దిశలో చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.రాష్ట్రాన్ని మత్తు పదార్థాల ఉత్పాదక,రవాణా కేంద్రంగా విపక్షాలు చేస్తున్న విషప్రచారాలను తిప్పికొట్టండి సమాచారశాఖ అధికారుల నుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి పలు మార్గదర్శకాలు జారీ చేసారు.గంజాయి.మాదక ద్రవ్యాలకు సంబంధించి ఎవ్వరిని ఉపేక్షించవద్దని ఆదేశించారు. రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, పాడేరు, రాజమండ్రి,కాకినాడ, విజయవాడ,గుంటూరు, ఒంగోలు,నెల్లూరు,కడప, కర్నూలు,అనంతపురం,ఏలూరు తిరుపతిల్లోని జీజీహెచ్‌లో వీటిని ఏర్పాటు చేసారు.ప్రజలకు ప్రభుత్వం విద్యా,వైద్యాలను ఉచితంగా అందించడం ద్వారా మంచి వ్యవస్థను నిర్మాణం చేయగలుగుతుందని అధికారులతో సీఎం జగన్ వ్యాఖ్యానించారు.మాదక ద్రవా ్యలకు అలవాటు పడిన వారిని సాధారణ జీవన విధానంలోకి తీసుకునిరావాలన్నారు.ఈ క్రమంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను క్రియాశీలకంగా అమలు చేయాలని అధికారులకు సీఎం జగన్ మార్గదర్శనం చేసారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన 15 మాదక ద్రవ్య విమోచనా కేం ద్రాలు సాధిస్తున్న ఫలితాలపై సంబంధింత అధికారుల అప్డేట్ సమాచారాన్ని తనకు అందించాలన్నారు.గంజాయి,మత్తు వంటివాటికి అలవాటైన యువతను గుర్తిస్తే,వారికి మార్గదర్శనం చేసి వెంటనే వారి



పరిస్థితిని బట్టి మాదక ద్రవ్యాల విమోచక కేంద్రాలకు తీసుకుని వెళ్ళారన్నారు.గంజాయి సేవించే వారిని గుర్తించే ప్రాంతాల్లో పూర్తి నిఘా ఉంచాలన్నారు.ఎక్కడక్కడా విషయంలో అలసత ్వం సరికాదన్నారు.ఆయా ప్రాంతాల్లో అనుమానితులను తీసుకుని,వారికి కౌన్సిలింగ్ ఇవ్వాల న్నారు. ఎన్నిసార్లు కేసులు పెట్టినా గంజాయి వ్యాపారాన్ని మానని వారి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.అవసరమైన వారికి ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలన్నారు.మాదక ద్రవ్య విమోచన కేంద్రాలపై విస్తృత ప్రచారం జరగాలనా ్నరు.రాష్ట్రంలో మాదక ద్రవ్యాల రవాణను నియం త్రించడంతో పాటు,వీటికి ఆకర్షితులైన యువతను సామాన్యజీవితంలోకి తీసుకుని రావాలనా ్నరు.అందుకు అనుగుణంగా వారికి తగిన వైద ్యం,అవగాహన కల్పించడం అవసరమన్నారు. మత్తు పదార్థాలు,మాదక ద్రవ్యాల విమోచకచర్యల విషయంలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాల న్నారు. మత్తు పద్దార్థాల ఉత్పత్తి,రవాణా తదితరంశాలను తీవ్రంగా పరిగణించాలన్నారు.మాదక ద్రవ్యాల అక్రమ రవాణా.విక్రయంపై పోలీసులు,ఎక్సైజ్‌శాఖ పూర్తి స్థాయిలో నిఘాను అమలు చేయాలన్నారు.యువత మత్తు పదార్థాలు,,మాదక ద్రవ్యాలకు బారిన పడుతున్న పరిస్థితులపై అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయా శాఖల ఆదేశించారు.మాదక ద్రవ్యాలకు సంబంధించిన అంశాలపై పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏదైనా విద్యాసంస్థలో డ్రగ్స్ వాడకం సమాచారం వస్తే స్పందించాలన్నారు.వెంటనే ఆ కాలేజీ,విశ్వవిద్యాలయాన్ని మ్యాపింగ్ చేయాలన్నారు.విద్యాసంస్థల్లో మాదక ద్రవా ్యల ఆనవాళ ్ళు ఉండకూడదన్నారు,పోలీసులు ఈ విషయాన్ని సవాల్‌గా స్వీకరించాలన్నారు.

# విషసంస్కృతికి తెరతీసిన జగన్: ధూళిపాళ్ల నరేంద్ర

**అమరావతి,సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి సిఎం అయిన నాటి నుంచిరాష్ట్రంలో విష సంస్కృతికి తెరలేపాంని, ప్రజావ్యతిరేక ప్రభుత్వవిధానాలపై పోరాడే నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని తెదేపా సీనియర్ నేత దూళిపాళ్ల నరేంద్రకుమార్ విమర్శించారు. సోమ వారం ఆయన మీడియా సమావేశంలో మాట్లా



డారు. ప్రజల సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా పాటుపడిన చంద్రబాబుపై అక్రమ కేసులు దుర్మార్గం అన్నారు. యువతకుఉపాధి అవకాశాలు కల్పించాలని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయటం చంద్రబాబు చేసిన తప్పా అని ప్రశ్నించారు. మానవ వనరుల అభివృద్ధికి సీమెన్స్ ప్రాజెక్టుకు రూపకల్పన చేశామని, తెదేపా ప్రభుత్వ 2014 నుంచి 2019 మధ్య 2.13 లక్షల మందికి శిక్షణ ఇస్తే. జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇదే ప్రాజెక్టును ఉపయోగించు కుని 21 వేల మందికి శిక్షణ ఇచ్చిందన్నారు.12 సిబిఐ, ఈడీ కేసులుండి 52 వారాలుగాకేసులు నడవకుండా తప్పించుకుని జగన్‌రెడ్డి తిరుగుతున్నాడని అన్నారు. వ్యవస్థలను ఆయన మ్యానేజ్ చేస్తున్నారా? మేం మ్యానేజ్ చేస్తున్నామా అని అన్నారు.

# నేరం బయటపడినా, చంద్రబాబు సిగ్గులేకుండా వ్యవహరిస్తున్నారు: సజ్జల



**విజయవాడ,సెప్టెంబరు11, ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ స్కామ్‌లో నేరం బయటపడినా ,చంద్రబాబు సిగ్గులేకుండా వ్యవహరిస్తున్నారని ఏపీ ప్రభుత్వ సజ ్జల రామకృష్ణారెడ్డి వ్యా ఖ్యానించారు.ఈ కుంభకోణానికి రూపకర్త, నిర్మాత, దర్శకత్వం అన్ని చంద్రబాబేనన్నారు. మీడియాతో సజ్జల మాట్లాడుతూ ఈ కేసులో చంద్రబాబు బలమైన సాక్ష్యాధారాలున్నందునే ఏసీబీ కోర్టు రిమాండ్ విధించారన్నారు,ఈ కేసులో ఏడాదిన్నర కిందట ఈ కేసు దర్యాప్తు మొదైలందన్నారు.తీగ లాగితే దొంక కదలిందన్నారు.చేసిన నేరానికి సిగ్గుతో తలదించుకోవాల్పింది పోయి, రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా చంద్రబాబు కుమారుడు,దత్తపుత్రుడు వ్యవహా రించారని సజ్జల విమరి ్శంచారు.ఇవాళ చంద్రబాబును రిమాండ్‌కు పంపడంమ పెద్ద విషయంగా మేము భావించడం లేదన్నారు.దర్యాప్తు ప్రక్రియలో అదొక భాగమన్నారు. ఇందులో రుజువు చేయాల్సి ఉందన్నారు.ఆధారాలు బలీయంగా ఉన్నాయి.కాబట్టి నేరారోపణ రుజువుతుందన్నారు.అరెస్ట్ ట సమయంలో ఎదో జరుగబోతుందని టీడీపి వాళ్ళు డ్రామాలు చేసారన్నారు.రూ.370 కోట్లు ప్రభుత్వ సొమ్మును నేరుగా షేల్ కంపెనీలకు పంపించారన్నారు.ఆ సొమ్ము అక్కడ్నించి మళ్ళీ చంద్రబాబు వద్దకు చేరిందన్నారు.స్కిల్ వ్యవహారంలో చంద్రబాబు పూర్తిగా తన కిందనే పెట్టుకున్నాడు. సీఎస్,ఆర్దిక కార్యదర్శి తదితర అధికారులు కుడా అప్పటి సీఎం చం ద్రబాబు చెబుతేనే చేసామని స్పష్టం చెప్పారు. ఇంత భారీ కుంభకోణం ఎక్కడా జరుగలేదన్నారు.ఇదంతా బహిరంగ సత్యమని,ఈ విషయంలో చంద్రబాబు నోటీసు ఇచ్చారా లేదా అనే విషయం తెలియకుండా సీపీఐ.బిజెపి నేతలు వ్యాఖ్యానించడం సరికాదన్నారు.

# చంద్రబాబుకు భయం...పతనం ప్రారంభం

### టిడిపి బంద్ ప్రకటిస్తే...హెరిటేజ్ కూడా మూతపడలేదు

### చంద్రబాబు జైలుకు వెళ్లితే ఎల్లో బ్యాచ్ విలవిలాడిపోతుంది

### -రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**తిరుపతిరూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** చంద్రబాబునాయుడికి భయం...పతనం ప్రారంభమైనాయని, బాబు ఆరోగ్యంగా ఉండి మరెన్నో కేసులు ఎదుర్కోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆకాంక్షించారు. సోమవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు చేసిన స్కామ్‌లన్ని ఒక్కొక్కటిగా



బయటకు వస్తాయని, టిడిపి బంద్‌కు పిలుపునిస్తే కేవలం హెరిటేజ్ కూడా మూతపడలేదని ఏద్దేవ చేసారు. బాబు కాంగ్రెస్‌తో కుమ్మకై జగన్మోహన్‌రెడ్డిని 16 నెలలు పాటు అన్యాయంగా జైలులో పెట్టిన సంగతిని గుర్తు చేసారు. చంద్రబాబు అధికారాన్ని అడ్డుపెట్టుకుని అవినీతికి పాల్పడి కోర్టులో స్టే తీసుకుంటే అది సక్రమం...పక్కాగా స్కాం చేసి ఇరుక్కుంటే మాత్రం అది అక్రమం అని ఎల్లో మీడియా ఉదరకోడుతుందన్నారు. ఎన్.టి.ఆర్.కు వెన్నుపోటు పోడవడం, ఓటుకు నోటు కేసులో అనేక మీడియా సంస్థలు మద్దతు పలికాయ, స్కిల్ స్కాంలో పక్కా ఎవిడెన్స్‌తోనే సిఐడి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు, ఏపి.ఫైబర్ గ్రిడ్‌పై కూడా విచారణ జరుగుతుందన్నారు. బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి కూడా చంద్రబాబు టీమ్‌లో చేరారన్నారు. బెయిల్, హౌస్ అరెస్ట్ లాంటివి అనేక ఫిటిషన్లు వేసారని, భగవంతుడు వీరి పాపాలు పండేలా చూసాడన్నారు. చంద్రబాబుకు భయం అంటే ఎమిటో..పతనం అంటే ఎమిటో సి.యం. జగన్ రుచి చూపించాడన్నారు.

# దేశంలో అతిపెద్ద ఆర్థిక ఉగ్రవాది చంద్రబాబు

### చంద్రబాబు జీవితకాలం జైల్లో ఉండేలా తప్పులు చేసారు: మంత్రి ఆర్కే రోజా



**తిరుపతిరూరల్, సెప్టెంబర్11 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేశంలోనే అతిపెద్ద ఆర్థిక ఉగ్రవాదని, ప్రజాధనాన్ని దోచుకున్న ఘనత బాబుకే దక్కుతుందని రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా ఆరోపించారు. సోమవారం మీడియా సమా వేశంలో మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు పూర్తిగా అవినీతిలో కూరుకుపోయాడని... ఆయన చేసిన తప్పులకు జీవితకాలం జైల్లో ఉన్నా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. రూ.241 కోట్ల రుపాయాల స్కిమ్ స్కామ్‌లో పాత్రధారి, సూత్రధారి చంద్రబాబే అన్నారు.చంద్రబాబు అవినీతిపై దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్, ఉత్తపుత్రుడు లోకేష్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పవన్‌కు పోత్తు కోసం బిజెపి కావాలి....ఫ్యాకేజి కోసం టిడిపి కావాలని దుయ్యబట్టారు. ప్రశ్నించాడానికే పార్టీ పెట్టానని చెప్పే దత్తపుత్రుడికి చంద్రబాబు అవినీతిపై ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. జనసేన పార్టీని చంద్రసేనగా మార్చేసాడన్నారు. బిజెపి బంద్‌కు సపోర్టు చేయకున్న పవన్ ఎందుకు మద్దతు ఇచ్చారని ప్రశ్నించారు. సీనియర్ నేత ముద్రగడ పద్మనాభంను ఇబ్బంది పెట్టిన సమయంలో పవన్ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. మీ అన్నయ్య చిరంజీవిని ఎయిర్ పోర్టులో అడ్డుకున్న సమయంలో రోడ్డుపై దోర్లని పవన్, చంద్రబాబు అరెస్ట్ చేస్తే రోడ్డు దోర్లుతూ నానా హంగామా చేయడం ప్రజలందరూ నిశితం గమనిస్తున్నారని పేర్కొన్నారు. టిడిపి బంద్‌కు ప్రజల నుండి ఎలాంటి మద్దతు లభించలేదని...బంద్ కాదు బొంద అని ఏద్దేవ చేసారు. స్కిల్ స్కాంలో అచ్చెనాయుడు, లోకేష్ కూడా అరెస్ట్ కావడం తధ్యమని మంత్రి రోజా అన్నారు. తమ పార్టీకి న్యాయ వ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందన్నారు. ఖైదీ నెంబర్ 7691 చంద్రబాబునాయుడు అరెస్ట్ చేసి పోలీసు, న్యాయ వ్యవస్థలు భావి తరానికి సందేశాన్ని ఇచ్చాయన్నారు. తప్పు చేస్తే ఎవరైన జైలుకు వెళ్ళాల్సిందే అనే విషయాన్ని గుర్తు చేసాయన్నారు. చంద్రబాబునాయుడు తప్పులని ఒక్కొక్కటిగా వెలికితీస్తే జీవిత కాలం జైల్లోనే ఉండే పరిస్థితి ఉందన్నారు.

# 2024లో గెలుపు మనదే: అందరూ సమష్టిగా పనిచేయండి

## పార్టీనేతలకు రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి దిశానిర్దేశం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** అందరూ సమిష్టిగా పనిచేసి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ దక్షిణ కోస్తా జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లా పార్టీ సమీక్ష సమావేశంలో భాగంగా సోమవారం ఒంగోలులో పార్టీ నాయకులతో విడివిడిగా సమావేశాలు నిర్వహించారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం పార్టీ నియోజకవర్గ స్థాయి వ్యవహారాలు తదితర అంశాలపై వారితో చర్చించారు. జిల్లాలోని ప్రతి నియోజక వర్గంలో పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. ప్రకాశం జిల్లాలో పార్టీ బలంగా ఉంది. జిల్లాలో కొండపి నియోజకవర్గంతో సహా మళ్లీ అన్ని నియోజకవర్గాల్లో పార్టీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ కోలుకునే పరిస్థితి లేదని, 2024 ఎన్నికల్లో వైసీపీ మళ్లీ అధికారం లోకి వస్తుందని వారికి వివరించారు. నియోజకవర్గాల్లో ద్వితీయ, తృతీయ స్థాయి నాయకులతో ఎప్పటికప్పుడు



సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయండి, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందిం చాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల పార్టీ ఇన్‌ఛార్జీల మీద ఉందన్నారు. వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ఈ మూడు వ్యవస్థలను సమన్వయం చేసుకుంటూ అర్హులన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చాల్సిన బాధ్యత ఎమ్మెల్యేల మీదనే ఉందని, వారికి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నారని, రాజకీయంగా పదువులను కల్పించారని అన్నారు. దొంగ ఓటర్ల విషయంలో జాగ్రత్త వహించాలని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలని, తన స్థాయిలో పరిష్కారానికి కృషి చేస్తానని లేని పక్షంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. పార్టీ గెలుపు కోసం పలు అంశాలపై వారికి దిశా నిర్దేశం చేశారు. సోమవారం ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ది శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్, దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, తదితరులు సమావేశం అయ్యారు.

# అసలు ఆర్థిక నేరస్థుడు జగనే

### రూ.5వేల కోట్లను ఇడీ అలాచ్ చేసిన సంగతి ప్రజలు మర్చిపోలేదు

### ప్రజాస్వామ్య రక్షణ జరగకపోతే రాష్ట్రానికి విముక్తి ఉండదు

### లండన్ నుంచి వస్తున్న జగన్‌కు రిటర్న్‌గిఫ్ట్‌గానే చంద్రబాబు అరెస్టు

### స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏవిధమైన పసలేదు

### -మీడియా సమావేశంలో టిడిపి నేత యనమల' ఆరోపణ

**అమరావతి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** అసలు ఆర్థిక నేరస్థుడు జగన్‌రెడ్డి అని,ఎలాంటి ఆధారాలులేకుండా ఫ్యాబ్రికేటెడ్ రిపోర్టులతో చంద్రబాబును అక్రమంగా అరెస్టు



చేశారని శాసన మండలి పక్షనేత, సీనియర్ తెదేపా నాయకులు యనమల రామకృష్ణుడు అన్నారు. చంద్రబాబును ఒక్కరోజైనా జైలులో పెట్టాలనే ఆత్రుత తప్ప కేసులో పసలేదన్నారు. సోమవారం పార్టీ జాతీయ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. చంద్రబాబును ఆర్థిక నేరస్థుడిగా చిత్రీకరించేందుకు వైకాపా యత్నిస్తోందని అన్నారు.. అసలు ఆర్థిక నేరస్థులు ఎవరు? 16 నెలలు జైలులో ఉండి, బినామీ ట్రాన్సాక్షన్స్ చేసుకుని లక్ష కోట్ల అవినీతికి జగన్‌రెడ్డి పాల్పడ్డారన్నారు.. మేం పెట్టిన అభియోగాల్లో జగన్‌రెడ్డి రూ.43 వేల కోట్ల అవినీతి చేశారని సిబిఐ తేల్చిందన్నారు.. ఇవన్నీ ఆర్థిక నేరాలే అన్నారు.. క్విడ్ ప్రోకో ద్వారా రాష్ట్ర సంపదను దోచేసిన వ్యక్తి ఆర్థిక నేరస్థుడా? లేక నిజాయితీగా 14 ఏళ్లు సిఎంగా పనిచేసి, ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తా? అని ప్రశ్నించారు. చంద్రబాబుపై ఎలాంటి మచ్చలేదన్నారు.. ఆర్థిక నేరస్థులు హత్య చేసిన వారికంటే ప్రమాదకరమని జగన్‌రెడ్డి విషయం సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిందని అన్నారు. ఇలాంటి వారి కేసుల విషయ ఏడాదిలోనే తేల్చి శిక్షిచాలని సుప్రీం చెప్పిందన్నారు. ఇపుడు కేసులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయో అర్థం కావటం లేదనాననరు.. ఏ పదవి లేకుండానే తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని లక్ష కోట్లు దోచేసిన జగన్‌రెడ్డి జీవిత చరిత్ర అంతా అవినీతిమయమే అన్నారు.. ఆయన అఫిడవిట్ చూస్తేనే ఎంత ఆస్తిపెరిగిందో అర్థమవుతుందన్నారు.. దీనిపై ఎందుక సమాధానం చెపరు? అని ప్రశ్నించారు. జగన్‌రెడ్డికి సంబంధించిన రూ.5వేల కోట్లను ఈడీ అలాచ్ చేసిందన్నారు.ఇంత ఆస్తి ఎలా సంపాదించారో వైకాపా నేతలు, 'సజ్జల' చెప్పాలన్నారు. 2019లో జగన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ఈ నాలుగున్నర ఏళ్లలో దాదాపు రూ.2.50 లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని అన్నారు ఈ డబ్బు ఎక్కడుందో జగన్‌రెడ్డి చెప్పాలన్నారు. ఆర్థిక నేరస్థుడు ఎవరో సిబిఐ, ఇతర విచారణ సంస్థలు చాలా స్పష్టంగా చెప్పాయన్నారు. దీనికి సజ్జల, వైకాపా నేతలు సమాధానం చెప్పాలన్నారు. 16 నెలలు జైలులో ఉండటంతో చంద్రబాబును కూడ ఒక్కరోజైనా జైలులో పెట్టాలనే ఆత్రుత తప్ప స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏవిధమైన పసలేదన్నారు.. కేసు కావాలని ఫ్యాబ్రికేట్ చేశారన్నారు.. సిఐడి ఇచ్చిన రిపోర్టు ఫ్యాబ్రికేటెడ్ అన్నారు. సిఐడిని జేబుసంస్థగా మార్చుకుని అరెస్టు చేశారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ యాక్టివిటీకి, ప్రభుత్వ యాక్టివిటీకి సంబంధం లేదనాననరు.. కార్పొరేషన్‌కుఏమైనా డబ్బు కావాలంటే ఇస్తుందని, యాక్టివిటీస్ ఉంటే కార్పొరేషన్‌కు, సీమెన్స్‌కు సంబంధం ఉంటుందన్నారు. అంతే తప్ప చంద్రబాబు సిఎంగా ఉన్నారు కాబట్టి కార్పొరేషన్ యాక్టివిటీస్ మొత్తం చంద్రబాబు చేయించారనే విధంగా రిమాండ్ రిపోర్టు రాశారన్నారు. ఇది ఏవిధంగా సస్టైన్ కాదన్నారు. జగన్‌రెడ్డి లండన్ ఎందుకు వెళ్లారు? సోమవారం తిరిగొస్తున్న ఆయనకు రిటర్న్‌గిఫ్ట్‌గా చంద్రబాబును అరెస్టుచేశారు తప్ప ఇందులో ఎలాంటి ఆధారాలు లేదన్నారు. 73 ఏళ్లఉన్న వ్యక్తి, జాతీయస్థాయిలో గుర్తింపు పొందినవ్యక్తి రాష్ట్రాభివృద్ధిని కోరే వ్యక్తి పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జగన్‌రెడ్డి బినామీ ట్రాన్సక్షన్స్ తనవద్ద ఉన్నాయని సందర్భం వచ్చినపుడు బయటపెడతామన్నారు. 12 సిబిఐ కేసుల్లో నిందితుడిగా ఉన్న జగన్‌రెడ్డి తరపున సజ్జల మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని, తెదేపా అధికారంలోకి రాగానే అందరి భరతం పడతామన్నారు. ప్రజాస్వామ్య రక్షణ జరగకపోతే రాష్ట్రానికి విముక్తి ఉండదని ప్రజలు గ్రహించాలన్నారు. రాష్ట్రబంద్‌ను విజయవంతం చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు అని తెలిపారు. జగన్‌రెడ్డి ఇంటికి వెళ్లటం ఖాయం అని అన్నారు.

# కుప్పంలో ఉద్రిక్తతల నడుమ బంద్ ..

### ఆర్టీసీ బస్సుల అద్దాలు ధ్వంసం

### రోడ్డుపై పడుకుని ఎమ్మెల్సీ డా॥ కంచర్ల నిరసన..

### బంద్‌కు జనసేన మద్దతు

### రహదారుల్లో భారీగా చెట్లు కూల్చివేత !!

**కుప్పం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గంలో సోమవారం తలపెట్టిన బంద్ కార్యక్రమం ఉద్రిక్తతల మధ్య ముగిసింది. కుప్పం డిపో నుంచి ఆర్టీసీ బస్సులు బయటకు రాగా గుర్తు తెలియని వ్యక్తులు బస్సు అద్దాలు ధ్వంసం చేశారు. మరో పక్క ఎమ్మెల్సీ, కుప్పం కోఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ ఆర్టీసీ అధికారుల తీరుకు నిరసనగా రోడ్డుపై పడుకుని నిరసన తెలిపారు. ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు తెరచుకోలేదు. కాగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన బంద్‌కు జనసేన నేతలు కూడా మద్దతు పలికి బంద్‌లో పాల్గొన్నారు. సిఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. కుప్పంలో చాలావరకు దుకాణదారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు. పలు ప్రభుత్వ కార్యాలయాలను సైతం నాయకులు దగ్గరుండి మూయించారు. కాగా పలువురు తెదేపా నేతలను ఉదయమే పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడ ం, మరికొందర్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బంద్‌లో భాగంగా జాతీయ రహదారులపై గుర్తు తెలియని వ్యక్తులు భారీగా చెట్లను కూల్చివేశారు. అర్బన్ సిఐ శ్రీధర్ కుప్పం సమీపంలో రోడ్డుపై పడ్డ వృక్షాలను తొలగించి ట్రాఫిక్ క్లియర్ సాయంత్రం వరకు బంద్ విజయవంతంగా కొనసాగింది. అలాగే మండలంలోని మల్లానూరులో సైతం దేశం నేతలు పెద్ద ఎత్తున బంద్ చేపట్టారు. పలువురు దుకాణదారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసేశారు.





రోడ్డుపై పడుకుని నిరసన తెలుపుతున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, బంద్‌తో బోసిపోయిన జాతీయ రహదారి

# బిర్యాని తినడానికి వెళ్తే.. కొట్టి చంపేశారు

### పంజాగుట్ట మెరీడియన్ రెస్టారెంట్‌లో దారుణం

### ఎక్స్ట్రా పెరుగు అడిగినందుకు వినియోగదారుడిపై దాడి

### ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాధితుడి మృతి

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** నగరంలోని పంజాగుట్టలో దారుణం చోటు చేసుకుంది. ఎక్స్ట్రా పెరుగు ఓయువకుడి ప్రాణం తీసింది.హోటల్‌లో బిర్యానీ తినేందుకు వెళ్ళిన యువకుడు సిబ్బందిని ఎక్స్ట్రా పెరుగు అడగటం తో వివాదం మొదలైంది. ఆ తర్వాత హోటల్ సిబ్బంది దాడి చేయడంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు,. వివరాల్లోకి వెళ్తే ..పాతబస్తీ



చాంద్రాయణగుట్టకు చెందిన లియాకత్ అనే యువకుడు పంజాగుట్ట మెరిడియన్ హోటల్‌లో ఆదివారం రాత్రి బిర్యాని తినేందుకు వెళ్ళాడు. బిర్యానీ అర్డర్ ఇవ్వగా..హోటల్ సిబ్బంది తెచ్చి ఇచ్చారు. ఆతర్వాత అతడు ఎక్స్ట్రా పెరుగుతీసుకురావాలని హోటల్‌సిబ్బందిని అడిగాడు. ఈక్రమంలో హోటల్ సిబ్బందికి, లియాకత్ మధ్య గొడవ మొదలైంది. దీంతో లియాకత్‌పై సిబ్బంది విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న పంజాగుట్ట పోలీసులు హోటల్‌కు చేరుకున్నారు. లియాకత్‌తోపాటు మెరిడియన్ హోటల్ సిబ్బందిని స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతుండానే లియాకత్ ఉన్నట్లుండి స్పృహతప్పి పడిపోయాడు. వెంటనే స్థానికంగా ఉన్న డెక్కన్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మరణించాడు. దీంతో పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. విషయం తెలుసుకున్న మృతుడి బంధువులు డెక్కన్ హాస్పిటల్ దగ్గరికి చేరుకుని ఆందోళనకు దిగారు. దాడి జరిగిన వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లకుండా పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లడంతోనే లియాకత్ మృతి చెందాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రెహమత్‌బేగ్ పోలీసులతో మాట్లాడి యువకుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. కేసు నమోదు చేసుకున్న పంజాగుట్ట పోలీసులు మెరిడియన్ హోటల్ సిబ్బందిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఆట

# కోహ్లీ, రాహుల్ సెంచరీలు

## పాక్‌కు భారీ టార్గెట్‌పెట్టిన టాపార్డర్

**కొలంబో:** ఆసియాకప్ 2023లో సూపర్‌ఫోర్‌మ్యాచ్ రెండోరోజు ఆసక్తికరంగా సాగింది. పాకిస్థాన్ బౌలర్లకు భారత్ బ్యాటర్లుచుక్కలుచూపించారు. విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్‌సెంచరీలతో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్‌కు 357 పరుగుల భారీ లక్ష్యంనిర్దేశించారు. దాయాది బౌలర్లు తేలిపోగా భారత టాపార్డర్ చెలరేగిపోయింది. టాప్‌ఫోర్ భారత బ్యాటర్లు 50కిపైగా పరుగులుచేయడం విశేషం. కమ్‌బ్యాక్‌లో కెఎల్‌రాహుల్ చెలరేగిపోయాడు. పాక్‌బౌలర్లను చీల్చి చెండాడాడు. మరో ఎండ్‌లో విరాట్‌కోహ్లీకూడా ఏమాత్రతం తగ్గలేదు. ఇద్దరూసెంచరీలుచేసి భారత అభిమానులకు అంతులేని మజా అందించారు. ఓపెనర్లు రోహిత్ గిల్ కూడా అర్థసెంచరీలతో రాణించారు. సూపర్‌ఫోర్ స్టేజ్‌లో పాకిస్థాన్‌పై టీమిండియా భారీ స్కోరుసాధించింద.ఇ నిర్ణీత 50 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 356 పరుగులుచేసింది. పాకిస్థాన్ బౌలర్లందరూ ధారాళంగా పరుగులు ఇచ్చుకున్నారు. షాదాబ్, షాహీన్‌ఆఫ్రిదీ చెరోవికెట్‌తీసారు. మరోవైపు భారత్‌లో టాప్ ఫోర్ బ్యాటర్లు 50కిపైగా పరుగులుచేసారు. కోహ్లీ 122 పరుగులుచేసాడు. తొమ్మిదిఫోర్లు, మూడు సిక్స్‌లు కూడా రాబట్టాడు. కెఎల్‌రాహుల్ 11 పరుగులుచేసాడు. 12 ఫోర్లు, రెండు సిక్స్‌లు ఆతని ఖాతాలోపడ్డాయి. శుభ్‌మన్‌గిల్ 58, రోహిత్‌శర్మ 56 పరుగులుచేసారు. రెండోరెఒజు 24.1 ఓవర్లలో 147/2 ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ మ్యాచ్‌లో రాహుల్, కోహ్లీలు దూకుడు పెంచారు. కోహ్లీ వన్డేక్రికెట్‌లో వేగంగా 13 వేల పరుగులుచేసిన ఆటగాడిగా నిలిచాడు. వెంటనే వన్డేల్లో తన 47వ సెంచరీకూడాచేసాడు. రిజర్వుడేరోజున కూడా వర్షం రావడంతో మ్యాచ్‌పై అనుమానాలు వచ్చాయి. గ్రౌండ్ సిబ్బంది సిద్ధంచేసిన తర్వాత సాయంత్రం 4.40 గంటలకు ఎలాంటి ఓవర్ల కోతలేకుండానే ప్రారంభించారు.




# రన్‌మెషీన్ కోహ్లీ రికార్డుల మోత!

## అంతర్జాతీయంగా 77 సెంచరీలు, వన్డేల్లో 47సెంచరీలు..

**కొలంబో:** అంతర్జాతీయ క్రికెట్‌లో విరాట్‌కోహ్లీప్రస్తానం అందరు క్రికెటర్లలాగే ఒడిదొడుకులమధ్య సాగింది. కెరీర్ ఆరంభంలో సాధారణ ఆటగాడిగా కనిపించిన కోహ్లీ తన ఫిట్‌నెస్ స్థాయిని పెంచుకుని అద్భుతాలుచేస్తున్నాడు. మూడేళ్లపాటు సెంచరీ ఊసే లేకుండా అనర్హులతో కూడా మాటలు పడ్డాడు. కెప్టెన్సీ కోల్పోవడం, అనవసర వివాదాలు తలెత్తాయి. కోహ్లీ ధైర్యంగా ముందుకుసాగాడు. మూడేళ్లపాటు వెంటాడిన బ్యాడ్‌టైమ్‌కు బ్యాట్‌తోనే సమాధానం చెప్పాడు. 2022 ఆసియాకప్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై సెంచరీతోకోహ్లీ తిరిగి తన ఫామ్ చూపించాడు. అంతర్జాతీయ టి20ల్లో మొదటి శతకం ఇక్కడినుంచి వెనుదిరిగి చూడలేదు. వరుస సెంచరీలతో మోతమోగించాడుఏ. ఆఫ్ఘనిస్థాన్‌తోసెంచరీ తర్వాత అదే ఏడాది బంగ్లాదేశ్‌పై వన్డేలోసెంచరీ, స్వదేశంలో శ్రీలంకపై వన్డేల్లో రెండు సెంచరీలు, తర్వాత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆసీస్‌పై టెస్ట్ శతకం, విండీస్‌పర్యటనలో మరో టెస్ట్ శతకం ఇపుడు తాజాగా పాక్‌పై ఆసియాకప్‌లో రికార్డుశతకం సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 77వ శతకం సాధించాడు. అత్యంత వేగంగా 13వేల పరుగులు పూర్తిచేసాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 47 సెంచరీలుచేసిన క్రికెటర్‌గాను, కొలంబోలో వరుసగా నాలురగోసెంచరీచేసిన క్రికెటర్‌గా రికార్డులు మోతమోగించాడు.





# ఫిఫా చీఫ్‌కు ముద్దు తెచ్చిన గండం

## చీఫ్ పదవికి రాజీనామా

**మాడ్రిడ్:** స్పెయిన్ ఫుట్‌బాల్‌ఫెడరేషన్ చీఫ్ చూపించిన అత్యుత్సాహం ఆయన పదవికి ఎసరుపెట్టింది. తనదేశం ఫిఫా మహిళల ప్రపంచకప్ టైటిల్ తొలిసారి గెలిచిందన్న ఉత్సాహంలో మహిళాక్రీడాకారిణిని ముద్దాడి చివరకు రాజీనామాచేయాల్సి వచ్చింది. ఆగస్టునెలలో సిడ్నీలో జరిగిన ఫైనల్‌లో 1-0తో ఇంగ్లండ్‌ను ఓడించి స్పెఇయన్ ఫిఫా మహిళల ప్రపంచకప్ టైటిల్‌ను తొలిసారి అందుకుంది. జట్టుసభ్యులకు మెడల్స్ అందిస్తూ స్పెయిన్ ఫుట్‌బాల్ సమాఖ్య చీఫ్ లూయిస్ రుబియాలెస్ క్రీడాకారిణులతో అనుచితంగా ప్రవర్తించారు. స్టార్ ప్లేయర్ అయిన జెన్నిఫర్ హెర్మోసోను ముద్దాడాడు. ఇతర క్రీడాకారిణుల చెంపలు కూడా ముద్దుపెట్టుకున్నాడు. ఈ చిత్రాలు వైరల్ కావడంతో ప్రపంచ వ్యాప్తంగా తీవ్రనిరసన ఎదురయింది. ఈ ముద్దు వివాదంతో చీఫ్‌పై ఫిఫా సస్పెన్షన్ వేటువేసింది. దీనితో రుబియాలెస్ తన రాజీనామానుప్రకటించారు. ఫిఫా విధించిన సస్పెన్షన్‌కేసు, నాపై నమోదయిన కేసులు కారణంగా ఈ పదవిలోకి తాను తిరిగి రాలేనని స్పష్టం అవుతోంది అంటూ తన రాజీనామాలేఖలో వెల్లడించారు. ఆయన 2018లో సమాఖ్య చీఫ్‌గా బాధ్యతలుచేపట్టారు. ఈ పదవితోపాటు యూనియన్ ఆఫ్ యూరోపియన్‌ఫుట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్ష బాధ్యతలనుంచి కూడా రుబియాలెస్ తప్పుకున్నాడు.

# చెత్తషాట్ వల్లనే రోహిత్ ఔట్



## మాజీ లెజెండ్ గౌతమ్ గంభీర్

**కొలంబో:** పాకిస్థాన్‌తోజరుగుతున్న ఆసియాకప్ మ్యాచ్‌లో రోహిత్‌శర్మ అద్భుతంగా ఆడేందుకు ప్రయత్నించినా పాక్‌వైస్ కెప్టెన్ షాదాబ్ ఖాన్ బౌలింగ్‌లో ర్యాలీ తీసినా తర్వాత ఆతడి బౌలింగ్‌లోనేషాట్‌ను మిస్‌జడ్జిచేసి పెవిలియన్‌ఛేరాడు. టీమిండియా మాజీ లెజెండ్ గౌతం గంభీర్ ఆటతీరుపై అసంతృప్తి వ్యక్తంచేసాడు. ఇలా సరిగా జడ్జిచేయని షాట్ ఆడి ఎలా ఔట్ అవుతావ్ అంటూ చురకలువేసాడు. రోహిత్ ఈమ్యాచ్‌లో 49 బంతుల్లో 56 పరుగులుచేసి ఆకట్టుకున్నాడు. ఆతనితోపాటు గిల్‌కూడా అర్ధసెంచరీచేయడంతో వర్షం వల్ల ఆట ఆగేసమయానికి భారత జట్టు 24.1 ఓవర్లలో 147/2 స్కోరుచేసింది. గంభీర్ మాట్లాడుతూ రోహిత్ ఇలా ఔట్ అయినందుకు చాలా చికాకు పడుతూ ఉంటాడు. ఆతడు ఔట్ అయింది ఇక పరమచెత్తషాట్ ఆడి. ఆటొమ్‌లో పాక్ చాలా వెనుకబడి ఉంది. అలాంటిసమయంలో అలా చెత్తషాఇట్ ఆడటం తన తప్పు అని రోహిత్‌కు కూడా తెలుసు. ఇలా ఔట్ అవడం వల్ల పాకిస్తాన్ మళ్లీ గేమ్‌లోకి దూసుకొచ్చిందని గంభీర్ వ్యాఖ్యానించాడు. భారత్ సులువుగా 370-375 పరుగులుచేసేలా కనిపించింది. ఆ సమయంలో రోహిత్ చెత్తషాట్ ఆడి ఔట్ అయ్యాడు.

## తండ్రి అయిన బుమ్రాకు ఆఫ్రిదీ గిఫ్ట్!

**కొలంబో:** టీమిండియా స్టర్ జస్‌ప్రీత్‌బుమ్రా ఇటీవల తండ్రి అయిన సంగతి తెలిసిందే. ఈ సమాచారం అందుకున్న పాకిస్థాన్‌స్టార్‌పేసర్ షాహీన్ ఆఫ్రిది ఆతడికి కంగ్రాట్స్ చెపుతూ ఒక గిఫ్ట్‌ఇచ్చాడు. బుమ్రాతో ఆప్యాయంగా మాట్లాడుతూ మీకు చాలా శుభాకాంక్షలు, దేవుడు మిమ్మల్ని ఎప్పుడూ సంతోషంగా క్షేమంగా చూడాల.ఇ నయా బుమ్రానున తయారుచెయ్ గుడ్‌లక్ అంటూ విషెస్ చెప్పాడు. బదులుగా బుమ్రా ఆఫ్రిదీకి థ్యాంక్స్ చెప్పాడు. ఇందుకు సంబంధించిన విడియోను పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు సోషల్‌మీడియాలో పోస్టుచేసింది. ఈవీడియో ఇపుడు వైరల్ అవుతోంది. బుమ్రా భార్య సంజన గణేశన్ ఈనెల 4న మగబిడ్డకు జన్మనిచ్చింది. తమ పిల్లాడికి అంగద్ జస్‌ప్రీత్‌బుమ్రా అని బుమ్రా పేరుపెట్టాడు. సోషల్‌మీడియాలోసైతం ఈ వివరాలు వెల్లడించాడు. 2021 మార్చి 15న వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ప్రసవం సమయంలో తనభార్య దగ్గర ఉండేందుకు బుమ్రా పాక్‌తో లీగ్‌దశ మ్యాచ్ అనంతరం ఇండియాకు తిరిగివచ్చేసాడు. ఆతర్వాత సూపర్‌ఫోర్ మ్యాచ్‌లకు జట్టులో చేరాడు.

# యుఎస్ ఓపెన్ విజేత జకోవిచ్!





**న్యూయార్క్:** సెర్బియా టెన్నిస్‌స్టార్ నోవాక్ జకోవిచ్ రికార్డు సాధించాడు. పురుషులసింగిల్స్‌లో అత్యధిక టైటిల్స్ గెలిచిన స్టార్ మరోరికార్డుబ్రేక్‌చేసాడు. అత్యధికగ్రాండ్‌స్లామ్స్ నెగ్గిన క్రీడాకారిణిగా ఉన్న మార్గరెట్‌కోర్టు(24)రికార్డును సమంచేసి కొత్త రికార్డు సాధించాడు. యుఎస్ ఓపెన్ 2023లో టైటిల్ విజేతగా నిలిచాడు. న్యూయార్క్‌లోని ఆర్థర్ ఆషే స్టేడియంలోజరిగిన యుఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో రష్యా ఆటగాడు మెద్వెదేవ్‌ను చిత్తుచేసాడు. 2021లో ఇదే టోర్నమెంట్‌లో జకోను ఓడించి చరిత్ర సృష్టించాడు మెద్వెదేవ్. ఈసారి కూడా వీరిద్దరే ఫైనల్ చేరడంతో పోరు హోరాహోరీ ఉంటుందని భావించారు. కానీ ఈసారి మాత్రం జకోవిచ్ ధాటికి మెద్వెదేవ్ తేలిపోయాడు. వరుస సెట్లలో 6-3, 7-6, 6-3 తేడాతో మూడోసీడ్ డానియెల్ మెద్వదేవ్‌ను ఓడించాడు. ఈపోరులో రెండో సెట్‌లో మెద్వెదేవ్‌నుంచి జకోవిచ్‌కు ప్రతిఘటన వచ్చింది. తొలిసెట్‌ను 3-6తో ఓడిన మెద్వెదేవ్ రెండోసెట్‌లోఅనూహ్యంగా రాణించాడు. దీనితోస్కోరు ఓ దశలో 6-6తో సమం అయింది. ఈసమయంలో తన అనుభవం వినియోగించిన జకోవిచ్ పుంజుకుని 7-6తో సెట్‌ను గెలిచాడు. మూడో సెట్‌లోనూ తొలిసెట్‌వలే ఆధిక్యం చూపించాడు. దీనితో 24వ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను సొంతంచేసుకున్నాడు. జకోకి ఇది నాలుగో యుఎస్ ఓపెన్‌టైటిల్‌కావడం గమనార్హం. యుఎస్ ఓపెన్ 2023 టైటిల్ గెలవడం ద్వారా జకోవిచ్‌కు రూ.25కోట్ల ప్రైజ్‌మనీ దక్కింది. మొత్తంగా 3.17 గంటలపాటు మ్యాచ్‌సాగింది. ఈ ఏడాది జకోవిచ్‌కు ఇది మూడోగ్రాండ్ స్లామ్. ఆస్ట్రేలియా, ఫ్రెంచ్‌ఓపెన్,యుఎస్ ఓపెన్ నెగ్గిన జకో వింబుల్డన్‌లో మాత్రం అల్కరాజ్ చేతిలో ఓటమి పాలయ్యాడు. ఈ టోర్నీకి ముందు టెన్నిస్‌లో అత్యధికగ్రాండ్ స్లామ్స్ గెలిచిన ప్లేయర్ల జాబితాలో నొవాక్ జకోవిచ్ 23 టైటిళ్లతో అమెరికా దిగ్గజం సెరెనా విలియమ్స్‌తో సమానంగా ఉన్నాడు. యుఎస్ టైటిల్ నెగ్గడంతో ఇపుడు సెరెనాను అధిగమించాడు. ప్రస్తుతం మార్గరెట్‌కోర్టుపేరిట ఉన్న 24 టైటిళ్ల రికార్డును సమంచేసాడు. మరో టైటిల్ నెగ్గితే జకో టెన్నిస్‌లో 25 టైటిళ్లతో ఈ రికార్డుసాధించిన తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టిస్తాడు. ఇప్పటివరకూ జకోవిచ్ ఆస్ట్రేలియా ఓపెన్ పది, ఫ్రెంచ్‌ఓపెన్ మూడు, వింబుల్డన్ ఏడు,యుఎస్ ఓపెన్ నాలుగు గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ సాధించాడు.

# నిఫ్టీ @ 20,000

**ముంబై, సెప్టెంబరు 11:** జి20 సూపర్ సక్సెస్ కావడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలను నమోదు చేశాయి. ప్రధాని మోడీ సమక్షంలో జరిగిన కొన్ని కీలక నిర్ణయాలు, ప్రకటనలతో అనేకరంగాలకు చెందిన షేర్లు రాకెట్ వేగంతో దూసుకెళ్లాయి. ఈ క్రమంలో బెంచ్ మార్క్ సూచి నిఫ్టీ కొత్త జీవితకాల గరిష్టాలకు చేరుకుంది. అందరూ ఊహించి



నట్లుగానే 20వేల పాయింట్ల మార్కును నిఫ్టీ సునాయాసంగా అధిగమించింది. ఇంట్రాడేలో అత్యధికంగా 20,008.10 పాయింట్ల మార్కుకు చేరి యేడాది గరిష్టాన్ని నమోదు చేసింది. క్రూడాయిల్ ధరల పెరుగుదల, డాలర్ ఇండెక్స్ పెరుగుదల, యుఎస్ పది సంవత్సరాల బాండ్లపై రాబడుల పెరుగుదల, ఎఫ్ఐఐల నిరంతర విక్రయాలు ఉన్నప్పటికీ, నిఫ్టీ రికార్డుస్థాయిలకు చేరుకుంది. మార్కెట్లు ముగిసే సమయానికి బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 528 పాయింట్ల లాభంతో 67,127 పాయింట్లకి చేరుకోగా, మరో కీలక సూచి నిఫ్టీ 180 పాయింట్ల మేర లాభంతో ట్రేడింగ్ ముగించింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 477 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 469 పాయింట్ల లాభంతో 19,996 పాయింట్ల వద్ద సోమవారం ముగించింది. అదానీ గ్రూప్ కంపెనీలు భారీగా లాభపడడంతో పాటు రైల్వే స్టాక్స్, బయో ఫ్యూయల్ కంపెనీల షేర్లు ర్యాలీకి దోహదపడ్డాయి. ఎన్ఎస్ఇలో అదానీ పోర్ట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, యాక్సిస్‌బ్యాంకు, అపోలో హాస్పిటల్స్, పవర్ గ్రిడ్ కార్పోరేషన్, మారుతి సుజుకి, యుపిఎల్, హిండాల్కో, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, హీరోమోటోకార్ప్, ఎస్‌బిఐ, హెచ్‌సిఎల్ టెక్, టాటా స్టీల్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా కన్జ్యూమర్, ఎన్‌టిపిసి, టిసిఎస్ కంపెనీలు లాభాలతో ముగించాయి. కోల్‌ఇండియా, బజాజ్ ఫైనాన్స్ ఒఎన్‌జిసి, ఎల్‌అండ్‌టి వంటి కంపెనీలు నష్టాల్లో ముగిసాయి.

# ఉద్యోగులకు కృత్రిమమేధ గండం!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో ఉపాధి రంగంపై పెద్ద ప్రభావమే పడనుంది. ఏఐ టూల్స్ ఎంత ముఖ్యమో క్రమంగా తెలిసి వస్తోంది. రోజువారీ జీవితంలో ఏఐ వినియోగం భవిష్యత్తులో మరింతగా పెరగనుంది. చాట్‌జిపిటి టూల్ ఎంత సంచలనాలు సృష్టిస్తుందో చూస్తూనే ఉన్నాం. మరి ఏఐ మానవుల ఉద్యోగాలను పూర్తిస్థాయిలో భర్తీ చేస్తుందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఉద్యోగ మార్కెట్‌పై ఏఐ ప్రభావం చూపిస్తుందంటూ ఇప్పటికే ఎంతో మంది తమ అభిప్రాయాలను వెల్లడించారు. కానీ ఉద్యోగులు తమ బాధ్యతలను మెరుగ్గా నిర్వహించడంలో ఏఐ సహాయకారిగా ఉంటుందని కొందరు నిపుణులు పేర్కొన్నారు. మానవుల ఉద్యోగాలను ఏఐ పూర్తి స్థాయిలో భర్తీ చేయలేదన్న అభిప్రాయం వ్యక్తమైంది. దీనిపై క్రెడ్ సిఇఒ కునాల్ షా తన అభిప్రాయాన్ని మీడియాతో పంచుకున్నారు. ఏఐ వల్ల 90శాతం ఉద్యోగాలకు ముప్పు ఉన్నట్లు షా పేర్కొన్నారు. 'ఏఐ వల్ల రిస్క్ ఉన్నప్పటికైతే మనం అర్థం చేసుకోలేకపోతున్నాం. ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్న వారిలో 90శాతం మందికి పదేళ్ల తర్వాత ఆ ఉద్యోగాలు ఉండకపోవచ్చు' అని కునాల్ షా వివరించారు. ఏఐ నైపుణ్యాలను నేర్చుకుని, ఏఐని ఎలా వినియోగించుకోవాలో తెలుసుకున్న వారికి ఉద్యోగాలు ఎక్కడికీ పోవన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది. నైపుణ్యాలు పెంచుకోవడమే అసలైన సవాలు అని, ప్రత్యేకమైన ఆసక్తి ఉంటే తప్ప ప్రతి ఒక్కరి ఉద్యోగానికి ముప్పు ఉన్నట్లేనని షా పేర్కొన్నారు. చాట్‌జిపిటి మాతృసంస్థ ఓపెన్ ఏఐ సిఇఒ శామ్ అల్ట్ మ్యాన్ కూడా లోగడ ఏఐ గురించి మాట్లాడుతూ, మానవాళికి ఇది మంచి చేస్తుందని, వారికి ఇది అనుబంధంగా ఉంటుందన్నారు. అంతేకానీ వారి ఉద్యోగాలను ఇది భర్తీ చేయలేదన్నారు.



# ఇకపై కారులోంచే ఫ్యూయల్ చెల్లింపులు

**ముంబై, సెప్టెంబరు 11:** డిజిటల్ చెల్లింపుల పుణ్యమా అని నిత్య జీవితంలో మనం జరిపే కొనుగోళ్ల విషయంలో చాలా మార్పులొచ్చాయి. ఒకప్పుడే చేతిలో డబ్బులు లేకపోతే ఏ పనీ జరగని పరిస్థితి. ఇప్పుడు జస్ట్ కార్డుంటే చాలా స్వైప్/ట్యాప్ చేసి పేమెంట్ చేసేయొచ్చు. ఒకవేళ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే ఆ కార్డు అవసరమూ లేదు. ఈ రెండూ లేకపోయినా మీ కారు నుంచే పెట్రోల్ బంకుల్లో ఇకపై చెల్లింపులు చేయొచ్చు. ఫాస్టాగ్ రీఛార్జి కూడా చేసుకోవచ్చు. అమెజాన్, మాస్టర్ కార్డు మద్దతు ఉన్న టోన్‌ట్యాగ్ అనే సంస్థ తాజాగా 'పే బై కార్' అనే కొత్త డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను ఆవిష్కరించింది. యుపిఐ సపోర్ట్‌తో ఇది పనిచేస్తుంది. అంటే స్మార్ట్‌ఫోన్ గానీ, కార్డుగానీ అవసరం లేకుండా కేవలం కారు ఇన్ఫోటైన్‌మెంట్ నుంచే చెల్లింపులు చేయొచ్చు. ఇటీవల ఎంజీ హెక్టార్, భారత్ పెట్రోలియంతో కలిసి ఈ చెల్లింపుల వ్యవస్థను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. పెట్రోల్ బంకుకు వెళ్లినప్పుడు మీ కారులోని ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఫ్యూయల్ డిస్పెన్సర్ నంబర్‌ను డిస్‌ప్లే చేస్తుంది. పెట్రోల్ బంకుకు రాగానే మీకు అనౌన్స్‌మెంట్ వినిపిస్తుంది. అటు పెట్రోల్ బంక్ సిబ్బందినీ అలర్ట్ చేస్తుంది. ఆ తర్వాత ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ద్వారా మీకు ఎంత ఫ్యూయల్ కావాలో ఎంటర్ చేస్తే సరిపోతుంది. ఈ సదుపాయంతో 'ఫాస్టాగ్' రీఛార్జి కూడా చేసుకోవచ్చు. చెల్లింపుల అనంతరం మీ అకౌంట్‌లో బ్యాలెన్స్ ఎంతుందో ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్‌పై కనిపిస్తుంది. ఇటీవల గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ఎన్‌పిసిఐతో కలిసి యుపిఐలో కన్వర్జేషనల్ పేమెంట్‌ల సిస్టమ్‌ను టోన్ ట్యాగ్ ఆవిష్కరించింది.



# 5% పెరిగిన ఉక్కు ఉత్పత్తి!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** ఈ యేడాది జనవరి-జూన్ మధ్యకాలంలో దేశీయంగా ఉక్కు ఉత్పత్తి మెరుగ్గా నమోదైంది. వినియోగ సామర్థ్యం పెరగడం, కీలకమైన దేశీయ స్టీల్ కంపెనీలు సామర్థ్యాన్ని పెంచడం వంటి పరిణామాలతో దేశీయంగా ఉత్పత్తి ఊపందుకుంది. స్టీల్‌మింట్ ప్రకారం, సమీక్షించిన కాలంతో 6.61 కోట్ల టన్నుల ఉక్కు ఉత్పత్తి జరిగింది. ఇది గతేడాది కంటే 5శాతం ఎక్కువ. 2022 ప్రథమార్థంలో 6.3 కోట్ల టన్నుల ఉక్కు ఉత్పత్తి నమోదైంది. ప్రస్తుత సానుకూల పరిణామాల మధ్య ఈ యేడాది ద్వితీయార్థంలోనూ ఈ ధోరణి కొనసాగే అవకాశం ఉంది. దేశీయంగా వినియోగం కూడా గతేడాది కంటే 11 శాతం పెరిగింది. 2022లో దేశీయ అవసరాలకు 5.3 కోట్ల టన్నుల ఉక్కు వినియోగం జరగ్గా, 2023 మొదటి అర్థ భాగంలో 5.8 కోట్ల టన్నుల ఉక్కు వినియోగం జరిగింది. సమీక్షించిన కాలంలో ఉక్కు ఎగుమతులు మాత్రం 30శాతం తిన్నాయి. చైనా ఎగుమతులు భారీగా పెంచడమే దీనికి కారణం. 2022 ప్రథమార్థంలో 67 లక్షల టన్నుల ఉక్కును ఎగుమతి చేయగా, ఈ యేడాది అదే సమయంలో 47.4 లక్షల టన్నుల ఉక్కు ఎగుమతులు నమోదయ్యాయి. చైనా నుంచి చౌకగా ఉక్కు లభించడం, సాంప్రదాయ దిగుమతి మార్కెట్లో డిమాండ్ నెమ్మదించడం వల్లనే మన దేశం నుంచి ఉక్కు ఎగుమతులు తగ్గాయని స్టీల్ మింట్ పేర్కొంది.



## రత్నవీర్, రిషభ్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లకు లాభాలు!

**ముంబై, సెప్టెంబరు 11:** రత్నవీర్ ప్రెసిషన్ ఇంజినీరింగ్ లిమిటెడ్ షేర్లు సోమవారం స్టాక్ ఎక్చేంజీల్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.98తో పోలిస్తే 31శాతం లాభంతో షేర్లు ట్రేడింగ్‌ను ఆరంభించాయి. బిఎస్ఇలో 30.61 శాతం ప్రీమియంతో రూ.128 వద్ద, ఎన్ఎస్ఇలో 25.71 శాతం లాభంతో రూ.1213.20 వద్ద నమోదయ్యాయి. గత వారం ముగిసిన ఈ ఐపిఒలో 93.96 రెట్ల షేర్లకు ఆర్డర్ లభించింది. 1.38 కోట్ల తాజా షేర్లను, 30.40 లక్షల షేర్లను 'ఆఫర్ ఫర్ సేల్' కింద విక్రయానికి అందుబాటులో ఉంచారు. ఎనర్జీ ఎఫిషియెన్సీ సొల్యూ



షన్స్ కంపెనీ రిషబ్ ఇన్‌స్ట్రుమెంట్స్ షేర్లు కూడా సోమవారమే స్టాక్ ఎక్చేంజీల్లో నమోదయ్యాయి. రూ.441 ఇష్యూ ధరతో పోలిస్తే 4శాతం లాభంతో ట్రేడింగ్ ప్రారంభించాయి. బిఎస్ఇలో 4.30 శాతం లాభంతో రూ.460 వద్ద, ఎన్ఎస్ఇలో 6.49 శాతం ప్రీమియంతో 469.65 రూపాయల వద్ద ట్రేడింగ్ ప్రారంభించాయి. ఐపిఒలో 31.65 రెట్ల షేర్లు సబ్‌స్క్రిప్షన్ లభించింది. రూ.95 కోట్లు విలువ చేసే తాజా షేర్లతో పాటు 94.3 లక్షల కొత్త షేర్లను ఐపిఒలో ఉంచారు.

# వాణిజ్యం

## నత్తనడకన ట్రాక్టర్ సేల్స్!

**ముంబై, సెప్టెంబరు 11:** దేశీయంగా ట్రాక్టర్ అమ్మకాలు ఈ యేడాదిలోనే అత్యల్పంగా నమోదయ్యాయి. నెలవారీగా కూడా క్షీణించాయి. అయితే గతేడాదితో పోలిస్తే విక్రయాలు స్వల్పంగా పెరిగాయి. ఎగుమతులు మెరుగుపడగా, మొత్తం ట్రాక్టర్ల తయారీ 11 నెలల గరిష్టానికి చేరుకుంది. తాజా ట్రాక్టర్ అండ్ మెకనైజేషన్ అసోసియేషన్ గణాంకాల ప్రకారం, గత నెలలో మొత్తం 53,259 యూనిట్ల అమ్మకాలు జరగ్గా, 2022 ఆగస్టులో 52,691 ట్రాక్టర్ల అమ్మకాలు నమోదయ్యాయి. ముఖ్యంగా దేశంలో రుతుపవనాల ప్రభావంతోనే ట్రాక్టర్ అమ్మకాల డిమాండ్‌పై ప్రభావం ఉందని అసోయేషన్ తెలిపింది. నెలవారీగా చూస్తే 2023 జులైలో 58,582 యూనిట్ల ట్రాక్టర్ల అమ్మకాలతో పోలిస్తే 9శాతం తగ్గాయి. దిగ్గజ మహీంద్రా అండ్ మహీంద్రా అమ్మకాల్లో 3శాతం వృద్ధిని, ఎస్కార్ట్స్ కుబోటా అమ్మకాలు 2శాతం పడిపోయాయి.



## బార్క్లేస్‌లో ఉద్యోగాల కోత..

**వాషింగ్టన్, సెప్టెంబరు 11:** కొంతమేర భారత్‌లో పరిస్థితిఅదుపులో ఉన్నప్పటికీ, ప్రపంచ వ్యాప్తంగా బ్యాంకింగ్ రంగం తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటోంది. ఇటీవల అమెరికాకు చెందిన పలు బ్యాంకులు సంక్షోభంలోకి కూరుకుపోయాయి. తాజాగా బ్రిటీష్ బ్యాంకింగ్ దిగ్గజం ఖర్చులు తగ్గించుకునే పనిలో పడింది. అంతర్జాతీయంగా అలుముకున్న ఆర్థిక అనిశ్చితి కారణంగా పలు దిగ్గజ సంస్థలు ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు సిబ్బందిని తొలగించేందుకు వెనకాడడం లేదు. ప్రముఖ బ్రిటీష్ బ్యాంకింగ్, ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ బార్క్లేస్ ప్రస్తుతం ఉద్యోగాల కోతకు దిగింది. ఒక నివేదిక ప్రకారం 100 మంది ఉద్యోగులను తొలగించేందుకు బార్క్లేస్ రెడీఅయింది. ట్రేడింగ్ విభాగంలో క్లయింట్ ఫేసింగ్ సిబ్బందితో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొందరు డీల్ మేకర్లను తగ్గించుకోవాలనిభావిస్తోంది. బ్యాంకు తన వర్క్‌ఫోర్స్‌లో దాదాపు 5శాతం అంటే 400 మందికి ఉద్వాసనపలకాలని యోచిస్తోంది. 'క్లయింట్స్ అవసరాల నిర్వహణ సామర్థ్యాన్ని నిర్ధారించుకోవడానికి మా కార్యకలాపాలను క్రమంగా సమీక్షిస్తాము. వదంతులను నమ్మొద్దు' అని బార్క్లేస్ ప్రతినిధి ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ తన రెండవం రౌండ్ లేఆఫ్స్‌లో భాగంగా దాదాపు 3వేల మంది ఉద్యోగులను తొలగించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14